తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 123 పేజీలు : 10+4 వెల : 6.50





ప్రగతిభవన్‌వద్ద తెలంగాణతల్లికి పుష్పాంజలి ఘటిస్తున్న సిఎం కెసిఆర్



సచివాలయం వద్ద వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ నేతలు

# నేడు ఉజ్వలం

>> పంథాలో వివేకమే పునాదిగా వ్యూహాత్మకంగా సాగిన మలిదశ ఉద్యమంలోకి క్రమంగా ఉద్యమంలో అన్ని వర్గాలు పాల్గొన్నాయన్న సిఎం కెసిఆర్... రాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన త్యాగమూర్తులకు నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అవతరణ తర్వాత అభివృద్ధి ప్రయాణం మొదలైందని... అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని వివరించారు. దేశానికే దిక్సూచిగా మారిన మన తెలంగాణ ప్రగతిని చాటుదామని స్పష్టం చేశారు. 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు జరుగుతాయని... ఈ ఉత్సవాల్లో ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనాలని సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రం ఏర్పడిన రోజు ఏ రంగంలో చూసినా విధ్వంసమే అన్న ఆయన... నేడు అస్పష్టతలు,అవరోధాలు అధిగమిస్తూ పురోగమిస్తున్నామని తెలిపారు. దేశంలోనే బలీయమైన ఆర్థిక శక్తిగా తెలంగాణ ఎదిగిందని వివరించారు. ఈ క్రమంలోనే 2014 జూన్ 2న ముఖ్యమంత్రిగా తానొక వాగ్దానం చేశానని గుర్తు చేసిన కెసిఆర్... రాష్ట్రాన్ని చూసి దేశం నేర్చుకునేలా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చానన్నారు. ప్రజలకు ఇచ్చిన హామిని నిలబెట్టుకుంటున్నానని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే దశాబ్దకాలం ముంగిట నిలిచిన తెలంగాణ రాష్ట్రం చేరాల్సిన గమ్యాలు,అందుకోవాల్సిన అత్యున్నత శిఖరాలు ఎన్నో ఉన్నాయని.. తన శరీరంలో సత్తువ ఉన్నంత వరకు రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తూనే ఉంటానని కెసిఆర్ హామీ ఇచ్చారు. రాష్ట్ర పథకాల పట్ల దేశమంతటా ఆదరణ కనిపిస్తోందని కెసిఆర్ పేర్కొన్నారు. సంపద పెంచుదాం. ప్రజలకు పంచుదాం అనేదే తమ నివాదమని స్పష్టం చేశారు. సంక్షేమంలో రాష్ట్రం స్వర్ణయుగాన్ని ఆవిష్కరించిందన్న కెసిఆర్... తలసరి ఆదాయంలో 155 శాతం వృద్ధితో పెద్ద రాష్ట్రాలను దాటామన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో మనదే ప్రథమ స్థానమని.. ఎత్తిపోతల పథకాలతో బీడు భూములన్నీ సస్యశ్యామలం అయ్యాయని వివరించారు. తాగునీటి కష్టాలకు మిషన్ భగీరథ చరమగీతం పాడిందన్న సిఎం... మన పల్లెలకు జాతీయ స్థాయి అవార్డులు వస్తున్నాయని గుర్తు చేశారు. మన నగరాలు ప్రపంచ స్థాయి గుర్తింపు పొందుతున్నాయని... అనేక రంగాల్లో తెలంగాణ నంబర్‌వన్‌గా నిలుస్తోందని చెప్పారు. మనం స్వప్నించి,పోరాడి సాధించుకున్న తెలంగాణ... నేడు దశాబ్ది ముంగిట నిలిచిన ఉజ్వల సందర్భంలో ఉన్నామని, భవిష్యత్తు పురోగమనానికి మహోన్నతమైన ప్రేరణగా మలుచుకుందామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఎవరూ కలలోనూ ఉహించని పథకాలు**

2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బిఆర్ఎస్ ప్రభుత్వం అమరుల ఆశయాలు,ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మనసా,వాచా,కర్మణా అంకితమైందని, ప్రతి రంగంలోనూ యావద్దేశం నివ్వెరపోయేలా ఫలితాలను సాధిస్తూ ప్రగతి పథంలో పరుగులు పెడుతున్న తెలంగాణ... నేడు పదో వసంతంలోకి అడుగుపెట్టడం ఓ మైలు రాయి, కలలో కూడా ఎవరూ ఊహించని విధంగా పథకాలను తీసుకొచ్చామని, రాష్ట్ర పథకాల పట్ల దేశమంతటా ఆదరణ కనిపిస్తోందన్నారు. ఈ క్రమంలోనే నిన్నటి ఉద్యమ తెలంగాణ... నేడు ఉజ్వల తెలంగాణ అని సిఎం కెసిఆర్ అభివర్ణించారు. దశాబ్ది ఉత్సవాల్లోనే రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభిస్తామని చెప్పారు. వేడుకల వేళ.. పోడు భూములకు పట్టాలు ఇస్తామని... ఈ భూములకూ రైతుబంధు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా పేదలకు ఇళ్ల స్థలాలు, 24 జిల్లాల్లో న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తామన్నారు. వచ్చే నెలలో గృహలక్ష్మీ పథకం ప్రారంభిస్తామని, గృహలక్ష్మీ కింద మూడు దశల్లో రూ.3లక్షలు పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**దశాబ్ది ఉత్సవాల సందర్భంగా... వృత్తి పనుల వారికి ఆర్థిక ప్రేరణ**

దశాబ్ది ఉత్సవాల కానుకగా బీసీ కుల వృత్తుల కుటుంబాలకు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నామని సిఎం కెసిఆర్ తెలిపారు. రజక,నాయీ బ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ,కుమ్మరి,మేదరి తదితర కుటుంబాల వారికి దీని వల్ల ప్రయోజనం చేకూరుతుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా నూటికి నూరుశాతం గృహాలకు నల్లాల ద్వారా శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటికీ నల్లాల ద్వారా శుద్ధి చేసిన నీరు ఇవ్వలేకపోతే,బిందెడు నీళ్ల కోసం మహిళలు పడే కడగండ్లను నివారించకుంటే, నేను ప్రజలను ఓట్లు అడగనని రాష్ట్రం వచ్చిన తొలినాళ్లలోనే నేను ప్రతిజ్ఞ చేసిన విషయం ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నానని, నేను నా ప్రతిజ్ఞను నిలబెట్టుకున్నానన్నారు. తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడే నాటికి స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యం 7778 మెగావాట్లు కాగా, నేడది 18,453 మెగావాట్లకు పెంచుకోగలిగామని, రాష్ట్రం ఏర్పడిన నాడు సోలార్ పవర్ ఉత్పత్తి 74 మెగావాట్లు మాత్రమే ఉండగా, నేడది 5741 మెగావాట్లకు పెంచగలిగామన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణ దేశంలో అగ్రభాగాన నిలిచిందన్నారు.

**పండుగ వలె సాగుబడి... భూమికి బరువయ్యేంత దిగుబడి**

రైతుకు పెట్టుబడి కష్టాలు తీర్చేందుకు దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు పథకాన్ని 2018లోనే ప్రారంభించుకున్నామని, ఈ పథకం కింద ఇప్పటి వరకు పది విడతల్లో 65లక్షల మంది రైతుల ఖాతాలోకి నేరుగా 65వేల కోట్ల రూపాయలకు పైగా నగదు జమ చేయడం ఎవరూ ఊహించని చరిత్ర అన్నారు. పండుగ వలె సాగుబడి, భూమికి బరువయ్యేంత దిగుబడి లభిస్తుందన్నారు. రాష్ట్రంలో 2013-14లో ఒక కోటీ ఎకరాలలో పంటలు సాగయితే, 2022-23 నాటికి సాగు విస్తీర్ణం 2 కోట్ల 20లక్షల ఎకరాలకు పెరిగిందన్నారు. ధాన్యం ఉత్పత్తిలో ఒకప్పుడు 15 స్థానంలో ఉన్న తెలంగాణ నేడు మొదటి స్థానానికి పోటీ పడుతున్నదని పేర్కొన్నారు. 2014-15లో వరి పంట 34లక్షల 97వేల ఎకరాలలో మాత్రమే సాగు కాగా, 2022-23 నాటికి ఒక కోటీ 21లక్షల ఎకరాలకు పెరిగిందని, అంటే 247శాతం పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరణకు 10 సంవత్సరాల ముందు వరకూ వ్యవసాయ రంగ యాంత్రీకరణకు కేవలం 490 కోట్ల రూపాయలు మాత్రమే ఆనాటి ప్రభుత్వాలు వ్యయ పరిస్తే, స్వరాష్ట్రంలో గత తొమ్మిదేళ్లలో వ్యవసాయ యంత్రాల కోసం 6లక్షల 70వేల మంది రైతులకు ప్రయోజనం కల్పిస్తూ 963 కోట్ల రూపాయలు ఖర్చు చేసుకున్నామని తెలిపారు. తెలంగాణలో 12,769 గ్రామాలలో వందశాతం ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా తీర్చిదిద్ది దేశంలోనే టాప్ ర్యాంక్‌ను సాధించిందన్నారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 22శాతం నుంచి 33శాతానికి పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించుకున్నామన్నారు. తెలంగాణ విప్లవాత్మక విజయ యాత్ర అని,ఉద్యమం నుంచీ ఉజ్వల ప్రగతి దాకా సాగిన జయపరంపరల జనగాథ అని తెలిపారు.నాకు ప్రాణ సమానమైన తెలంగాణ రాష్ట్రం చేరాల్సిన గమ్యాలు, అందుకోవాల్సిన అత్యున్నత శిఖరాలు మరెన్నో ఉన్నాయని, అందరి దీవెనలతో నా శరీరంలో సత్తువ ఉన్నంత వరకూ నేను తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధి కోసం పరిశ్రమిస్తూనే ఉంటానని మాట ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ స్ఫూర్తిని దేశ వ్యాప్తం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, శ్రేయోరాజ్యంగా భారతీయ సమాజాన్ని రూపుదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం త్రికరణ శుద్ధితో పురోగమిస్తుందన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:02/06/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 743345
2nd Prize Rs.7000/- 71715
3rd Prize Rs.3500/-
06426 08344 19433 26465 33846
55766 64117 77333 81053 81364
4th Prize Rs.200/-
1545 2258 2596 4594 6821 8477 8914
9131 9776 9977
5th Prize Rs.100/-
3406 3502 5806 6135 6559 7492 7926
7966 8258 8913
6th Prize Rs.50/-
0040 2194 3783 5431 6302 7424 9321
0200 2309 3957 5437 6387 7472 9337
0306 2330 3998 5521 6440 7599 9361
0581 2394 4239 5773 6556 7821 9413
0635 2427 4250 5794 6580 7895 9469
0670 2505 4290 5813 6649 7920 9737
0710 2656 4445 5833 6726 8020 9741
0842 2945 4515 5889 6734 8151 9807
0865 2949 4639 5940 6756 8303 9882
0899 3495 4716 5988 6768 8329 9961
1074 3532 5067 6020 7065 8719
1405 3636 5138 6063 7102 8823
1584 3683 5155 6235 7277 8895
1696 3733 5212 6237 7380 8911
1745 3757 5251 6296 7396 9132

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 376982
2nd Prize Rs.7000/- 15691
3rd Prize Rs.3500/-
08176 31926 42372 59069 66924
67871 73222 76362 79800 90878
4th Prize Rs.200/-
0110 2290 5243 6140 6685 6851 7302
7712 7949 9340
5th Prize Rs.100/-
0153 0474 0829 1391 3357 4197 6903
8121 8156 8847
6th Prize Rs.50/-
0000 1465 2309 4374 5719 7004 8331
0165 1512 2344 4436 5746 7048 8480
0224 1546 2399 4497 5747 7118 8844
0247 1549 2580 4630 5868 7213 8886
0361 1654 2940 4801 5915 7353 9107
0436 1821 3050 4837 5998 7385 9411
0441 1838 3451 5035 6038 7565 9680
0560 1846 3633 5051 6231 7612 9841
0710 1907 3698 5241 6405 7636 9863
0808 2087 3895 5474 6435 7637 9936
1045 2091 3944 5496 6459 7850
1075 2147 3945 5527 6499 7896
1199 2153 3992 5534 6900 7916
1254 2159 4206 5638 6913 7999
1455 2297 4372 5678 7000 8017

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:02/06/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 939758
2nd Prize Rs.7000/- 30591
3rd Prize Rs.3500/-
11342 25210 25895 37034 41614
45631 50864 55029 62490 84777
4th Prize Rs.200/-
0176 3511 3891 5462 6045 6322 7763
7831 8070 9988
5th Prize Rs.100/-
0082 0839 1174 1336 1833 4737 4833
4905 4938 7968
6th Prize Rs.50/-
0004 1178 2976 4152 5423 6724 8657
0308 1380 3004 4477 5517 6746 8686
0328 1437 3011 4519 5661 7184 8840
0333 1591 3082 4540 5747 7302 8856
0437 1600 3104 4621 5859 7423 8905
0567 1690 3122 4746 6098 7456 8940
0624 1719 3366 4776 6210 7653 9016
0653 1778 3516 4808 6230 7666 9196
0668 1896 3743 4855 6345 7733 9392
0693 2159 3763 4922 6404 7841 9662
0756 2441 3823 4950 6431 7937
0767 2560 4137 4991 6519 7967
0804 2648 4138 5092 6579 8348
0900 2820 4139 5113 6644 8435
0932 2906 4146 5383 6700 8620

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 538471
2nd Prize Rs.7000/- 90734
3rd Prize Rs.3500/-
11399 20692 28672 49350 57296
71682 79796 83418 88354 90711
4th Prize Rs.200/-
0109 1480 1863 2345 2429 3681 5063
8004 8296 8918
5th Prize Rs.100/-
3409 4088 4230 5409 5732 6470 6555
7441 7989 9389
6th Prize Rs.50/-
0031 1277 3876 5300 6245 7290 8519
0100 1330 3997 5384 6337 7337 8669
0153 1483 4090 5427 6360 7393 8698
0234 1560 4116 5469 6363 7501 8730
0321 1634 4136 5670 6403 7638 8898
0461 1934 4143 5715 6502 7700 8955
0507 1983 4146 5915 6528 7747 9310
0574 2204 4265 5957 6545 7952 9474
0607 2374 4550 5968 6611 7973 9490
0700 2593 4647 5978 6726 8074 9611
0701 2687 4705 6032 6848 8141
0782 2738 4807 6121 6851 8152
0803 2881 5244 6126 7016 8257
1112 2942 5253 6139 7079 8408
1152 3743 5267 6195 7201 8422

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:02/06/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 546584
2nd Prize Rs.7000/- 12365
3rd Prize Rs.3500/-
00156 08764 13837 16319 16725
28508 56312 74695 83900 95586
4th Prize Rs.200/-
1192 1428 1738 2089 2162 2175 2203
2949 8773 8890
5th Prize Rs.100/-
0029 1219 1279 1734 2413 3411 3586
6347 7749 8595
6th Prize Rs.50/-
0097 1490 3288 4447 6127 7936 9502
0135 1537 3303 4559 6527 7977 9581
0152 1656 3400 4811 6628 8146 9606
0259 1870 3505 4909 6823 8232 9615
0284 1963 3538 4929 6975 8256 9641
0673 2042 3778 5106 7072 8332 9746
0708 2332 3844 5248 7178 8482 9851
0722 2453 3920 5383 7216 8837 9865
0738 2546 3998 5405 7249 8910 9886
0922 2562 4154 5409 7297 8938 9947
1041 2696 4155 5495 7336 8956
1161 2741 4272 5696 7392 9013
1202 2873 4295 5870 7560 9150
1274 3171 4325 5934 7798 9269
1430 3247 4413 5998 7888 9370

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 825436
2nd Prize Rs.7000/- 34637
3rd Prize Rs.3500/-
15044 24769 27637 28512 31678
41869 52452 86046 89548 91735
4th Prize Rs.200/-
0492 0493 2232 2632 2709 3837 4620
5704 8927 9232
5th Prize Rs.100/-
0942 2596 4195 5134 5174 5670 6273
6720 7121 8852
6th Prize Rs.50/-
0003 2372 4115 5365 6727 8161 9119
0125 2383 4186 5414 6787 8298 9206
0322 2550 4209 5473 6789 8390 9363
0456 2564 4316 5552 7053 8466 9432
0594 2975 4448 6006 7111 8568 9469
0983 3190 4474 6185 7213 8612 9590
1004 3420 4696 6314 7308 8642 9617
1222 3516 4730 6317 7453 8708 9810
1622 3520 4743 6365 7471 8788 9840
1784 3583 4810 6376 7611 8789 9903
1948 3622 4845 6377 7802 8861
2075 3625 4857 6398 8050 8896
2110 3706 5021 6458 8057 8915
2254 4035 5135 6651 8082 9010
2353 4080 5323 6715 8150 9012

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:02/06/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 263518
2nd Prize Rs.7000/- 81455
3rd Prize Rs.3500/-
15376 15942 27848 34627 35652
52379 56955 64845 72961 84014
4th Prize Rs.200/-
1933 1987 4106 5460 5823 7942 8205
8219 8263 8548
5th Prize Rs.100/-
0446 2512 3657 3825 4780 5784 6183
6526 6741 8442
6th Prize Rs.50/-
0004 1642 2954 4637 5841 7003 9083
0017 1803 3088 4884 5954 7012 9150
0056 1813 3122 4904 6056 7045 9155
0089 1963 3366 4913 6319 7434 9200
0387 1986 3416 4979 6358 7670 9551
0516 2026 3519 5074 6415 7961 9560
0734 2285 3587 5094 6434 8095 9626
0742 2297 3943 5134 6635 8248 9730
0850 2309 4024 5348 6654 8352 9809
1275 2311 4154 5367 6739 8452 9817
1353 2313 4171 5452 6783 8497
1505 2345 4190 5471 6808 8935
1541 2399 4285 5525 6828 8944
1572 2651 4481 5730 6829 8948
1603 2660 4607 5764 6930 8995

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 741119
2nd Prize Rs.7000/- 98101
3rd Prize Rs.3500/-
13727 19694 30782 54860 63383
64213 67162 83506 93238 94847
4th Prize Rs.200/-
2402 2568 4341 8302 8382 8729 8880
8977 9583 9831
5th Prize Rs.100/-
0498 0506 0518 3470 3940 4148 6851
7151 8637 9953
6th Prize Rs.50/-
0014 1103 2925 4781 6273 7605 9175
0037 1134 3256 4894 6314 7612 9227
0152 1146 3376 4940 6496 7877 9255
0265 1179 3495 5051 6555 8020 9343
0561 1536 3601 5232 6607 8027 9352
0574 1762 3776 5293 6641 8489 9372
0646 1921 3788 5432 6690 8538 9785
0652 2140 3829 5524 6948 8583 9844
0693 2424 3839 5611 7126 8739 9924
0747 2581 4108 5638 7261 8872 9936
0821 2688 4109 5826 7276 8918
0908 2783 4270 5972 7359 9014
0981 2890 4404 5992 7447 9054
1073 2902 4490 6198 7508 9104
1096 2903 4589 6222 7521 9143

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:02/06/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 846240
2nd Prize Rs.7000/- 37358
3rd Prize Rs.3500/-
19855 27663 33018 39529 43449
52755 53531 55772 66207 68046
4th Prize Rs.200/-
0713 1836 3692 4403 5845 5952 6568
8568 8788 9204
5th Prize Rs.100/-
0066 1348 2230 3393 6785 6957 7246
7899 8020 9535
6th Prize Rs.50/-
0101 1631 3189 4963 6418 8219 9186
0245 1675 3545 5052 6739 8259 9241
0453 1735 3760 5056 6797 8341 9418
0607 1919 3786 5118 6947 8376 9424
0617 1963 4007 5134 7030 8397 9425
0639 2202 4123 5305 7401 8463 9496
0808 2568 4355 5491 7541 8464 9575
0822 2607 4364 5594 7846 8560 9727
0874 2613 4398 5934 8008 8677 9934
1042 2734 4520 5946 8038 8828 9983
1046 2801 4764 6052 8079 8860
1094 2859 4792 6134 8125 8866
1252 2884 4818 6234 8177 8900
1316 2932 4844 6335 8197 8972
1375 3085 4845 6345 8199 8986

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 158338
2nd Prize Rs.7000/- 42410
3rd Prize Rs.3500/-
07875 19456 35814 56946 60333
63786 71713 80629 81613 87913
4th Prize Rs.200/-
0430 0848 1280 1709 1795 6082 7030
7953 8793 9995
5th Prize Rs.100/-
0575 4237 5502 5885 6275 8003 8018
8030 9292 9387
6th Prize Rs.50/-
0041 1716 2835 4727 6494 7805 8711
0135 1735 3193 4730 6530 7896 8864
0215 1751 3205 4866 6648 7936 8866
0237 1892 3348 4916 6666 7979 8907
0302 1987 3377 5104 6770 8035 9507
0329 2002 3401 5251 6817 8051 9565
0592 2108 3713 5302 6842 8093 9719
0840 2136 4030 5399 7044 8283 9792
0944 2240 4056 5410 7096 8314 9898
1245 2320 4144 5556 7137 8384 9922
1341 2360 4166 5665 7285 8435
1397 2544 4379 5716 7390 8516
1569 2578 4611 5726 7633 8641
1608 2623 4658 6358 7704 8680
1668 2673 4726 6469 7708 8709

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:02/06/23

SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 494648
2nd Prize Rs.7000/- 61418
3rd Prize Rs.3500/-
15933 26135 26747 37412 37891
48527 59441 72170 72788 83848
4th Prize Rs.200/-
3051 3539 4298 6475 7102 7227 7310
7742 8017 8322
5th Prize Rs.100/-
0157 0192 3502 4240 4842 4861 5956
9586 9602 9660
6th Prize Rs.50/-
0285 2078 3185 4649 6213 7844 9515
0292 2166 3386 4931 6306 7943 9590
0297 2181 3504 5005 6383 8372 9682
0490 2253 3534 5086 6507 8393 9695
0501 2336 3571 5210 6655 8394 9700
0895 2612 3607 5233 6871 8436 9737
1050 2743 3614 5357 6968 8552 9745
1138 2826 3626 5467 7108 8584 9782
1311 2897 3739 5528 7144 8599 9866
1436 2914 3779 5546 7152 8718 9943
1470 2916 3847 5550 7411 8802
1686 2947 4215 5570 7489 8907
1921 3047 4444 5609 7491 9213
2036 3155 4465 6048 7618 9387
2073 3165 4556 6122 7716 9404

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 647177
2nd Prize Rs.7000/- 14322
3rd Prize Rs.3500/-
14772 25475 36278 47687 58809
69275 69862 71357 82635 93680
4th Prize Rs.200/-
0976 1241 1336 1626 2203 2836 3350
4352 6495 7296
5th Prize Rs.100/-
0372 2813 3047 4220 5569 7834 8861
9129 9702 9893
6th Prize Rs.50/-
0017 1427 2451 4009 5322 6750 8650
0193 1518 2453 4105 5538 6799 8668
0271 1677 2546 4243 5543 7064 8786
0291 1702 2837 4288 5596 7115 9079
0298 1711 3033 4301 5710 7310 9556
0521 1713 3038 4482 5809 7331 9622
0542 1987 3072 4488 6060 7423 9633
0631 2012 3141 4556 6127 7704 9636
0693 2090 3167 4787 6150 7712 9840
1069 2124 3308 4887 6156 7754 9926
1077 2172 3619 4950 6296 8181
1131 2177 3630 5008 6366 8293
1273 2244 3643 5010 6468 8469
1367 2341 3695 5238 6491 8515
1411 2428 3773 5239 6734 8587



శుక్రవారం ఉజ్జయిని మహాకాళేశ్వర్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నేపాల్ ప్రధాని ప్రచండ

## మహాకాళేశ్వర్ మందిరంలో నేపాల్‌ప్రధాని పూజలు

**భోపాల్, జూన్ 2:** నేపాల్ ప్రధాన మంత్రి పుష్కమాల్ దహల్ ప్రచండ శుక్రవారం ఉజ్జయిని లోని మహాకాళేశ్వర్ దేవాలయంలో శివుడికి ప్రత్యేక పూజలుచేసారు. మధ్యప్రదేశ్‌పర్యటనకు వచ్చిన నేపాల్‌ప్రధానికి ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ ప్రభుత్వ లాంఛనాలతో స్వాగతం పలికారు. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒక్కటిగా ఉన్న మహాకాళేశ్వర్ దేవాలయంలో ఆయనతో వచ్చిన ప్రతినిధిబృందంతో పాటు ప్రత్యేక పూజలునిర్వహించారు. ఆ తర్వాత ఆయన ఇండోర్‌కువెళ్లి మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభాయ్‌పటేల్‌తో భేటీ అయ్యారు. ఇండోర్ మున్సిపల్‌కార్పొరేషన్ నిర్వహిస్తున్న ఘనవ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌పనితీరును కూడా పరిశీలించారు. రాత్రి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి చౌహాన్ నేపాల్‌ప్రధాని అయన ప్రతినిధి బృందం గౌరవార్థం విందు ఇచ్చారు. శనివారం నేపాల్ ప్రధానమంత్రి టిసిఎస్, ఇన్ఫోసిస్ క్యాంపస్‌లను సందర్శిస్తారు. అనంతరం ఆయన ఢిల్లీకి తిరిగివెళతారు.

# సాగునీటికి స్వర్ణయుగం

>> రాష్ట్ర రూపురేఖలనే మార్చేశాయి, కొత్త చట్టంతో స్థానిక సంస్థల్లో అద్భుత మార్పు వచ్చిందని, ఇటీవల మన పల్లెలకు 13 జాతీయ అవార్డులు వచ్చాయని, మున్సిపాలిటీలు అనేక జాతీయ అవార్డులు పొందాయన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2022లో రాష్ట్రానికి 23 అవార్డులు వచ్చాయని, హైదరాబాద్ అభివృద్ధిని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారన్నారు.

**దళితబంధు... రెండో విడతలో 1.30లక్షల మందికి...**

రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ బోధనలే శిరోధార్యంగా భావించిన తెలంగాణ ప్రభుత్వం... దళితులు స్వశక్తితో,స్వావలంబనతో జీవించాలనే ఉద్దేశంతో 'దళితబంధు' అనే విప్లవాత్మక పథకాన్ని తీసుకొచ్చిందని, చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షల మొత్తాన్ని వందశాతం గ్రాంట్‌గా అందిస్తోందన్నారు. ఈ డబ్బుతో దళితులు తమకు నచ్చిన ఉపాధిని ఎంచుకుని ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం అండదండలు అందిస్తోందని పేర్కొన్నారు.

ఈ పథకం కింద ఇప్పటి వరకు 50వేల మంది లబ్దిదారులకు రూ.5వేల కోట్లు అందజేశామని, ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.17, 700 కోట్లు కేటాయించామని, రెండో విడతలో 1.30లక్షల మందికి దళితబంధు అందించనున్నామన్నారు.

# మోడల్ తెలంగాణ

>> అనుబంధాల రంగాలకు అప్పటి ప్రభుత్వాలు అరకొర నిధులు ఖర్చు చేయగా రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి నేటి వరకు తెలంగాణ ప్రభుత్వం 20 రెట్లు నిదులు అదికంగా ఖర్చు చేసిందన్నారు. నిలువెల్లా రైతు స్వభావాన్ని నింపుకున్న కెసిఆర్ పాలనలో రైతుల కళ్లలో దీనత్వం తొలగి ధీరత్వం తొణికిసలాడుతుందన్నారు. గతంలో ఏ సిఎం చేయని విదంగా రైతు బందు, రైతు భీమా, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్, సరఫరా, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, చెరువుల పునరుద్దరణ, పెండింగ్ ప్రాజెక్టలను పూర్తి చేయడం, భారీ ప్రాజెక్టల నిర్మాణం, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ, కల్తీ విత్తనాల నియంత్రణ, వ్యవసాయ విస్తరణ అధికారుల నియమాకం, రైతు వేదికలు, పంట కల్లాలు నిర్మాణం తదితర వాటిని చేపట్టడం జరిగిందన్నారు. అడుగడుగున రైతన్నలకు కొండంత అండగా ప్రభుత్వం ఉందని మంత్రి తెలిపారు. అనంతరం పాతబస్టాండ్‌లోని అమర వీరుల స్థూపం వద్ద మంత్రి కెటిఆర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్‌కు దీటుగా బిజెపి వేడుకలు

>> కురాలు ఆకుల విజయ, అధికార ప్రతినిధులు సిహెచ్ విటల్, ఎన్‌వి సుభాష్, రాణిరుద్రమదేవి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుల ఆలె భాస్కర్, నాయకులు దరువు ఎల్లన్న, డా.పుల్లారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం రంగంలోపై కార్యక్రమాలు చేపడుతుందో, ఆయా రంగాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడంతో పాటు ఆయా రంగానికి సంబంధించిన ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎండగట్టేలా వివిధ రూపాల్లో వినూత్న రీతిలో కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. కెసిఆర్ పాలనలో పారిశ్రామికరంగం సంక్షోభానికి గురైన విషయాన్ని జూన్ 6న, సాగునీటి ప్రాజెక్టుల పేరుతో జరిగిన దోపిడిపై జూన్ 7, చెరువుల కబ్జాలపైన 8న ఎస్సీ, ఎస్టీ, బిసిల సంక్షేమం కెసిఆర్ పాలనలో సంక్షోభంలో పడిందనే అంశంపై 9న కెసిఆర్ దుష్పరిపాలనలో పెచ్చరిల్లిన అవినీతిపై యాక్షన్‌ప్లాన్ అమలు చేయాలని బండి సంజయ్ నేతలను కోరారు.

## వారం - వర్జ్యం

3-6-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె రోహిణి
చతుర్దశి ఉ.10-06; అనూరాధ తె.05-10
వర్జ్యం ఉ.09-26 ల 11-00
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ధన లాభం. పనుల్లో ఆటంకాలుంటాయి.

**వృషభం:** వృథా సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడి ఉంటుంది. సహనం అవసరం.

**కర్కాటకం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. వ్యాపారులకు పోటీ అధికం.

**సింహం:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**కన్య:** ముఖ్యమైన పనులు పూర్తి. ఉద్యోగులకు ఉన్నత పదవి లభిస్తుంది.

**తుల:** వృథా ఖర్చులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం.

**వృశ్చికం:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. ఆర్థిక ఇబ్బందులుంటాయి.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో కలసి సాహస యాత్రలు చేస్తారు.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులు సామరస్యంతో విడిపోతారు.

**కుంభం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఢిల్లీ లిక్కర్ స్కాం...

# అరుణ్ రామచంద్ర పిళ్లై బెయిల్‌పై తీర్పు రిజర్వ్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారు లు అరెస్టు చేసిన హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌంటంట్ అరుణ్ రామచంద్ర పిళ్లై బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. శుక్రవారం నాడు పిళ్లై బెయిల్ పిటిషన్‌పై అటు పిళ్లై తరపు న్యాయవాదులు, అటు ఈడీ తరపు న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. లిక్కర్ స్కాం కేసులో పిళ్లై బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత బినామీగా వ్యవహరించారని ఈడీ తరపు న్యాయవాదులు వాదించారు. గత మార్చి ఆరవ తేదీన పిళ్లైను ఈడీ అరెస్టు చేయడం తెలిసిందే. ఢిల్లీలోని ఓబెరాయ్ హోటల్‌లో మద్యం కుంభకోణం కేసుకు సంబంధించిన అనేక అంశాలు అక్కడ పాల్గొన్న ప్రముఖులు చర్చించగా దీనికి సంబంధించిన పూర్తి వి వరాలు పిళ్లై వద్ద వున్నాయని ఈడీ తరపు న్యాయవాదులు ఆరోపించారు. ఇదే సమయంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు పిళ్లై బినామీగా వున్నట్లు కచ్చితమైన ఆధారాలు వున్నాయని వారు వాదించారు. మరో చార్డెడ్ అకౌంటంట్ గోరంట్ల బుచ్చిబాబుతో కలిసి పిళ్లై ఈ నాటకం నడిపాడని ఈడీ తరపు న్యాయవాదులు తెలిపారు. సౌత్ గ్రూప్ పేరుతో కవిత సహా ఇంకొందరు ఇందులో చేరారని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఇండో స్పిరిట్ అనే కంపెనీలో పిళ్లైకు 32.50 వాటా వుందని వారు తెలిపారు. అయితే ఈడీ తరపు న్యాయవాదుల వాదనలను పిళ్లై తరపు న్యాయవాదులు తోసిపుచ్చారు. ఇదంతా అభూత కల్పనగా వారు అభివర్ణించారు. పిళ్లై బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు బినామీగా వ్యవహరించారడని చెప్పడం అబద్దమని వారు వాదించారు ఇరువర్గాల వాదనలు విన్న తరువాత రౌస్ అవెన్యూ కోర్టు న్యాయ మూర్తి పిళ్లై బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేయడంతో పాటు ఈ నెల ఎనిమిదవ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు తీర్పు వెలువరిస్తామని తెలిపారు.

**సిసోడియా రిమాండు పొడిగింపు**

ఇదిలావుండగా ఇదే కేసులో అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా రిమాండును ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి పొడిగించింది. సిసోడియా రిమాండు గడువు శుక్రవారం ముగియడంతో సిబిఐ అధికారులు ఆయనను కోర్టులో హాజరు పరచగా వారం రోజుల పాటు రిమాండు పొడిగించారు.

మానుషి — సాహిత్యం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 123 పేజీలు : 10+4 వెల : 6.50


**12న విపక్ష సమ్మేళన్‌కు 16 పార్టీల సంసిద్ధత**

**బ్రిజ్‌భూషణ్ దారుణ లీలలు ఎఫ్ఐఆర్‌లో బహిర్గతం**

5లో

## గూడ్స్‌రైలును ఢీకొన్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్

**ఒడిశాలోని బాలాసోర్ సమీపంలో ఘోర ప్రమాదం**

**అదే రైలును ఢీకొన్న యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్**



శుక్రవారం రాత్రి పట్టాలు తప్పిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ బోగీలు

**బాలేశ్వర్ జిల్లా బహనాగ్ స్టేషన్‌లో ఘటన**

**పట్టాలు తప్పిన 7 బోగీలు**

### 50 మందికి పైగా మృత్యువాత

**350 మందికిపైగా తీవ్ర గాయాలు**

**మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం**

**రాష్ట్రపతి, ప్రధాని, ఒడిశా, బెంగాల్ సిఎంల సంతాపం**

**న్యూఢిల్లీ, జూన్ 2:** ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో శుక్రవారం రాత్రి కోల్‌కత్తానుంచి వస్తున్న కోరమాండల్‌ఎక్స్‌ప్రెస్ ఆగి ఉన్న గూడ్స్‌రైలును ఢీకొనడంతో నాలుగు భోగీలుపట్టాలు తప్పాయి. అదే క్రమంలో అటుగా వస్తున్న యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన బోగీలను ఢీకొనడంతో నాలుగు బోగీలు దెబ్బతిన్నాయి. షాలిమార్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కు పదిబోగీలకుపైగా దెబ్బతినడం, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లో నాలుగు బోగీలు ధ్వంసం కావడంతో 50 మంది చనిపోయారు. మరో 350 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. గూడ్స్‌ను ఢీకొని పట్టాలు తప్పిన కోరమాండల్‌ను కోల్‌కత్తాకు వస్తున్న యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ ≫9



# నిన్న ఉద్యమం.. నేడు ఉజ్వలం

## దేశంలో బలీయమైన శక్తిగా తెలంగాణ

**ఉద్యమానికి నాయకత్వంతో నా జీవితం ధన్యం**

**ఏపి ఆవిర్భావం నుంచే దోపిడీకి గురైన తెలంగాణ**

**కలనైనా ఊహించని పథకాలు.. అసాధారణ ఫలితాలు**

**పెద్ద పండుగలా 21 రోజులు వేడుకలు**

**రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించిన సిఎం కెసిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్2:** ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం నుంచే తెలంగాణ దోపిడీకి గురైందని, ఇప్పుడు దేశంలోనే బలీయమైన శక్తిగా తెలంగాణ ఎదిగిందని ముఖ్యమంత్రి కల్వకుట్ల చంద్రశేఖరరావు చెప్పారు. శుక్రవారంనాడు రాష్ట్ర నూతన సచివాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. సిఎం కెసిఆర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అంతకు ముందు గన్‌పార్క్ వద్ద అమరవీరులకు కెసిఆర్ నివాళులర్పించారు. సచివాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు జరిగిన పరిణామాలు గుర్తు చేశారు. 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన చర్యలను సిఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం నుంచే తెలంగాణ దోపిడీకి గురైందని కెసిఆర్ గుర్తు చేశారు. 1969లోనే ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందన్న ఆయన... మలిదశ ఉద్యమంలో పాల్గొనే అవకాశం తనకు దక్కిందని తెలిపారు. మళ్లీ ఎగిసి పడిన ఉద్యమానికి నాయకత్వం వహించే చారిత్రక పాత్ర నాకు లభించడంతో నాజీవితంధన్యమైందని తెలిపారు. శాంతియుత ≫2





### ఈ పదేళ్ల కాలం.. సాగునీటికి స్వర్ణయుగం

తెలంగాణ వస్తే అంధకారమేనని గతంలో పాలకులు ఎద్దేవా చేశారు. ఇప్పుడు విద్యుత్ విషయంలో విప్లవాత్మక విజయాలు సాధించామని, ఈ పదేళ్ల కాలం సాగునీటి రంగంలో స్వర్ణయుగమని కెసిఆర్ పేర్కొన్నారు. పాత సాగునీటి ప్రాజెక్టులను ఆధునీకరించామని... సమైక్య రాష్ట్రంలో మూలనపడ్డ ప్రాజెక్టులు పూర్తి చేశామని తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం దేశ చరిత్రలో ఓ అపూర్వ ఘట్టమన్న ఆయన... 20కి పైగా రిజర్వాయర్లతో నేడు రాష్ట్రం పూర్ణకలశమైందన్నారు. కోటీ 25లక్షల సాగునీరు స్వప్నం త్వరలోనే సాకారం కానుందని కెసిఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ధాన్యం ఉత్పత్తిలో మన రాష్ట్రం మొదటి స్థానానికి పోటీ పోడుతుందని, పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి.. ≫2

# సకలజనుల పోరుతోనే తెలంగాణ

**• గోల్కొండలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు • జాతీయ జెండా ఎగురవేసిన కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్ (నార్సింగి), జూన్ 2 ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరంలోని చారిత్రక గోల్కొండలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అమర వీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. కేంద్ర బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. భారత్ మాతాకి జై... వందే మాతరం... జై తెలంగాణ నినాదాలతో గోల్కొండ కోట దద్దరిల్లిపోయింది. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యాంతం ఆహుతులను అలరించాయి. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సర్కారు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విరుచుకుపడ్డారు. సకల జనుల సమ్మె, పోరుతోనే దశాబ్దాల తెలంగాణ రాష్ట్ర కల సాకారం అయ్యిందని స్పష్టం చేశారు. ఏ ఒక్కరితో తెలంగాణ ఏర్పడలేదన్నారు. తెలంగాణ కోసం 1200.మంది అమరులయ్యారని, వారందరి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ నివాళులు అర్పించామన్నారు. ఏ ఆకాంక్షలతో అయితే తెలంగాణను సాధించుకున్నామో దానికి భిన్నంగా నేటి పరిస్థితులు ఉన్నాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలలో అన్యాయం జరుగుతుందని ఉద్యమించి, జైళ్లకు వెళ్లి,లాఠీ దెబ్బలు తిని, ఆత్మ బలిదానాలు చేసుకుంటే ఇప్పుడు కూడా అదే వివక్ష కొనసాగుతుందని ఆరోపించారు. ఖాళీగా ఉన్న వేలాది ఉద్యోగాలను భర్తీ చేయడం లేదని, పరీక్షలు, ఉద్యోగాల భర్తీ పరీక్షలను లీక్ చేస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకురాలు సుష్మా స్వరాజ్



శుక్రవారం గోల్కొండ కోటవద్ద తెలంగాణవేడుకల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణ కోసం పోరాడిన తీరు మరువలేనిదన్నారు. అన్ని కార్పోరేషన్లు, సంస్థల నుంచి లక్షలాది రూపాయలను అప్పుగా తెచ్చి తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని పేర్కొన్నారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాలు, దళిత బంధు ఇలా అన్నింటిలో దళితులను మోసం చేశారన్నారు. చేయించిన పనులకు బిల్లులు రాక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఋణమాఫీ కాక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. కేజీటూపీజీ విద్య ఏమైందని, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. బంగారు తెలంగాణ కాలేదని, బంగారు కుటుంభం అయ్యిందని పేర్కొన్నారు. ఉద్యమకారులను తరిమేసి ఉద్యమ ద్రోహులను అందలం ఎక్కించారని వాపోయారు. భూదందా చేసి లబ్ది పొందేందుకే 111.జీవోను రద్దు చేశారన్నారు. ప్రశ్నించే గొంతులను, జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. ఇస్తంబుల్, వాషింగ్‌టన్, సింగపూర్, లండన్‌లను చేస్తామని ప్రకటించి ఆ దిశలో ఒక్క అడుగు కూడా ముందుకేయలేదన్నారు. గ్రామాలు, బస్తీలలో మౌలిక వసతులు లేక ప్రజలు అల్లాడుతున్నారని, ఉస్మానియా ఆసుపత్రిలో మురుగు నీరు పొంగుతుందని, హాస్టళ్లలో విద్యార్థులకు పురుగులన్నం పెడుతున్నారని మండిపడ్డారు. సకాలంలో జీతాలు రాక ప్రభుత్వ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్రం తెలంగాణ కోసం లక్షలాది రూపాయలను కేటాయించిందని, దాని ఫలితంగానే విద్య, వైద్యం, వ్యవసాయం, రోడ్ల పరిస్థితి గణనీయంగా మెరుగు పడిందన్నారు. మత రిజర్వేషన్లు తొలగిస్తే దళితుల రిజర్వేషన్లు పెరుగుతాయన్నారు.



వాషింగ్టన్ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

## వచ్చే యేడాది ఫలితాలు ఆశ్చర్య పరుస్తాయ్..

**ప్రతిపక్షాలు చాలా ఐక్యంగా ఉన్నాయి..**

**వాషింగ్టన్ నేషనల్ ప్రెస్‌క్లబ్‌లో రాహుల్**

**వాషింగ్టన్, జూన్ 2:** ప్రస్తుతం భారత రాజకీయాల్లో ప్రతిపక్షలు చాలా ఐక్యంగా ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. వచ్చే యేడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తాయని ఆయన విపక్షాల విజయంపై ధీమా వ్యక్తం చేశారు. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్, తాజాగా వాషింగ్టన్‌లోని నేషనల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. 'వచ్చే రెండేళ్లలో ≫9



### సర్కార్‌కు దీటుగా బిజెపి వేడుకలు

**22 దాకా కార్యక్రమాలు: సంజయ్**

**హైదరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్రప్రభుత్వం వివిధ రంగాల్లో సాధించిన విజయాలపై పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపడుతున్న నేపథ్యంలో అందుకు ధీటుగా బిజెపి యాక్షన్ ప్లాన్‌ను అమలు చేసేందుకు సిద్ధమైంది. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అందుబాటులో ఉన్న నేతలతో బండి సంజయ్ యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గీతామూర్తి, జాతీయ నాయ ≫2

## దేశానికే రోల్ మోడల్ తెలంగాణ

**రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్**

**రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా అవతరణ వేడుకలు**



**సిరిసిల్ల బ్యూరో, జూన్ 2, ప్రభాతవార్త :** తొమ్మిది సంవత్సరాల అతి తక్కువ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి కెటిఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య పంథాలో సాగిన స్వరాష్ట్ర సాధన మహోద్యమంలో పాలు పంచుకున్న వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమంలో ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులందరికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. సిఎం కెసిఆర్ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్రం తొమ్మిదేండ్ల స్వల్ప కాలంలో అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకుందన్నారు.

ప్రజా సంక్షేమంలోను, అభివృద్ధిలోనూ మొత్తం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ ఆచరిస్తుంది..దేశం అనుసరిస్తోందని చెప్పుకునే స్థాయికి చేరుకుందని ఇది రాష్ట్రంలోని ప్రజలందరికి గర్వకారణమన్నారు. సిఎం కెసిఆర్ మానవీయమైన దృక్పథం, నిర్మాణత్మకమైన ఆలోచన, దార్శనికమైన ప్రణాళిక రచన, పారదర్శకమైన పరిపాలన వీటన్నింటికి కలయిక అయిన తెలంగాణ మోడల్ నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన్ననలు పొందుతుందన్నారు. ఆర్థిక మాంద్యం, కరోనా లాంటి సంక్షబాలు ఎదురైనప్పటికి తట్టుకుని తెలంగాణ బలీయమైన శక్తిగా నిలబడగలిగిందన్నారు. సంక్షోభ సమయంలోనూ సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను భారీ ఎత్తున నిరాటంకంగా అమలు చేయడం తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే సాద్యమైందని మంత్రి తెలిపారు.

రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల అకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ ముందుకు సాగుతున్నామని వివరించారు. సుసంపన్నమైన వ్యవసాయానికి ప్రతీకగా తెలంగాణ నేడు దేశానికి దిశా నిర్దేశం చేస్తుందన్నారు. తెలంగాణలో అమలవుతున్న విదంగా రైతు సంక్షేమ విదానాలు తమ రాష్ట్రాలలో అమలు చేయాలని రైతులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారని మంత్రి కెటిఆర్ పెర్కోన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు పదేండ్లలో వ్యవసాయం, వ్యవసాయ ≫2



శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్, విహెచ్, దామోదర, తదితరులు

## తెలంగాణ ఆశయాలు నెరవేర్చాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

**ప్రజల త్యాగాలు, ఆశయాలు కాంగ్రెస్‌కు మాత్రమే తెలుసు**

**లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్**

**హైదరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ ఆశయాలు నెరవేర్చాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని లోకసభ మాజీ స్పీకర్ మీరాకుమార్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గన్‌పార్కు వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం బాబు జగ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ ర్యాలిని జెండాఊపి ప్రారంభిం ≫9


వార్త

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు.
ఆశ్చర్యపరిచేవాడు.
-డేవిడ్ మెకాల్నే

# అవినీతే అసలు సమస్య!

అవినీతి, అభివృద్ధికలిసి పయనించలేవు. అవినీతి పెరిగేకొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిచేకొద్దీ అవినీతి వెనక్కిగుంజుతుంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే ఏదో ఒకరూపంలో అవినీతి కూడా చోటు చేసుకుంటుంది. అభివృద్ధిపనులు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తేఉండదు. అలాగని సంక్షేమ ప్రభుత్వాలు ప్రజాహిత కార్యక్రమాలు అభివృద్ధిసోపానాలు అయిన రహదారులు, పరిశ్రమలు, ప్రాజెక్టులు సంక్షేమ పథకాలు తదితర విషయాల్లో చొరవ తీసుకొని నిధులు కేటాయించి కార్యక్రమాలు చేపట్టకపోతే అసలు ప్రజాస్వామ్యానికేఅర్థం ఉండదు. అయితే ఇందులో ప్రజాధనం ఏమాత్రం దుర్వినియోగం కాకుండా పక్కదారి పట్టకుండా కాపాడాల్సి న గురుతర బాధ్యత అటుపాలకులపైన, ఇటు అధికారగణంపైన ఉంది. కానీ ఇందులో విఫలమవుతున్నారని చెప్పక తప్పదు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. కేసుల మీద కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. మరొకపక్క పాలకపెద్దలు అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తామని, ఉక్కుపాదంతో అణచివేస్తామని, అవినీతికి పాల్పడినట్లు రుజువు అయితే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అయినా ఇవేమి అవినీతి అడ్డుకోలేకపోతున్నాయి. అవినీతి నిర్మూలనపై దేశవ్యాప్తంగా చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఇటు రాష్ట్రాల్లోకానీ అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఎన్నో అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలు చేపట్టి లక్షలాది కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చిస్తున్నాయి. అవినీతి కూడా అదేస్థాయిలో చొచ్చుకుపోతుందనే ఆరోపణలువస్తున్నాయి. 'ఇందుగలడు అందులేడనే సందేహం వలదు చక్రి' సర్వోపగతుండు ఎందెందు వెతికిచూసినా అందందె గలడు అన్నట్లు సర్వాంతరయామిగా విస్తరించింది. గతంలో లేదని కాదు కానీ ఇప్పుడుఅది శ్రుతిమించిపోతున్నది. దేనికైనా హద్దూపద్దు ఉండాలి. దారులుకొట్టి బతికే బందిపోట్లు సైతం దోపిడీ తర్వాత దోపిడీకి కొంత వ్యవధి ఇస్తారు. కానీ కొందరు అవినీతి అధికారులు ఆ వ్యవధి కూడాఇవ్వడంలేదు. అటు కేంద్ర దర్యాప్తు సంస్థలు కానీ, ఇటు రాష్ట్రాల్లో ఉన్న అవినీతి నిరోధక విభాగాలు కానీ అవినీతిపరులను వలపన్ని పట్టు కుంటున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్న అక్ర మార్కులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. వేలాది రూపాయలే కాదు లక్షల్లో లంచాలు తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడుతున్నారు. కేసులు నమోదుచేసి, అరెస్టు చేసి జైళ్లకు పంపుతున్నారు. ఇవన్నీ పత్రికల్లో, టీవీల్లో ప్రసారం అవుతున్నాయి. ఇంత పెద్దఎత్తున దాడులు జరుగుతున్నా అవినీతిపరులుగా ప్రచారం చేస్తున్నా మరొకపక్క పాలకపెద్దలు కఠినచర్యలు తప్పవని హెచ్చరికలుచేస్తున్నా ఈ అవినీతిపరుల్లో ఏమాత్రం జంకుబొంకు లేకుండాపోతున్నది. ఎసిబి దాడులన్నా, సిబిఐ తనిఖీలన్నా పెద్దగా పట్టించుకోవడం లేదు. గతం లో సిబిఐ, ఎసిబిలంటే అంతోఇంతో భయభక్తులుండేవి. ఎసిబి దాడుల్లోపట్టుబడి అరెస్టు అయితే సమాజంలో విలువ ఉండదనే జంకుబిడియం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అవినీతిపరులకు వత్తాసుపలికే రాజకీయ నాయకులు ఎక్కువైపోయారు. కొందరు వీరికి రక్షణగా నిలబడుతున్నారు. పట్టుబడ్డ కేసులు ఏమవుతున్నాయి? ఎన్ని కేసులున్యాయస్థానాలవరకు చేరుతున్నాయి? న్యాయస్థానాల ముందుకు వచ్చిన కేసుల్లో రుజువుకాక శిక్షలనుంచి తప్పించుకొని ఎంతమంది నిర్దోషులుగా బయటపడుతున్నారు? అసలు ఈ కేసుల వెనుక ఏంజరుగుతున్నది? తదితర విషయాలు పరిశీలిస్తే ఆశ్చ ర్యకర సంగతులు వెలుగులోకి వస్తాయి. గతంలో కంటే ప్రస్తుతం కొంత శిక్షలశాతం పెరిగినా ఇప్పటికీ అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. కొందరు కేసులు మూసివేయించుకోవడమేకాక ప్రమోషన్లు కూడా పొందగలుగుతున్నారు. ప్రభుత్వ విధానాలు కానీ, చట్టంకానీ ఏమీ చేయలేకపోతున్నాయనేది ఎన్నోసార్లు బయట పడింది. రాజకీయాలతో ముడిపడి ఉన్న అవినీతిని నిర్మూలించలేకపోతే పోయారు. కనీసం నిత్యం ప్రజలను వేధిస్తున్న అవినీతి విషయంలోనైనా పాలకులుశ్రద్ధ తీసుకోవాలి. అవినీతి రకరకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. మూడోనేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశాలు ఉండవు. సమయం, సందర్భాన్ని బట్టి, వదంతులనుబట్టి, ఆరోపణలు, నిజానిజాలు వ్యక్తి గత గుణగణాలు, గత, ప్రస్తుత స్థితిగతులను బట్టి, వనరుల తాహతును బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సి ందే. అంతేకానీఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యలతోనో సామాన్యులు రుజువుచేయడం సాధ్యమయ్యేపని కాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు, తీసుకున్నవారు తాముతీసుకున్నట్లు చెప్పరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఇలాంటిఅవినీతిని అరికట్టడానికి కొంతకష్టపడాల్సి వస్తుంది. కానీ మరొక అవినీతి బాహాటంగా ప్రజలందరి ముందు వికృతరూపం ధరించి నాట్యంచేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఇదే అవినీతి ఏప్రభుత్వాన్ని అయినా అప్రతిష్టపాలు చేస్తుంది. ఏదిఏమైనా ఎంతోవ్యయప్రయాసాలకుఓర్చి ఎన్నో సంస్థలను, బ్యాంకులను ఒప్పించి, మెప్పించి తెచ్చిన లక్షలాదికోట్లరూపాయల అప్పులు వడ్డీతోసహా ప్రతిపైసా ప్రజలేచెల్లించాల్సి ఉంటుంది. అప్పులు తెచ్చుకున్న ఈ నిధులు దుర్వినియోగంకాకుండా చూడాల్సి న బాధ్యత ప్రజాస్వామ్యంలోని పాలకులపై ఉంది.

సాధారణంగా ప్రతివారు 'నాకు' ముక్తి కావాలనుకుంటారు. ఇది సరికాదు. 'నాకు' అనే పదం నుండి ముక్తి కావాలి.



రమణ మహర్షి

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు

### హోటళ్లలో నాణ్యతాలోపం

రాష్ట్రంలో చాలా హోటళ్లలో నాణ్యత ఉండటం లేదు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆహార పదార్థాల నాణ్యత ఉండేలా చూడాల్సి న అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేడనే ధీమాతో హోటల్ యాజమాన్యం యథావిధిగా నాణ్యత పాటించడంలేదు. ప్రభుత్వ నియమం ప్రకారం హోటల్‌యజమానులు వారుఅందించే ఉత్పత్తులుసేవ, మెనూ, ధర ట్యాగ్‌ను పోస్ట్ చేయాలి. అయినప్పటికీ ఇది సక్రమంగా అమలు చేయబడటం లేదు. వారు అందించే ఆహార నాణ్యతలో కూడా ఎటువంటి మెరుగుదలలేదు. చాలామంది ప్రయాణికులు గత్యంతరం లేక హోటళ్లకు వెళుతున్నారు. రహదారి వెంట ఉన్న హోటళ్లలో నాణ్యత ఏమాత్రం ఉండదు. మంచి నీరుఅందుబాటులోఉంచడంలేదు. ఇక ఇక్కడఉన్న టాయిలెట్స్ ఎటువంటి పారిశుధ్యం లేక అధ్వాన్నంగా ఉంటున్నాయి. కల్తీ ఆహారం తిని ప్రయాణికులు జబ్బుల పాలవుతున్నారు. ప్రభుత్వం తక్షణం ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి ప్రమాణాలు పాటించని హోటళ్లపై కొరడా ఝుళిపించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వన్ మాన్ షో

**తమ** వ్యతిరేకులపై ఆరోపణలు వచ్చిన వెంటనే వారిపై చర్యలు ప్రారంభమైపోతాయి. ఐ.టి, సిబిఐ, ఇడిదాడులు మొదలై అరెస్టులుకూడా జరిగిపోతాయి. అస్మదీయులపై మాత్రం ఇవేమీ ఉండదు. వారుఎంత పెద్దనేరం చేసినా చూస్తూ ఊరుకుంటారు. వారిపై ఈగ వాలినా సహించరు. చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ఎంతగొడవచేసినా పట్టించుకోరు. తమపై లైంగిక దాడిచేసిన బిజెపి, ఎమ్‌పిని అరెస్టు చేయాలని భారత్ రెజ్లర్లుకొంతకాలం నుంచిఢిల్లీలో ఆందోళన చేస్తున్నారు. పోలీసులు రెజ్లర్లను లాఠీలతో కొడుతూ నేలపై ఈడ్చుకుంటూ వెళ్లారు. ఇంత జరుగుతున్నా ప్రధానికాని మంత్రి కాని, ఎమ్‌పి కాని స్పందించలేదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ధ్యేయాన్ని గుర్తించాలి

**సరైనజ్ఞానాన్ని** ఆర్జించి, సమాజంలో మంచి మనుషులుగా మెలిగేలా చేయడమే చదువుధ్యేయం. అది ఇప్పుడు పక్కకు వెళ్లిపోయింది. ర్యాంకుల చట్రంలో పిల్లలు ఇరుక్కుపోయి, ఉక్కిరిబికిరి అవుతున్నారు. పెద్దలు కూడా పిల్లల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేదనో, మార్కులు తక్కువ వచ్చాయనో యేటా పరీక్షల ఫలితాలు విడుదలయ్యాక చాలా మంది పిల్లలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ విధానం మారాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### కూరలో కరివేపాకు!

**విజయవాడ** పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ అభివృద్ధి పనులలో కలిసి పని చేయకూడదా అంటూ పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. కలిసి పనిచేయడం తప్పులేదు కానీ అది ఆ అభివృద్ధికి కృషిచేసిన వారికికాకుండా అధికారం చెలాయిస్తున్న వారిఖాతాలో వేసుకుంటున్న వైనం ఎంపి గుర్తెరగాలి. ఉదాహరణకు కనకదుర్గమ్మవారధి, బెంజ్‌సర్కిల్ ఫ్లైఓవర్ నిర్మాణం ఘనత మాదే అని పాలకపార్టీ ప్రచారం చేసుకుంటు న్నది నిజంకాదా? మీరుకలిసిపనిచేస్తున్న అధికారపార్టీనేతల నేపథ్యం, విలువ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. ఏ పిట్టలదొరకు టికెట్ ఇచ్చినా అభ్యంతరం లేదంటున్నారు. పార్టీ జెండా లేకపోతే అందరూపిట్టలదొరలే? మీ మీదకొవిడ్ నిబంధనలు ఉల్లంఘించారన్న నెపంతో కేసు నమోదు చేసింది నిజంకాదా? పెద్దవారైనా, చిన్నవారైనా ఇచ్చిన గౌరవం నిలుపుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### ఉపాధ్యాయ బదలీల్లో కౌన్సెలింగ్ చేపట్టాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రప్రభుత్వం టీచర్లబదలీలు చేపట్టింది. దీనిలో భాగంగా అప్లికేషన్స్ ప్రక్రియ, పాయింట్స్‌పై అభ్యంతరాలు స్వీకరణ పూర్తిచేసింది. తర్వాత ఫైనల్ సీనియారిటీ లిస్ట్ విడుదలచేయడం, వెబ్‌ఆప్షన్స్ ప్రక్రియచేపట్టాల్సి ఉంది. వెబ్ ఆప్షన్స్ ప్రక్రియ కంపల్స రీ బదలీకి అవుతున్న ఉపాధ్యాయులకు కష్టంతో కూడుకున్న వ్యవహారంగా మారింది. ఎందుకంటే టీచర్ల బదలీలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా జరుగుతున్నాయి. సాధారణంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు మూడువేలకు పైగా సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఖాళీలు ఉంటున్నాయి. ఈ తరుణంలో తప్పనిసరి బదలీ కావాల్సి న ఎస్జీటీ టీచర్స్‌వెబ్ ఆప్షన్స్ ద్వారా మూడువేలకుపైగా ఇవ్వడం తలకిమించిన భారం అవుతున్నది. దీంతో సగటు ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి, మానసిక ఆందోళనకు, ఆవేదనకు గురవుతున్నారు.

-వాసిలిసురేష్, నెల్లూరుజిల్లా

### ఆర్థికవృద్ధిరేటు గతంకంటే ఎక్కువే!

**జాతీయ** గణాంక కార్యాలయం గత ఆర్థిక సంవత్సరంలో మన దేశ ఆర్థికవృద్ధి రేటు ఏడు శాతంగా ఉంటుందని వేసిన అంచనాలకు మించి 7.2 శాతం వృద్ధిని సాధించిందని, అంతేకాకుండా మనదేశం ప్రపంచంలోనే అత్యంత వేగవంత వృద్ధిని నమోదు చేస్తున్న వర్ధమాన దేశంగా మారిందని ఇటీవల విడుదలచేసిన అధికారగణాంకాలు స్పష్టంచేశాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు డోకాఉండదని దీమా వ్యక్తం చేశారు.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అంతులేని ప్రమాదాలు..అడ్రస్‌లేని 'భద్రత'

*ప్రమాదాల నివారణకు పటిష్టమైన తక్షణ చర్యలు అవసరమని గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2011-2020 వరకు అంతర్జాతీయరోడ్డు భద్రతా కార్యాచరణ దశాబ్దంగా ప్రకటించి కొన్ని కార్యక్రమాలు చేపట్టింది. వివిధ శాఖల మధ్య సన్నిహిత సమన్వయసహకారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పక్షాల క్రియాశీలభాగస్వామ్యం ద్వారా ఈ ప్రమాదాలకు చాలావరకు అడ్డుకట్ట వేయవచ్చునని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. అమెరికా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్, నెదర్లాండ్స్ తదితర దేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా చట్టాలను కఠినంగా అమలు చేస్తూ ప్రమాదాలను చాలావరకు నియంత్రించగలిగారు. ప్రమాదాలకు గురైనవారు మృత్యువాతపడకుండా సకాలంలో వైద్యసహాయం అందించేలా స్వీడన్‌లో 1997లో ప్రారంభించిన 'విజన్ జీరో' లక్ష్యసాధనలో చాలావరకు సఫలీకృతమైందని చెప్పొచ్చు. కానీ భారత్‌లో మాత్రం మరణాల సంఖ్య పెరుగుతూనే ఉన్నది.*

**దామెర్ల సాయిబాబ**

రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగివస్తాడనే నమ్మకం లేకుండాపోతున్నది. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అంటారు. ఆ రహదారులే మృత్యువుకు చిరునామాలుగా మారుతుంటే ఏమని చెప్పుకోవాలి? దేశంలో ప్రతి యేడాది దాదాపు లక్షాయాభైవేల మందికిపైగా మృత్యువాతపడుతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. రోజూ సరాసరి 1130 ప్రమాదాలు జరుగుతుంటే 422 మంది మరణిస్తున్నారు. ప్రతి గంటకు జరుగుతున్న 47ప్రమాదాల్లో 18 మంది మరణిస్తున్నట్లు అధికార వర్గాలే వెల్లడిస్తున్నాయి. 2021 సంవత్సరంలో మొత్తం నాలుగు లక్షల పన్నెండువేలకుపైగా ప్రమాదాలు జరిగితే దాదాపు లక్షాయాభైనాలుగువేల మంది మృత్యువాతపడ్డారు. మరో మూడు లక్షల ఎనభైఐదువేల మంది వరకు క్షతగాత్రులయ్యారు. ఇక 2022 సంవత్సరంలో నాలుగు లక్షలకుపైగా ప్రమాదాలు జరిగితే లక్షాయాభైఐదువేల ఆరువందల మందికిపైగా అసువులు బాశారు. ఇలా ప్రమాదాల్లో మరణించేవారి సంఖ్య, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య వింటుంటే ఆవేదనేకాదు ఆందోళన కలుగుతుంది. ఇక దేశంలోనే ప్రమాదాల్లో తెలుగురాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. ప్రమాదం జరగని రోజంటూ లేకుండాపోతున్నది. తాజాగా మొన్న గురువారం తెల్లవారుజామున తిరుపతి సమీపంలో ఎర్పేడు మండలం మేర్లపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లీ కుమారుడు ఐదేళ్ల మనవరాలు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి గ్రామానికి చెందిన ఆ కుటుంబం పిల్లలకు పుట్టెంట్రుకలు తీయించుకొని వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. ఇక ఖమ్మం జిల్లాలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇంకో ముగ్గురు చనిపోయారు. హైదరాబాద్ నుండి వైరామండలంలోని స్వగ్రామం ముప్పలమడుగు వెళ్తుండగా మరో కొన్నినిమిషాల్లో సొంత ఇంటికి చేరుకుంటున్న సమయంలో ప్రమాదానికి గురై దంపతులతోపాటు ఐదేళ్ల కుమారుడు కూడా మృతిచెందాడు. ఇక రంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాదంలో ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరు మృతిచెందారు. పెనుబల్లి మండలం పిఎం బంజర వద్ద జరిగిన లారీప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లాడవద్ద జరిగిన ఆటో ప్రమాదంలో పద్నాలుగేళ్ల చింతలపల్లిసాయి ప్రాణాలు వదిలాడు. మొన్న ఒకటే రోజు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ప్రమాదాల్లో పదిహేను మందికిపైగా మరణించగా మరో డజన్ మందివరకు గాయపడ్డారు. అంతకుముందు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ సమీపంలో జరిగిన ప్రమాదంలో సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన నలుగురు అన్నదమ్ములు మృతిచెందారు. ఇక పటాన్ చెరువు దగ్గర మరో ప్రమాదంలో కాళ్లపారాణి ఆరకముందే పెళ్లికూతురుతోసహా మరొక మహిళ ప్రాణాలు కోల్పోయారు. అయితే ప్రమాదాల నివారణకు అడపాదడపా ప్రయత్నాలు జరు గుతున్నాయి. ఎవరైనా ముఖ్యులు చనిపోయినప్పుడు పెద్దసంఖ్యలో పేదప్రజలు, కూలీనాలిజనాలు రహదారి ప్రమాదాలకు గురై మరణించినప్పుడు ఈ రోడ్డు ప్రమాదాల గూర్చి చర్చించడం, చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించడం ఆ తర్వాత మరిచిపోవడం ఆనవాయితీగా మారిపోయింది. అధికశాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని నిపుణుల అధ్యయనంలో తేలింది. కొందరు డ్రైవర్లు మద్యంసేవించి వాహనాలు నడుపుతుండడంవల్ల కూడా ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. మరొకపక్క రహదారుల్లో మద్యంషాపులు పెట్టి అమ్మేందుకు పాలకులు కూడా ప్రోత్సహిస్తున్నారు. దీనివల్ల పాలకులు ఆశించిన మేరకు ఆదాయం పెరుగుతుండవచ్చు కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఒకరు కాదు, ఇద్దరు కాదు పదులు, వందలు కాదు, వేలసంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. దేశవ్యాప్తంగా ఈ పదేళ్లలో పది, పది హేను లక్షలమంది మృత్యువాతపడ్డారంటే ప్రమాదాలు ఏస్థాయిలో ఉన్నాయో, ఎన్ని కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నాయో చెప్పకనే చెబుతున్నాయి.

## ఒక్క మాట

కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ అభాగ్యులకు ఏమిచ్చినా, మాటలతో ఎంతఊరట కల్పించినా ఆలోటు తీర్చలేం, పూడ్చలేం. ప్రమాదాలకు గురై అసువులు వీడిన వారి శవాలను తీసుకువెళ్లే ఆర్థికస్తోమత లేక బంధువులు అక్కడికక్కడే ఖననం చేసిన సంఘటనలు కోకొల్లలు. తమ ఆప్తులను కడసారి చూడడానికి కూడా నోచుకోని వారెందరో ఉన్నారు. ఈప్రమాదాల నివార ణకు పాలకులు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయడంలేదేమోననిపిస్తున్నది. రోడ్డురవాణా విభాగంలో ఎన్ని చర్యలు తీసుకున్నా దశాబ్దాల ప్రమేయాన్ని పూర్తిగా నిరోధించలేకపోతున్నారు. ప్రభుత్వ విధానంలోనే ప్రజాసంక్షేమం కంటే ఆదాయమే పరమార్థంగా ఉన్నదేమోననిపిస్తున్నది. ఎవరు ఎలా పోయినా, ఎంత మంది ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోయినా, ఎన్నిలక్షల కుటుంబాలు వీధినపడినా ధనార్జనే ధ్యేయంగా పాలకులు వ్యవహరిస్తున్నారు. ఎన్నిసార్లు నిబంధనలు ఉల్లంఘించినా, కాలం చెల్లిన వాహనాలతో నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై ఇష్టానుసారంగా తిప్పుతున్నా తమకు డబ్బుకడితే చాలన్నట్లు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంటే, మహాఅయితే జరిమానా చెల్లిస్తే చాలు అనే ధీమాతో వాహనచోదకులు బరితెగిస్తున్నారు. ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టే పాలకులు నిర్లక్ష్యంగా వాహనాలను నడిపేవారి నుంచి జరిమానాలు వసూలు చేయాలని అధికారులకు లక్ష్యాలు నిర్ణయిస్తుంటే ఏమనుకోవాలి? ప్రమాదాలు జరగకుండా చూడడం కంటే నిబంధనలను ఉల్లంఘిస్తున్నవారిపై కేసులు పెట్టి జరిమానాలు విధించడం తద్వారా ప్రభుత్వ ఖజానాకు రాబడిని ఇబ్బడిముబ్బడిగా పెంచడం లక్ష్యంగాఉన్నట్లు కన్పిస్తున్నది. అంతేకాదు నెలనెలా ఎన్నికేసులు పెట్టాలి? ఎంత డబ్బు వసూలు చేయాలో లక్ష్యాలు నిర్ణయిస్తున్నారంటే పరిస్థితి ఏస్థాయికిపోయిందో అర్థంచేసుకోవచ్చు. సందట్లో సడేమియా అన్నట్లు కొందరు అధికారులు ఈ పేరుతో సొంత ఖజానాను నింపుకుంటున్నారు. ఇక్కడ ప్రమాదాల నివారణకు అందుకు కారణమయ్యే వాహనాల కట్టడి అనే లక్ష్యం నీరుగారిపోగా, అటువంటి వాహనాలకే పర్మిట్లు, లైసెన్సులు జారీ అవుతున్నాయి. యేడాదియేడాదికి ప్రమాదాలు పెరిగి పోతుంటే కమిటీలు, సమావేశాలు, చర్చలంటూ కాలం గడుపుతున్నారేతప్ప పటిష్టమైనచర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గతంలో రోడ్డు ప్రమాదాలను నివారించ డానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీనియర్ పోలీసుఅధికారి నేతృత్వంలో రోడ్‌సేఫ్టీ ఆథారిటీని ఏర్పాటు చేశారు. కానీ ఈ విభాగానికి కనీస అవసరాలను కూడా పట్టించుకోలేదు. నిధులు, విధులు, చివరకు సిబ్బందిని కూడా కేటాయించకపోవడంతో ఆ ఆథారిటీ కేవలం అలంకారప్రాయంగా మిగిలిపోయింది. రోడ్డు ప్రమాదాలు భారతదేశంలోనేకాదు యావత్ ప్రపంచంలో కూడా ఈ ప్రమాదాలు కలవరపరుస్తున్నాయి. ప్రమాదాల నివారణకు పటిష్టమైన తక్షణచర్యలు అవసరమని గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2011-2020 వరకు అంతర్జాతీయరోడ్డు భద్రతా కార్యాచరణ దశాబ్దంగా ప్రకటించి కొన్నికార్యక్రమాలు చేపట్టింది. వివిధ శాఖల మధ్య సన్నిహిత సమన్వయసహకారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పక్షాల క్రియాశీలభాగస్వామ్యంద్వారా ఈ ప్రమాదాలకుచాలావరకు అడ్డుకట్ట వేయవచ్చునని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. అమెరికా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్ నెదర్లాండ్స్ తదితర దేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా చట్టాలను కఠినంగా అమలు చేస్తూ ప్రమాదాలను చాలావరకు నియంత్రించగలిగారు. ప్రమాదాలకు గురైనవారు మృత్యువాతపడకుండా సకాలంలో వైద్యసహాయం అందించేలా స్వీడన్‌లో 1997లో ప్రారంభించిన 'విజన్‌జీరో' లక్ష్యసాధనలో చాలావరకు సఫలీకృతమైందని చెప్పొచ్చు. కానీభారత్‌లో మరణాల సంఖ్య పెరుగుతూనే ఉన్నది. నిత్యం రహదారులు రక్తసిక్తమవుతూ అనేక కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. వేలాది మంది అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకులీడుస్తున్నారు. కుటుంబ యజమాని చనిపోతే ఆ కుటుంబం పరిస్థితి ఎలాఉంటుందో ఊహించుకోవచ్చు. రోడ్డు ప్రమాదాల నివారణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడంమాని మానవతాదృష్టితో ప్రమాదాలనివారణకు త్రికరణశుద్ధిగా నడుంకట్టాలి. ●

# ఆదాయంలో ఏపిని అధిగమించిన తెలంగాణ!

**శిరందాసు నాగార్జున**

రాష్ట్రం విడిపోయిన తరువాత తెలంగాణ అనేక విధాల లాభపడుతోంది. రాజకీయ, పరిపాలన, ఆర్థిక కారణాలు ఏవైనా కానీ ఆంధ్రప్రదేశ్ మాత్రం బాగా వెనుకబడిపోతోంది. అభివృద్ధి, విదేశీ పెట్టుబడులు, పారిశ్రామిక, సాఫ్ట్‌వేర్ రంగాలలో తెలంగాణ దూసుకుపోతోంది. ఎపి మాత్రం రోజురోజుకు దిగజారిపోతోంది. ఒకపక్క తెలంగాణలో అనేక కొత్త పరిశ్రమలు వస్తుంటే, ఎపిలో మాత్రం కొత్త పరిశ్రలు రాకపోగా ఉన్న పరిశ్రమలుకూడా తరలిపోవడం లేదామూతవేయడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల్లో అనేక మార్పు వచ్చాయి. వనరులు, జనాభా, నైపుణ్యం, కలిగిన మానవ వనరుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌పై చేయిగా ఉంది. విభజన తర్వాత మొదటిసారిగా ఆదాయంలో తెలంగాణ ఎపిని అధిగమించింది. జిఎస్టీ, సేల్స్, ట్యాక్స్, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం ఎపి ఆర్థిక వ్యవస్థకు ప్రధాన వనరుగా ఉంది. తెలంగాణతో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో ఎంపిలో అవి బాగాతగ్గాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎపి కంటే తెలంగాణ ఆదాయం రూ. 1077 కోట్లు పెరిగింది. 2021-22తో పోల్చితే 2022-23 తెలంగాణ ఆదాయం రూ. 31,881 కోట్లు పెరగగా, ఎపి ఆదాయం రూ. 5,730 కోట్లు మాత్రమే పెరిగింది. దీంతో ఎపికి మించి తెలంగాణ 1,077 కోట్లఆదాయం అధికంగా సంపాదించింది. 2022-23లో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎపికి రూ. 36,048 కోట్లు గ్రాంట్లు అందగా, తెలంగాణకు రూ. 13,179 కోట్లు మాత్రమే వచ్చాయి. అంటే తెలంగాణ కంటే ఎపికి రూ. 22,869 కోట్లు ఎక్కువ గ్రాంట్ వచ్చింది. అయినప్పటికీ ఆదాయంలో తెలంగాణ మొదటిసారిగా ఎపిని అధిగమించింది. అనేక కారణాల వల్ల ఎపిలో జిఎస్టీ, సేల్స్ టాక్స్, రిజిస్ట్రేషన్ వంటి రాబడులు తగ్గాయి. 2021-22లో జిఎస్టీ రూపంలో తెలంగాణకు రూ. 34,489 కోట్లు రాగా ఎపికిరూ. 34262 కోట్లువచ్చాయి. అలాగే 2022-23లో తెలంగాణ జిఎస్టీ ఆదాయం రూ. 41,888 కోట్లకు పెరిగింది. ఎపి జీస్టీ ఆదాయం మాత్రం రూ. 38,840కోట్లకు మించలేదు. సేల్స్‌టాక్స్ రాబడిలో కూడా ఎపి వెనుకబడిపోయింది. గత ఆర్థిక సంవత్సరంలో పెట్రోల్, డీజిల్ మద్యంపై విక్రయ పన్ను ద్వారా తెలంగాణకు 29,604 కోట్లు రాగా ఎపికి రూ. 18,004 కోట్లు మాత్రమే వచ్చాయి. 2021-22లో ఎపికి వచ్చిన సేల్స్‌ట్యాక్స్‌కంటే ఇది రూ. 2,900 కోట్లు తక్కువ. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాలద్వారా తెలంగాణ రూ. 18,470 కోట్ల ఆదాయాన్ని ఆర్జించగా ఎపి రూ. 14,798 కోట్లు మాత్రమే ఆర్జించింది. తెలంగాణతో పోలిస్తే స్టాంపుల రిజిస్ట్రేషన్ల ఆదాయంలో కూడా ఎపి వెనుకబడిపోయింది. 2022-23లో రిజిస్ట్రేషన్ల ద్వారా ఎపికి రూ. 8,022 కోట్లు రాగా తెలంగాణకు రూ. 14,228 కోట్లు వచ్చాయి. 2021-22తో పోలిస్తే తెలంగాణ రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ. 2వేల కోట్లు పెరగ్గా, ఎపి ఆదాయం రూ. 400కోట్లు పెరిగింది. ప్రభుత్వ భూములు అమ్మి ఆదాయం సమకూర్చుకోవాలని ఎపి ప్రభుత్వం భావించి 2021లో మిషన్ ఎపి బిల్డ్‌ను ప్రారంభించింది. అయితే హైకోర్టు అడ్డు చెప్పడంతో ఎపి ప్రభుత్వం ఆ ఆలోచనను విరమించుకుంది. దీంతో ఎపి ప్రభుత్వం ప్రభుత్వ భూములను బ్యాంకుల్లో తాకట్టుపెట్టి అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తీసుకుంది. విదేశీ పెట్టుబడులకు సంబంధించి కేంద్రప్రభుత్వ రంగసంస్థ డిపార్ట్‌మెంట్ ఆఫ్‌ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీఅండ్ ఇంటర్నల్ ట్రేడ్‌నివేదిక ప్రకారం 2019 అక్టోబరు నుంచి 2022 డిసెంబరు వరకు తెలంగాణ 7వస్థానంలో ఉంటే ఎపి 14వస్థానంలో ఉంది. మిగిలిన పొరుగు రాష్ట్రాలు కర్ణాటక 2వస్థానంలో, తమిళనాడు 5వస్థానంలో ఉన్నాయి. తీర ప్రాంతంలో ఉన్న రాష్ట్రం ఈ స్థితిలో ఉండడం బాధాకరం. రాష్ట్రంలో నైపుణ్యత కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయి. అయినా పెట్టుబడులు పెట్టడానికి పెట్టుబడిదారులు రాష్ట్రానికి ఎందుకు రావడం లేదు. ఉన్న పరిశ్రమలు ఎందుకు మూతపడుతున్నాయి? ఎందుకు తరలిపోతున్నాయి? ఆదాయం లో ఎందుకు ఇంత వెనుకబడిపోతున్నామో ఆలోచించాల్సి న అవసరం అందరికి ఉంది. ●

# చరిత్ర సృష్టిస్తున్న నారీమణులు

**బి. లలితానంద ప్రసాద్**

ఇటీవల ప్రకటించిన జాతీయ సివిల్ సర్వీసుల్లో అత్యున్నత నాలుగు స్థానాల్లో మహిళలు ఉండడం దేశానికి ఎంతో గర్వకారణం. ఇది వరుసగా రెండో సంవత్సరం ఇలా రావడం మరింత మహదానందం కలిగిస్తుంది. గత శతాబ్దంలో సాహిత్యపరంగా సామాజికంగా అస్తిత్వ ఉద్యమాలు ఆరంభానికిముందు రచయితలు విరివిగా కాల్పనిక నవలలు రాస్తుండేవారు. అవి ఎంతో ప్రాచుర్యం పొంది పాఠకుల సంఖ్య విపరీతంగా పెరగడం అందరికీ తెలిసిందే. అప్పట్లో అమ్మాయి పుడితే మరో రచయిత్రి పుట్టిందని అనేటంతగా, పైగా అప్పటి యువకుల్ని బాలికలతో పోల్చి ఎద్దేవా చేస్తున్నట్లు జోకులు వస్తుండేవి. ఆమె నవలలు రాసి బతుకుతుంది. నీవు ఎలా బతుకుతావురా? లాంటివి. ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా తాజాగా ఓ కార్టూన్లో పాప పుడితే హాస్పిటల్ వారు ఐఎఎస్, ఐపిఎస్ తండ్రి అయ్యారనే చెప్పడం ఇప్పటిపరిస్థితికి అద్దం పడుతుంది. ఈ సందర్భంగా సుధామూర్తి గారి మాటలు వాస్తవాలని ధ్రువీకరించాయి. 'నేను మూర్తి గారిని పారిశ్రామికవేత్తను చేస్తే మా అమ్మాయి ఏకంగా తన భర్తని బ్రిటన్ ప్రధాని చేసింది. ఆమాటలు వారి వ్యక్తిత్వ ఔన్నత్యానికి, అపార ఆత్మవిశ్వాసానికి ప్రతీకలు. ప్రతి మగవాడి విజయం వెనుక కూడా మహిళలు ఉంటారు అనడానికి ఇలాంటివి ఎన్నో తిరుగులేని దాఖలాలు. మహాదార్శనిక రచయిత గురజాడ 'ఆధునిక స్త్రీ చరిత్రను తిరగరాస్తుంది' అనేది ఆయా రూపాల్లో ఇప్పుడిప్పుడే సాక్షాత్కరిస్తుంది. మనదేశానికి సంబంధించి ఇదంతా ఇంచుమించు గత రెండు శతాబ్దాల్లో ఎందరెందరో మహోన్నత సంస్కర్తల కృషి ఫలితం. దాదాపు అన్ని మతాలు స్త్రీలపై పలు రూపాల్లో ఆంక్షలు పెట్టడంలో అప్పటికీ, ఇప్పటికీ, దుర్మార్గంగా, కిరాతకంగా పోటీపడుతూనే ఉన్నాయి. అయినా నాగరికులు అనుకునే పశ్చిమ దేశాల కన్నా ఎంతో ముందుగానే ఆసియా దేశాల్లో గోల్డామీర్, సిరిమావో బండారునాయకే, ఇందిరాగాంధీ, బెనజీర్ భుట్టో, షేక్‌హసీనా లాంటివారు ఆయా దేశాల్లో ప్రభుత్వాధినేతలయ్యారు. ప్రపంచా నికి తమ సామర్థ్యాన్ని నిరూపించారు. పైగా కొన్ని పాశ్చాత్య దేశాల వారి కన్నా ముందుగానే ఇక్కడ మహిళలకు ఓటు హక్కు లభించింది. నిజానికి ఈ స్వల్ప ఒకటిన్నర రెండు శతాబ్దాల కాలం కన్నా తొలినుండి స్త్రీలకు తగినంతగా స్వేచ్ఛ, విద్య, సమానస్థాయి లాంటివి ఇచ్చి అన్నివిధాలా ప్రోత్సాహం ఇచ్చిఉంటే మనదేశంతో పాటు ప్రపంచమంతా కూడా ఊహించలేనంతగా ఉన్నతత్వాన్ని మహిళాశక్తి సాధించగలిగి ఉండేది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. మన పాలనా వ్యవస్థలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా అత్యున్నత స్థానాలను ఐఎఎస్, ఐపిఎస్ ఎంపికైన మహిళలు 2018నుండి ఇటీవల ఫలితాలవరకు గణనీయంగాఉన్నారు. గతంలోని వారు 24 శాతం నుంచి 24 శాతానికి పెరిగారు. ఇది



ఎంతో ఆహ్వానించదగిన అత్యంత అవశ్యకత పరిణామం. మనతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలలో తగినంత బాధ్యతాయుతంగా, జవాబుదారీతనం కలిగి ఉండటానికి వారి భాగస్వామ్యం తప్పనిసరిగా పరిగణించాల్సి ఉంది. అది బహుళ ప్రయోజనాలకు దారితీస్తుందని నిష్పాక్షిక విజ్ఞులు అందరూ విశ్వసిస్తున్నారు. అన్ని రంగాలలో వారు మరింతగా రావాలని కోరుకుంటున్నారు. అయితే వాస్తవానికి మనదేశంలో అన్ని రంగాలలో వివిధ స్థాయిల్లో పలు హోదాల్లో సమానవకాశాలు పొందటానికి మహిళలు బహుదూరంలో ఉన్నారు. అందునా ప్రభుత్వరంగ ఉన్నతస్థానాల్లో మరింతగా ఇందుకు ఉదాహరణగా గత 70 సంవత్సరాలలో మనకు ఒక్క మహిళా కేబినెట్ సెక్రటరీ లేరు. మార్పుదిశగా పవనాలు ఏమాత్రమైనా ఈ శతాబ్దంలోనే ఆరంభమయ్యాయి. 2001లో తొలిసారిగా ఫారెన్ సెక్రటరీగా ఓ మహిళ నియమితులయ్యారు. అలాగే తొలిఫైనాన్స్ సెక్రటరీ 2011లో ఓ మహిళా అధికారిని నియమించారు. ఇదిలా ఉంటే 2021లో యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పౌర పాలనలో జెండర్ సమానత్వం గ్లోబల్ రిపోర్టు ప్రకారం మనదేశంలో ఉన్నత న్యాయస్థానాల్లో మహిళలు ఉన్నది కేవలం 12 శాతం. అదే సింగపూర్‌లో 29 శాతం. ఆస్ట్రేలియాలో 40 శాతం. స్వీడన్లో 53 శాతం. ఇక దశాబ్దాలు గడుస్తున్నా ఎన్ని ప్రభుత్వాలు మారిన పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకి అతిగతిలేకపోవడం మన శాసనకర్తల చిత్తశుద్ధికి నిదర్శనం. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాల ప్రకారం వీటిలో ఉత్తమ ఫలితాల సాధనలో అనంతర ఎంపిక, మరింత పైస్థాయికి చేరడం అసాధ్యమేమీ కాదని వీరంతా నిరూపించారు. ఈ సివిల్స్ ద్వారా సాధించినస్థానాలు, ఉన్నత పదవులు రాజకీయాల్లో వారిలాగా తాత్కాలికమైనవి కావు. వారికి సుదీర్ఘకాలం ప్రజలందరికీ సేవ చేసుకునే అవకాశం లభిస్తుంది. వారి చిత్తశుద్ధి, అంకితభావంపైన ఏ దేశం భవిష్యత్తు అయినా ఆధారపడి ఉంటుంది. పైపెచ్చు వీరికి రిజర్వేషన్ ద్వారా రాజకీయపదవులు పొందిన మహిళలకు నిరంతరం వెన్నంటి ఉండే వారి కుటుంబ సభ్యులు లేక నియమించిన పెత్తందార్లు లాంటి మగవారి బెడద, జోక్యం ఉండదు. వారిని వారి పదవిని నామవాశిష్టం చేయడం అంతకన్నా ఉండదు. ఎవరి వల్లకాదు. ఈ రీత్యా ఈ స్థానాల్లోకి మరింతగా మహిళలు రావాల్సి న అవసరం ఎంతైనా ఉంది. కేవలం మహిళలకు సంబంధించిన మొత్తం బ్యూరోక్రసీకి సంబంధించి అగ్రరాజ్యమైన అమెరికా, చైనాలతో పోలిస్తే పూరించాల్సి న వెకెన్సీలు ఎన్నోఉన్నాయి. గత సంవత్సరం పార్లమెంటరీ కమిటీ రిపోర్టు ప్రకారం విధుల నిర్వహణకు అవసరమైన నిర్దేశిత ఐఎఎస్‌ల కన్నా ఉన్నవారు జమ్మూకాశ్మీర్‌లో 57శాతం, జార్ఖండ్‌లో 37 శాతం తక్కువగా ఉన్నారు. ఇలాగే ఇతర రాష్ట్రాల్లోనూ పరిస్థితి నెలకొనిఉంది. ఒకపక్క ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిఉండి మరోపక్క ఎంతో వైవిధ్యభరిత సంక్లిష్ట సమాజంలో ఇంకోపక్క వేగంగా పురోగమిస్తున్న ఆర్థిక వ్యవస్థలో సమాంతరంగా పలు రూపాల్లో వివిధ రుగ్మతలను ఎదుర్కొంటున్న వ్యవస్థలో బ్యూరోక్రసీ తగినంతగా లేనప్పుడు, ఉన్నది సమర్థవంతంగా పనిచేయనప్పుడు ఆ జాతి యావత్తు భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. వీటిని పరిగణనలోకి తీసుకుని తక్షణం సరిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

## జూన్9లోపు బ్రిజ్‌ను అరెస్టుచేయకపోతే

# ఉద్యమం ఉధృతం

## రెజ్లర్ల నిరసనలకు మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా అల్టిమేటమ్



**బెంగళూరు, జూన్ 2:** రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఎఫ్ఆర్‌నమోదుచేసిన ఎంపి బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌ను ఈనెల 9వ తేదీలోపు అరెస్టుచేయాలని సంయుక్తకిసాన్‌మోర్చా అల్టిమేటమ్ ఇచ్చింది. లేనిపక్షంలో భారీఎత్తున మరో ఉద్యమాన్ని నిర్వహిస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. వెంటనే బ్రిజ్‌భూషణ్‌ను ఇప్పటికే అరెస్టుచేయాలని డిమాండ్ చేసారు. బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ ఆరోపణలపై ప్రభుత్వం ఇప్పటికైనా రజ్లర్ల సమస్యలను పట్టించు కోవాలని, వారి సమస్యను సానుభూతితో అర్థం చేసుకోవాలని సూచించారు. ఈనెల 9వ తేదీ రెజ్లర్లతో కలిసి తాము జంతర్‌మంతర్ వద్దకు వెళతామని, అక్కడే పంచాయతీ నిర్వహిస్తామని, అలాగే దేశవ్యాప్త నిరసనలుకూడా నిర్వహించేందుకు తమ మిత్రులకు వర్తమానం అందిస్తామని రైతునేత రాకేష్ తికాయత్ అన్నారు. రైతునేతల జోక్యంతోనే రెజ్లర్లు తమ పతకాలను గంగలో కలిపేయాలన్న నిర్ణయాన్ని విరమించుకున్నారు. హరిద్వార్‌కు మూకుమ్మడిగా పతకాలతో పయనం అయిన రెజ్లర్లను రైతునేతలు వారించారు. ఎంతో కఠోరశ్రమకోర్చి సాధించిన పతకాలను ఇలా చేయవద్దని, మీకు అండగా మేము న్నామంటూ వారు ముందుకురావడంతో రైతునేతల భరోసాకు రెజ్లర్లు స్పందించారు. అదేవిధంగా రెజ్లర్లకు మందుతగా ఎంపి ప్రీతిముండా కూడా ముందుకువచ్చారు. బ్రిజ్ భూషణ్‌పై ఇప్పటికైనా చర్యలుంటాయనే భావి స్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. నెలరోజులకుపైగా రెజ్లర్లు చేస్తున్న నిరసన దీక్షలు ప్రభుత్వాలకు కనిపించకపోవడం దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యా నించారు. ఏ మహిళ ఫిర్యాదుచేసినా ముందు చర్యలు తీసుకోవాలనిఆమె పేర్కొన్నారు. ఒక బిజెపి ఎంపిగా తాను మాట్లాడటంలేదని, సాటి మహిళగా చెపుతున్నట్లు ఆమె వ్యాఖ్యలుచేసారు. రెజ్లర్ల పరంగా యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌కూడా అసహనం వ్యక్తంచేసిందని ముండే గుర్తుచేసారు. 45 రోజుల్లోగా డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షపదవికి ఎన్నికలు నిర్వహించక పోతే రెజ్లింగ్‌సమాఖ్య గుర్తింపును రద్దుచేస్తామని ఇటీవల హెచ్చరించిన సంగతి తెలిసిందే. విచారణకమిటీ వేస్తే అది కేవలం ప్రచారం కోసం చేసినట్లు మాత్రమే ఉంటుందని ముండే అన్నారు. తమ పార్టీకి దేశమే ముఖ్యమని, తర్వాతనే పార్టీ ప్రాధాన్యమని, వ్యక్తిగతానికి చివరి ప్రాధాన్యత ఉంటుందని, కానీ ప్రభుత్వంలో అయినా పార్టీలో అయినా ఒక వ్యక్తి ఆలోచనలు కీలకమని, భారీ స్థాయిలో ఆందోళనలు చెలరేగుతుంటే గుర్తించకపోవడం సరికాదన్నది అభిప్రాయమన్నారు.



## రెజ్లర్లకు న్యాయం జరగాల్సిందే

### కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

**న్యూఢిల్లీ, జూన్2:** భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న రెజ్లర్లకు న్యాయం జరగాలని అందరూ కోరుకుంటున్నట్లు కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ చెప్పారు. అయితే న్యాయ ప్రక్రియను అనుసరించి మాత్రమే అది సాధ్యమవుతుందన్నారు. నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని కేంద్రం కోరుకుంటోంది. ఈ కేసు ప్రస్తుతం విచారణ దశలో ఉన్నందున న్యాయస్థానం తీర్పు కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. న్యాయప్రక్రియను అనుసరించే చర్యలు ఉంటాయి అని ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఠాకూర్ అన్నారు. రెజ్లర్ల ఆరోపణలపై ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదికను సమర్పించిన తర్వాత ప్రస్తుతం ఈ కేసును ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ కేసులో పక్షపాత వైఖరికి తావులేదని, పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిగిన తర్వాత చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు త్వరలోనే చార్జిషీట్ దాఖలు చేస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. వీలైనంత త్వరగా దర్యాప్తు పూర్తి కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రెజ్లర్ల ప్రతి డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించిందని, అంతేకాకుండా బ్రిజ్‌భూషణ్‌పై మోపిన ఆరోపణలపై విచారణకు ఓ ప్రత్యేక ప్యానెల్‌ను ఏర్పాటు చేసిందని అనురాగ్ ఠాకూర్ గుర్తు చేశారు. డబ్ల్యుఎఫ్ఐ వ్యవహారాలను నిర్వహించేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయాలని భారత ఒలింపిక్ సంఘాన్ని కోరినట్లు చెప్పారు. అథ్లెట్లయిన, సాధారణ మహిళలైనా వేధింపులు ఎదుర్కొంటే వీలైనంత త్వరగా న్యాయం జరగాలని ఆయన అన్నారు. డబ్ల్యుఎఫ్ఐ మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్ తమను లైంగికంగా వేధించారంటూ ఒలింపిక్, వరల్డ్ చాంపియన్‌షిప్‌లలో పతకాలు సాధించిన సాక్షిమాలిక్, వినేశ్ ఫొగాట్, భజరంగ్ పునియా, సంగీత ఫొగట్ రెజ్లర్లు గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే.

## వేదికపైకి వెళుతూ తూలి పడిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**వాషింగ్టన్, జూన్2:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కిందపడిపోయారు. కొలరాడోలోని అమెరికా ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిన్న గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో బైడెన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేజిపై ఆయన కాలు జారి తూలి పడ్డారు. వెంటనే అప్రమత్తమైన ఆయన వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఆయనను పైకి లేపారు. ఆ తర్వాత ఆయన తన సీటు వద్దకు వెళ్లి కూర్చున్నారు. ఈ ఘటనలో బైడెన్‌కు ఎలాంటి గాయాలు కాలేదని వైట్‌హౌస్ ప్రతినిధి వెల్లడించారు. బైడెన్ కింద పడిపోయిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వయసు సంబంధిత ఆరోగ్య సమస్యలతో బైడెన్ బాధపడుతున్నారని పలువురు నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు బైడెన్ రాజకీయ ప్రత్యర్థి, మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఈ ఘటనపై స్పందించారు. బైడెన్ నిజంగానే పడిపోయారా? అని ప్రశ్నించారు. ఆయన గాయాలు కాలేదు కదా? అని అడిగారు. గతంలోకూడా ఆయన ఒకసారి సైకిల్‌నుంచి కిందపడిన సందర్భం ఉంది. ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో మిలిటరీ గ్రాడ్యుయేట్స్ కార్యక్రమం జరిగింది. ఇక్కడకు వచ్చిన బైడెన్ నడుచుకుంటూ వెళుతున్నక్రమంలో ఒక్కసారిగా తుళ్లిముందుకు పడిపోయారు. వెంటనే సిబ్బంది ఆయన్ను పక్కకు తీసుకెళ్లగా అక్కడున్నవారితోకలిసి ఆయనకూడా చిరునవ్వులు చిందించారు. 80ఏళ్ల బైడెన్ క్షేమంగానే ఉన్నట్లు వైట్ హౌస్ కమ్యూనికేషన్ డైరెక్టర్ బెన్‌లాబోల్ట్ ట్వీట్‌చేసారు. శారీరకంగా ఫిట్‌గా ఉన్నారని, నిత్యం వ్యాయామం చేస్తున్నారని ప్రకటించారు. 2020 నవంబరులోకూడా పెంపుడు కుక్కతో ఆడుకుంటూ కిందపడి కాలు విరగ్గొట్టుకున్నారు. అయితే ఆ గాయంనుంచి త్వరగానే కోలుకున్నారు. కాగా బైడెన్ కిందపడిన సంఘటనపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ స్పందించారు. బైడెన్‌కి మానసికంగానే కాదు ఇపుడు నడవడానికికూడా కష్టంగా ఉంది. అమెరికన్ల రక్షణకోసం పార్లమెంటు ఇపుడు అమెరికా రాజ్యాంగంలోని 25వ సవరణను తెరమీదకు తీసుకురావాల్సిన తరునం వచ్చిందంటూ ట్వీట్‌చేసారు. బైడెన్‌కు ఇది కొత్తకాదంటూ కొందరు సెటైర్లు వేస్తుంటే వయసుపైబడిన వ్యక్తికదా సహజమేనంటూ మరికొందరు ఆయనకు మద్దతుగా ట్వీట్లుచేసారు.



## యుపి స్థానిక సంస్థలకు యోగి బంపర్ ఆఫర్



**లక్నో, జూన్ 2:** యుపిలో వరుసగా రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తున్న సిఎం యోగీ ఆదిత్యనాథ్, తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత వాటి బలోపేతం కోసం కీలక చర్యలు తీసుకుంటున్నారు. ఇదే క్రమంలో స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించాలని తాజాగా ఆదేశాలు కూడా ఇచ్చారు. ఇప్పుడు వారిలో మెరుగైన పరితీరు చూపించే సంస్థలకు బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ రాష్ట్రంలోని పౌర సంస్థల పనితీరును మరింత మెరుగుపరిచేందుకు పరస్పర పోటీని ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే మంచి పనితీరు కనబరిచిన పురపాలక సంస్థలకు రివార్డులు ఇస్తామని ప్రకటించారు. కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపల్ కౌన్సిల్‌లు, నగర పంచాయతీల చైర్మన్‌లకు జరిగిన ఒకరోజు ఓరియంటేషన్ వర్క్‌షాప్‌లో యోగీ పలు ప్రకటనలు చేశారు. యుపిలో పరిశుభ్రత, స్వచ్ఛమైన తాగునీరు, మంచి రోడ్లు, సురక్షితమైన నగరం, స్వావలంబన అనే ఐదు అంశాల ఆధారంగా పౌర సంస్థల పనితీరును నిర్ణయిస్తామని సిఎం యోగీ ఆదిత్యనాథ్ ప్రకటించారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు వారికి ఇచ్చిన ప్రామాణికాలకు అనుగుణంగా మొదటి స్థానంలో నిలిచిన వారికి రివార్డు ఇస్తామని యోగీ వెల్లడించారు. ఈ ఐదు ప్రామాణిక అంశాల ఆధారంగా జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిన నగరపంచాయతీకి కోటి రూపాయలు, డివిజన్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన మున్సిపాలిటీకి రూ.2కోట్లు, రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.10 కోట్లు ఇస్తామని ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ అన్నారు.

# అమిత్‌షా హెచ్చరికలతో 150 ఆయుధాల అప్పగింత

**ఇంఫాల్, జూన్ 2:** మిలిటెంట్లు ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలోకి రావాల్సిందేనని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాచేసిన హెచ్చరికలకు అనుగుణంగా ఇప్పటివరకూ 140 ఆయుధాలను మణిపూర్ పోలీస్ యంత్రాంగానికి మిలిటెంట్లు అప్పగించారు. ఎవరైతే ఆయుధాగారంనుంచి ఆయుధాలను చోరీచేసుకువెళ్లారో వారిపై కఠిన చర్యలు తప్పవని చేసిన హెచ్చరికలు ఫలితాలనిచ్చాయి. గతనెల మూడునుంచి 29వ తేదీమధ్య సైనిక ఆయుధాగారాలనుంచి తస్కరించుకునిపోయిన ఆయుధాలన్నింటినీ వెంటనే అప్పగించాలని, గాలింపు చర్యలుప్రారంభిస్తామని, ప్రభుత్వ ఆయుధాలు ఎవరివద్దనైనా లభించినట్లయితే వారిపై కఠిన చర్యలు చట్టప్రకారం తప్పవని హెచ్చరించారు. దీనితో ఇప్పటివరకూ 140 ఆయుధాలను అప్పగించినట్లు మణిపూర్ పోలీసులు తెలిపారు. ఆయుధాగారాలపై దాడులు నిర్వహించి 1200కుపైగా ఆయుధాలను చోరీచేసినట్లు ఇప్పటికే కేసులు నమోద య్యాయి. వెయ్యి ఆయు ధాలు, పదివేలకుపైగా ఉన్న ఆయుధసామగ్రిని ఆయుధాగారాలనుంచి తస్కరించారని, మైతీ గ్రూపులకు చెందిన వారే ఈ అకృత్యాలకు పాల్ప డినట్లు అధికారులు ఫిర్యాదులు చేసారు. దీనివల్లనే హింసను కట్టడిచేయడం కష్టం అయిందని ఫలితంగానే భారీ విధ్వంసం చోటు చేసుకుందన్నారు. చుర్ చందాపూర్ జిల్లాలోని పోలీస్ స్టేషన్లనుంచి కుకి మిలిటెంట్లు ఆయుధాలను లూటీచేసారని అధికారులు తెలిపారు. అలాగే మరికొందరు ప్రభుత్వంతో చేసుకున్న ఎస్ఓఒకు విరుద్ధంగా వ్యవహరించారని అధికారులు హోంమంత్రికి తెలిపారు. ఎవ్వరైనా సరే ఈ ఒప్పందంలోని అంశాలను తెలుసుకోవాలని లేనిపక్షంలో ఒప్పం దాన్ని రద్దుచేసి కఠిన చర్యలు అమలుచేస్తామని హెచ్చరించారు. 24 గంటలు గడిచేసరికి మొత్తం 500 వరకూ ఆయుధాలు రికవరీ చేసారు. ఈ వివాదంలో ఒక కులానికి చెందిన పోలీస్ సిబ్బందికూడా ఆందోళనకారులకు సాయం చేసారని నిర్ధారణ అయిందని మణిపూర్‌లో ఉన్న సెక్యూరిటీ ఎస్టాబ్లిష్‌మెంట్ అధికారి స్పష్టంచేసారు. కొందరు మిలిటెంట్లు ఆయుధాల అప్పగింతకు ఇప్పటికీ ముందుకురాలేదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా బలగాల మద్దతుతో వారినుంచి రికవరీ చేయడం మంచిది కాదని అందుకే వెనుకంజ వేస్తున్నట్లు తెలిపారు. రెండుమైటీ గ్రూపులు లరాంబాయ్ టెంగ్గాల్, మైటీ లీపెన్ ఈ గ్రూపలే ఎక్కువగా నాయకత్వం వహిస్తున్నాయి. మైతీ, కుకీ ఘర్షణల్లో ఈరెండుగ్రూపులే కీలకంగా పనిచేస్తున్నాయి. ఈ రెండుగ్రూపులనే కుకీ మిలిటెంట్లు తమను టార్గెట్‌చేస్తున్నాయని కూడా ఆరోపించాయి. కుకీలతో జరిగిన ప్రతిఘర్షణలోను వారి ప్రమేయం ఉందని కుకీలు మైటీలపై ఆరోపణలు చేస్తున్నారు. మణిపూర్‌లోమరిన్న మిలిటెంట్ గ్రూపులు రాకుండా ముందస్తు జాగ్రత్తలుతీసుకోవాల్సి ఉందని ఈ మిలిటరీ అధికారి సైతం వెల్లడించారు. ఉగ్రకార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న అభియోగాలపై దాడులకు తెగబడుతున్న 40 మంది కుకీ ఉగ్రవాదులను హతమార్చినట్లు స్వయంగా సిఎం బీరేన్‌సింగ్‌ప్రకటించారు. అయితే కేవలం కుకీ తెగనుంచే కాకుండా మైటీ కులస్తులనుంచి కూడా తరచూ సాయుధ బలగాలతో ఘర్షణలకు దిగుతున్నారని మిలిటరీ అధికారులు చెపుతున్నారు. కొండప్రాంతంలోని కుకీలు, మైతీ ప్రాబల్యం ఎక్కువ ఉన్న ఇంఫాల్‌లోయ సరిహద్దుల్లోనే ఎక్కువ ఘర్షణలు జరుగుతున్నాయి.



## జూన్12 సమావేశానికి 16 విపక్ష పార్టీల సంసిద్ధత

**న్యూఢిల్లీ, జూన్ 2:** దేశంలోని ప్రతిపక్షాలన్నింటినీ ఐక్యంగా ఒక్కటిచేసి ఒకేవేదికపైకి తీసుకురావడంతోపాటు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించే ఏకైక లక్ష్యంతో ఏర్పాటవుతున్న విపక్ష కూటమి ప్రత్యేక సమావేశానికి హాజరయ్యేందుకు ఆ పార్టీల నాయకులు సుముఖత వ్యక్తంచేసారు. వచ్చేనెల 12వ తేదీ పాట్నాలో జరిగే ఈ కూటమి ప్రత్యేక సమావేశానికి 16 పార్టీలు తాము హాజరవుతామని ధృవీకరించాయి. భావసారూప్యత కలిగిన పార్టీలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడంద్వారా బిజెపిని కట్టడిచేయవచ్చన్నది విపక్షాల భావనగా ఉంది. కీలకప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌కూడా తాము సమావేశానికి హాజారవుతామని ప్రకటించింది. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ జూన్12వ తేదీ సమావేశంలో తాము పాల్గొంటున్నామని ఎవరు హాజరవుతారనేది సీనియర్ నేతల అందుబాటులో ఉండటాన్ని బట్టి ఉంటుందన్నారు. మొదటిసారి జరుగుతున్న ఈ సమావేశంలో ఎనికల వ్యూహాన్ని చర్చించేందుకు కేటాయిస్తారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసే వ్యూహంపైనే చర్చిస్తారు.

## తనతో గడిపితే చికిత్సకు సాయంచేస్తానన్నాడు

# బలవంతంగా కౌగలించుకుని వికృత వెకిలిచేష్టలు

**న్యూఢిల్లీ, జూన్ 2:** లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలంటూ పలువురు దేశ అగ్రశ్రేణి రెజ్లర్లు ఢిల్లీలో గత నెల రోజులకు పైగా ఆందోళన చేస్తున్నారు. ఆయనపై చర్యలు తీసుకోకుంటే తమ పతకాలను గంగా నదిలో పడేస్తామని కూడా హెచ్చరించారు. రెజ్లర్ల లైంగిక వేధింపుల ఫిర్యాదుల ఆధారంగా ఢిల్లీ పోలీసులు బ్రిజ్‌పై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసులో నమోదైన రెండు ఎఫ్ఐఆర్‌ల వివరాలు బయటకు వచ్చాయి. ఎఫ్ఐఆర్‌ల ప్రకారం బ్రిజ్ భూషణ్ లైంగిక ప్రయోజనాలను డిమాండ్ చేశారని, ఆయనపై 10 వేధింపుల ఫిర్యాదులు కూడా నమోదయ్యాయని తెలిపింది. మహిళా రెజ్లర్లను అనుచితంగా తాకడం, వారి ఛాతీపై చేయి వేయడం, వారిని వెంబడించడం చేశారని ఎఫ్ఐఆర్‌లో పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు రెజ్లర్లు ఏప్రిల్ 21న ఫిర్యాదు చేస్తే, అదే నెల 28న రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. 354, 54(ఎ), 354(డి), 34 సెక్షన్‌ల కింద ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఇందులో నేరం రుజువైతే మూడేళ్ల జైలు శిక్ష పడనుంది. కాగా మొదటి ఎఫ్ఐఆర్‌లో ఆరుగురు ఒలింపియన్ల ఆరోపణలను పేర్కొనగా, మైనర్ రెజ్లర్ తండ్రి చేసిన ఆరోపణల ఆధారంగా రెండో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఫోటో దిగుదామనే సాకుతో బ్రిజ్ తనను గట్టిగా పట్టుకున్నాడని మైనర్ తన ఫిర్యాదులో పేర్కొంది. ఆయన భుజాన్ని గట్టిగా నొక్కడంతో పాటు, ఉద్దేశపూర్వకంగా తనను అనుచితంగా తాకాడని ఆమె ఫిర్యాదు చేసింది. తన వెంటపడొద్దని బ్రిజ్ భూషణ్‌కు స్పష్టం చేసినట్లు ఆమె తెలిపింది. బ్రిజ్‌భూషణ్‌కు భయపడి గదుల్లోనుంచి ఎప్పుడు బయటకు వచ్చినా బృందాలుగానే వచ్చేవారమన్నారు. అయినా కూడా మమ్మల్ని వేరుగా తీసుకెళ్లి అసభ్యకరప్రశ్నలువేసేవారని ఒక బాధితురాలు తన ఫిర్యాదులో వెల్లడించింది. బ్రిజ్‌భూషణ్ ఒకరోజు నన్ను పిలిచి నా ఒంటిపై టీషర్ట్ లాగారని, శ్వాసప్రక్రియను గమనిస్తున్నానంటూ నాఛాతీ పొట్టను అభ్యంతరకరంగా తాకారని, ఒకసారి నాకు తెలియని ఒక పదార్థం తీసుకొచ్చి తినమని చెప్పారని, దానివల్ల ఫిట్‌గా ఉంటావని ప్రదర్శన బాగా చేయొచ్చని చెప్పేవారని మరొక రెజ్లర్ ఆరోపించింది. కోచ్‌లేని సమయంలో తమవద్దకు వచ్చి ఇదేతీరులో ఉండేవాడని వెల్లడించింది. విదేశాల్లో జరిగిన పోటీల్లో గాయపడ్డానని, అప్పుడు ఆయన నాదగ్గరకు వచ్చి తనతో వస్తే చికిత్సకయ్యే ఖర్చులన్నీ ఫెడరేషన్ భరించేలా చూస్తానని లొంగదీసుకునే ప్రయత్నంచేసారన్నారు. ఫోటో తీసుకుందాం అంటూ తనను బలవంతంగా దగ్గరకు తీసుకుని గట్టిగా కౌగలించుకున్నారని మరో రెజ్లర్ ఆరోపించింది. అలాగే రెజ్లింగ్ సమాఖ్య కార్యదర్శి వినోద్ తోమర్‌పైనా ఒక మహిళా రెజ్లర్ ఆరోపణలుచేసారు. ఢిల్లీలోని డబ్ల్యు ఎఫ్ఐ కార్యాలయానికి వెళితే తోమర్ తనతో అభ్యంతరకరంగా వ్యవహరించాడని, అందరినీ బయటకు పంపించి తనను బలవంతంగా ఆయనవైపు లాక్కున్నారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒకరోజు తాను రెస్టారెంట్‌లో డిన్నర్‌కి వెళుతుంటే నిందితుడు సింగ్ తన డిన్నర్ టేబుల్‌కి పిలిచాడని, నా అనుమతి లేకుండా నాఛాతిపై తన చేతిని ఉంచి గట్టిగా హగ్‌చేసుకున్నాడని,

అక్కడితో ఆగకుండా మళ్లీ తన చేతిని నా ఛాతిపైకి కదిలించాడని, ఛాతిపైనుంచి పొట్టవరకూ చేతిని మూడు నాలుగు సార్లు పదేపదే అసభ్యంగా తాకాడని మరో అథ్లెట్ తన ఫిర్యాదులో వెల్లడించింది. తనతో గడిపితే ఒక క్రీడాకారిణిగా అవసరమయ్యే సప్లిమెంట్ కొనుగోలుకు సాయం చేస్తానని ఆఫర్ చేసాడని, తన తల్లితండ్రులతో ఫోన్‌లో మాట్లాడుతుంటే తనను బలవంతంగా కౌగలించుకున్నాడని ఒక అథ్లెట్ ఆరోపించింది.



## బ్రిజ్ భూషణ్‌పై ఎఫ్ఐఆర్‌లోని వివరాలు బహిర్గతం!

## ఒక్కరోజులో కరోనా కేసులు 267, మృతులు ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,91,143

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 267 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,91,143కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,55,533మంది కోలుకోగా 3736మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,874చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,294కి చేరగా,80,20,519మంది వరకు కోలుకున్నారు.1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,255కి చేరింది.అందులో 68,32,657మంది కోలుకున్నారు.71,930మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,386కి చేరింది.అందులో 40,47,926మంది కోలుకున్నారు. 40,355మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,509కి చేరింది.అందులో 35,72,374మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో 68.97 కోట్లకు చేరిన వైరస్ బాధితులు


## 68.85 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జూన్ 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. విభిన్న రకాల వేరియంట్లతో ప్రజలు సతమతం అవుతున్నారు. ఇప్పటికీ రోగులు ఆసుపత్రుల్లోనే సతమతం అవుతున్నారంటే వైరస్ ఉధృతిని అద్దంపడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 68.97 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.85 లక్షలమందిచనిపోయారు. మరో 38,024 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 66.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మ ఒత్తం 24.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.61 లక్షలమందిచనిపోయారు. మరో 5731 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.35 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.33 లక్షలమందిచనిపోయారు. మరో 6199 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.67 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.76కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 20.12కోట్లకుపైగా నమోదుకాగ ఆమరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. మరో 15,334 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి. దక్షిణ అమెరికా దేశాల్లో 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,113 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,07,411 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా వైరస్ బాధితులుంటే వారిలో 2,58,777 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లవరకూ నమోదుకాగా మరో 4,79,515 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లోమొత్తం 1.44కోట్లకుపైగా కేసులునమోదుకాగా 28,276 మందిచనిపోయారు. రికవరీలు 1.42కోట్లకుపైగా నమోదుఅయ్యాయి. మరో 1,45,573 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

## బ్రిజ్‌భూషణ్ అయోధ్య ర్యాలీకి అనుమతి నిరాకరణ

**అయోధ్య, జూన్ 2:** బిజెపి ఎంపి, రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ నిర్వహించతలపెట్టిన ర్యాలీకి అధికారులు అనుమతినిరాకరించారు. అయోధ్యలో ఈనెల 5వ తేదీ ర్యాలీ నిర్వహించాలనినిర్ణయించారు. అయితే అయోధ్య సర్కిల్ అధికారి ఎస్‌పి గౌతమ్ మాట్లాడుతూ ఇతర కార్యక్రమాలు ఆరోజు బిజీగా ఉన్నందున బిజెపి కౌన్సిలర్ ఛమేలాదేవి ఇచ్చిన అర్జీని తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. జూన్5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం కూడా ఉందని ఆరోజు అనేక కార్యక్రమాలకు అనుమతించినందున బ్రిజ్‌భూషణ్‌సింగ్‌తరపున చేసిన దరఖాస్తును అనుమతించలేమని అన్నారు. అయితే బ్రిజ్‌భూషణ్‌మాత్రం కేసు దర్యాప్తులో ఉందని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలున్నందువల్ల ర్యాలీని రద్దుచేసుకుంటున్నట్లు తెలిపారు. సింగ్‌కనుక ర్యాలీ నిర్వహిస్తే అయోధ్య, కాశీ, మధురా ప్రాంతాలనుంచి సాధువులు కూడా కొందరు వేదికపైకి ఉంటారని అంచనావేసారు.

## దేశద్రోహ చట్టంపై లాకమిషన్ సిఫారసులు



**న్యూఢిల్లీ:జూన్2:** బ్రిటిష్ కాలం నాటి రాజద్రోహ చట్టంపై గత ఏడాది సుప్రీంకోర్టు స్టేవిధించిన సంగతి తెలిసిందే. పునఃసమీక్ష పూర్తయ్యేదాకా ఈచట్టం కిందకొత్తగా కేసులు నమోదు చేయవద్దని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు సూచించింది. ఈ క్రమంలో దేద్రోహ చట్టానికి సంబంధించి లాకమిషన్ కీలక సిఫారసులుచేసింది. భారతీయ శిక్షాస్మృతిలోని 124ఎ సెక్షన్‌ను సెక్షన్ 124ఎ పునరుద్ధరించాల్సిందేనని స్పష్టంచేసింది. కొన్ని సవరణలతో ఈ సెక్షన్‌పై మరింత స్పష్టతనివ్వాల్సి ఉందని వెల్లడించింది. ఈమేకు కేంద్రన్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్‌మేఘ్‌వాల్‌కు లా కమిషన్ ఛైర్మన్ జస్టిస్ రితురాజ్ అవస్థి కమిటీ నివేదిక అప్పగించింది. 124 సెక్షన్ దుర్వినియోగం కాకుండా అడ్డుకునేందుకు కొన్ని మార్గదర్శకాలను కేంద్రం రూపొందించాలని, అవసరాన్ని బట్టి సిఆర్‌పిసిలోని సెక్షన్ 154కు 1973నాటి సిఆర్‌పిసిలోని సెక్షన్ 196(3) నిబంధనను చేర్చాలని, దీనివలోల సెక్షన్ 124ఎకింద ఎఫ్ఐఆర్‌నమోదుచేసే సమయంలో జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని సూచించింది. సెక్షన్ దుర్వినియోగం అవుతుందనే కారణంతో మొత్తంగా దాన్ని రద్దుచేయాలనుకోడం సమంజసం కాదని, సెక్షన్ 124ఎకింద నమోదుచేసే అన్ని కేసులకు ఉపా(యుఎపిఎ), జాతీయ భద్రతా చట్టాలుసరిపోవని సూచించింది.



## ఎన్నికల్లో ఇచ్చిన ఐదు హామీల అమలుకు కేబినెట్ ఓకే!

### జూన్, జులై నెలలనుంచే హామీల అమలు: సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, జూన్ 2:** ఎన్నికల్లో ఇచ్చిన ఐదు హామీలను ఈనెలనుంచే అమలుచేసేందుకువీలుగా కర్ణాటక కేబినెట్ అమోదం తెలిపింది. ముఖ్యమంత్రి సిద్దరామయ్య అధ్యక్షతన జరిగిన కర్ణాటక కేబినెట్ సమావేశంలో ఎన్నికల హామీలను అమలుచేసేందుకు ఆమోదం లభించింది. వాటిలో మహిళలకు బస్సుల్లో ఉచితప్రయాణం అనేది నారీశక్తిపేరిట అమలవుతున్న ఈపథకం ఈనెల 11వ తేదీనుంచే అమలుచేసేందుకు నిర్ణయించింది. ఉచిత విద్యుత్‌పథకం గృహజ్యోతి ఏడాదిపాటు ఆ ఇంట్లో వినియోగం ఆధారంగా నిర్ణయిస్తారు. నెలకు సగటున వారి బిల్లును లెక్కించి పదిశాతం అదనంగా అందిస్తామని చెప్పారు. తుది సంఖ్య 200 యూనిట్లకు దాటకుండా ఉంటే ఎవ్వరూ బిల్లులు చెల్లించనవసరంలేదని, ఈ పథకం జులై 2నుంచి ప్రారంబిస్తామని అన్నారు. జులై వరకూ చెల్లించకుండా ఉన్నవారు మాత్రం వెంటనే బిల్లులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇక మహిళలకు ఆర్థికసాయం కింద గృహలక్ష్మిపేరిట ఇస్తునన నెలవారీ రెండువేల రూపాయలు ఆకుటుంబంలో పెద్దగా ఉన్న మహిలకు వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమచేస్తారు. అయితే వారి బ్యాంకుఖాతాలు ఆధార్‌తో లింక్ అయి ఉండాలి. ఆధార్‌లింకింగ్‌లో సాంకేతిక లోపాలవల్ల కాకుంటే ఈనెల 15నుంచి జులై 15వరకూ తనిఖీ ప్రక్రియ ఉంటుందని ఆగస్టు 15 నాటికి పూర్తిచేస్తారని, వెనువెంటనే చెల్లింపులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ స్కీం కేవలం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి, అంత్యోదయ కార్డుదారులకు అందుతుందని అన్నారు. ఇప్పటికే సామాజికభద్రత పింఛన్లు అందుకుంటున్నవారికి ఈ రెండువేలరూపాయలు కుటుంబ పెద్దకు వెళతాయని చెప్పారు. ఇక అన్నభాగ్య స్కీం కింద ప్రతి నిరుపేదకుటుంబానికి పదికిలోల బియ్యం అందుతాయని, గతంలో మేం ఏడు కిలోలు ఇచ్చామని, బిజెపి ప్రభుత్వంలో ఐదుకిలోలకు తగ్గించారని, ఇపుడు పదికిలోల బియ్యం కుటుంబ పెద్దపేరిట పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. ఈ స్కీం జులై ఒకటవ తేదీనుంచి ప్రారంభం అవుతుందన్నారు. ఉచితప్రయాణ హామీ కింద ముఖ్యమంత్రిమహిళలు ఉచిత బస్సుప్రయాణం వచ్చేనెల 11వ తేదీనుంచి అమలుచేస్తామని, అయితే కర్ణాటక రాష్ట్రం పరిధిలోమాత్రమే అనుమతులుంటాయని, అంతర్‌రాష్ట్ర సర్వీసుల్లో ఉండదని స్పష్టంచేసారు. ఎసి, లగ్జరీ బస్సుల్లో ఈ ఉచితం అమలుకాదని తెలిపారు. కర్ణాటక రవాణా సంస్థ 50శాతం సీట్లను పురుషులకోసం మరో 50శాతం మహిళలకు రిజర్వుచేస్తుందన్నారు. ఆరునెలలుగా నిరుద్యోగంతో బాదపడుతున్న యువకులకు డిగ్రీ ఉన్నవారు మూడువేల రూపాయలు రెండేళ్లపాటు అంటే 24నెలలపాటు అందుకుంటారని, యువనిధి గ్యారంటీకింద ఈస్కీం అమలుచేస్తామన్నారు. ట్రాన్స్‌జెండర్లకుసైతం ఈ పథకం అమలవుతుందన్నారు. ఇక డిప్లొమా హోల్డర్లకు ఈ స్కీం కింద నెలకు 1500 భృతి రెండేళ్లపాటు అందుతుందని, వారికి ఉపాధి లభించిన వెంటనే ఈస్కీం ఆటోమేటిక్‌గా రద్దవుతుందని ముఖ్యమంత్రి సిద్దరామయ్య తెలిపారు. ఎన్నికల్లో తాము ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు 50వేల కోట్లువ్యయం అవుతుందని, వాటిని ఉచితాల కిందపరిగణించరాదని, వారి సాధికారతకు ఉపకరణాలుగా పరిగణించాలని కాంగ్రెస్ సీనియర్లు పేర్కొంటున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి మహిళలే కీలకమని తెలుస్తోంది. గృహలక్ష్మి, ఉచిత ప్రయాణం, పదికిలోల బియ్యం వంటివి వారి మనసుల్లో నాటుకునిపోయాయి అందువల్లనే కాంగ్రెస్ ఓటు బ్యాంకు గణనీయంగా పెరిగింది.

# వ్యవసాయానికి ప్రతీకగా తెలంగాణ దేశానికే ఆదర్శం

## మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్




అమరవీరుల స్తూపానికి పూలమాలలువేసి నివాళులు అర్పిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**మెదక్ అర్బన్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఆచరిస్తున్నదే దేశం అనుస రిస్తుందని, వ్యవసాయానికి ప్రతీకగా తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుచిందని పాడి పరిశ్రమ, మత్స్య, సినిమాటోగ్రఫీ, పశు సవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీని వాస్‌యాదవ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కలెక్టరేటు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు చిన్నశంకరంపేట మండల కేంద్రంలో అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేయడమే లక్ష్యం అని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేస్తూ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందని చెప్పుకునే స్థాయికి రావడం గర్వ కారణమన్నారు. వ్యవసాయానికి ప్రతీకగా తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. నాడు కరవు కాటకాలతో అలమటించిన తెలంగాణ నేడు సస్యశ్యామలం అయిందన్నారు. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం గణణీయంగా పెరిగిందన్నారు. కాళేశ్వరం నీళ్లతో మెదక్ జిల్లా సస్యశ్యామం అవుతుందని, కేసీఆర్ ఆలోచనలోని రైతుబంధు పథకం దేశ వ్యాప్తంగా ప్రశంసలు పొందిందన్నారు. అనంతరం తెలంగాణ అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శి, అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీసు కార్యాలయంలో..

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పతాకావిష్కరణ సందర్భంగా మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలంగాణ తల్లి విగ్ర హానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగ ఫలితంగా ఏర్పాటైందని, ఎంతో మంది గొప్ప గొప్ప వ్యక్తులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేశారన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ పనితీరు కనబరిచిన తూప్రాన్ సీఐ శ్రీధర్, ఆర్ఐ అచ్యుతరావు తదితరులకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

### డిజిపి కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరించిన ఐజి కమలాసన్‌రెడ్డి

**హైదరాబాద్ :** రాష్ట్రావతర వేడుకలను పోలీసు శాఖలో ఘనంగా నిర్వహించారు. డిజిపి కార్యాలయం సహా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లు, ఎసిబి హెడ్ క్వార్టర్స్, టిఎస్ఎస్‌పి, ఎస్‌పిఎఫ్, విజిలెన్స్ విభాగాల్లో రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని అక్కడి అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన కార్య క్రమంలో పర్సనల్ ఐజి కమలాసన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు డిజిపి కార్యాలయంలోని సాయుధ బలగం నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐడి ఎస్‌పి నారాయణ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. కాగా హైదరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో జరిగిన రాష్ట్రావతరణ వేడుకల్లో పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమణా హన్నానూతన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భం గా పలువురు అధికారులు పాల్గొన్నారు.

సైబరాబాద్ కమిషనరేట్‌లో జరిగిన రాష్ట్రావతరణ వేడుకల్లో సైబర్ క్రైం డిసిపి రితిరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ కమిషనరేట్ అధికారులు పలువురు పాల్గొన్నారు. రాచకొండ పోలీసు కమిషన రేట్‌లో జరిగిన రాష్ట్రావతరణ వేడుకల్లో పరిపాలనా విభాగం డిసిపి నర్మద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు. కాగా ఎసిబి హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన రాష్ట్రావతరణ వేడుకల్లో ఎసిబి డిజి రవి గుప్తా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎసిబి అధికా రులు పలువురు పాల్గొన్నారు. దీంతోపాటు టిఎస్ఎస్‌పి, ఎస్‌పిఎఫ్, విజిలెన్స్ విభాగాల్లోనూ రాష్ట్రావతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.



తెలంగాణ అమరవీరుల కుటుంబసభ్యులను సన్మానిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షపాతి

## పాలన సౌలభ్యానికే కొత్త జిల్లాల ఏర్పాటు

## ఆవిర్భావ దినోత్సవాల్లో మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రావతరణ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఐడివోసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని గౌరవ వందనం స్వీకరించి, అమరవీరులకు నివాళులు అర్పించి, జాతీయ పతాక ఆవిష్కరణ గావించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, ఎస్పీ రక్షిత కె.మూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, ఎఎస్పీ షాకీర్ హుస్సేన్, ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్‌చైర్మన్ వాకిటి శ్రీధర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. తొమ్మిదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. పాలన సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన, కొత్త మండ లాలు, కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభతరం అవుతున్నట్లు మంత్రి వివరించారు. తెలంగాణ కోసం ఎంతోమంది త్యాగాలు చేశారని, ఉద్యమ అమరవీరులకు నివాళి అర్పిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి కృషితో అనతికాలంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపు దిద్దుకున్నదని, ప్రజాసంక్షేమం, అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న దని మంత్రి అన్నారు. జిల్లాలో దశాబ్ది ఉత్సవాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించి, విజయవంతం చేయాలని ఆయన సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పెట్టుబడి సాయంగా ఎకరాకు నాలుగువేల చొప్పున అందించడం జరుగుతున్నదని, జిల్లాలో మొత్తం ఒక లక్ష 64 వేల 479 మంది రైతుల వ్యక్తిగత ఖాతాలకు రూ.1,602 కోట్ల 2 లక్షలు జమ చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన 15 స్టాళ్ల ప్రదర్శనలను మంత్రి ప్రారంభించి, ప్రదర్శన వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యానికి రెండేళ్ల చిన్నారి బలి

## ఎల్‌బినగర్‌లో ఆకస్మాత్తుగా కారుడోర్ తెరవడంతో బైక్‌కు తగిలి ప్రమాదం



ధనలక్ష్మి (ఫైల్)

**హైదరాబాద్ (మన్సూరాబాద్), జూన్ 2 ప్రభాతవార్త:** ఒక డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తూ కారు ఆకస్మాత్తుగా ఆపి డోర్ తీసిన ఘటనలో తలుపు బైక్‌కు తగిలి ఒక చిన్నారి మృత్యువాతపడిన ఘటన ఎల్‌బినగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన హాబీబుద్దీన్, శశి రేఖకు ధనలక్ష్మి అనే రెండున్నరేళ్ల కూతురు ఉంది. కాగా శశిరేఖ వృత్తిరీత్యా బ్యూటీషయన్. ఫోన్ ద్వారా అపాయింట్‌మెంట్లు తీసుకుని వినియోగ దారుల ఇళ్లకు వెళ్లి బ్యూటీషియన్ సేవలు అందిస్తున్నది. గురువారం ఉదయం మన్సూ రాబాద్‌లోని భవానీనగర్‌కు చెందిన ఒకరి ఇంటికివెళ్లి తిరిగి భర్త హాబీ బుద్దీన్‌తో పాటు కూతురు ధనలక్ష్మిసహా బైక్‌పై మన్సూరాబాద్ నుండి ఎన్టీఆర్ నగర్‌కు బయలుదేరారు. ఈ మార్గమధ్యంలో ఎస్‌కే గార్డెన్ సమీపంలోని ఆర్‌కే కార్స్ షోరూం వద్దకు వస్తుండగా అక్కడ రోడ్‌పైనే మారుతీ కార్‌ను ఆపి డ్రైవర్ దుర్గాప్రసాద్ అకస్మాత్తుగా ముందు డోరు తెరవడంతో అప్పటికే ద్విచక్రవాహనం కారు సమీపంలోకి రావడంతో బైక్ వెనక కూర్చున్న శశిరేఖకు కారు డోర్ గట్టిగా తగలడంతో ఆమెతోపాటు పాప ధనలక్ష్మి రోడ్డుపై పడిపోయారు. వీరి వెనక నుండి వస్తున్న ఆటోను వీరు బలంగా తగలడంతో ఆ చిన్నారి తలకు తీవ్రగాయమై స్పృహ తప్పిపడిపోగా, తల్లి శశిరేఖ కూడ అస్మారక స్థితిలో ఉంది. స్థానికులు వారిని సమీపంలోని కామినేని ఆసుపత్రిలో చేర్పించారు. కాగా చికిత్స పొందుతూ పాప ధనలక్ష్మి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని బాధ్యుడైన డ్రైవర్ దుర్గాప్రసాద్‌ను అరెస్టుచేశారు. కారును సీజ్‌చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ధనలక్ష్మి మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించారు. కాగా మారుతీ సియాజ్ కారు బండ్లగూడకు చెందిన వినోద్‌కుమార్‌గా పోలీసులు గుర్తించారు.

# రంగారెడ్డి జిల్లాలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

## హాజరైన మంత్రి సబితాఇంద్రారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :** రంగారెడ్డిజిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. రంగారెడ్డిజిల్లా కలెక్టరేట్‌తో పాటు జిల్లాలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు ప్రజాప్రతినిధులు అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగన కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఎంతో మంది అమరుల త్యాగాల పలితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన పోరాట పటిమ ద్వార తెలంగాణ సాధించుకోవడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. గత 9 ఏళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక తదితర రంగాల్లో ఘనణీయమైన అభివృద్ధి సాధించి దేశానికే ఒక గర్వకారణంగా నిలిచిందని ఆమె అన్నారు. రంగారెడ్డి జిల్లా అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని, విద్య, వైద్య, వ్యవసాయ వివిధ రంగాలకు అధిక ప్రాధానత్య ఇస్తుందని ఆమె పేర్కొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అందిస్తు న్న సంక్షేమ పథకాల గురించి ఆమె వివరించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలను నృత్య ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితాఇంద్రారెడ్డిని మహేశ్వరం నియోజక వర్గం బీసీ సెల్ ఛైర్మన్ మల్లేష్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కంది రమేష్, బి.నర్సింహ్మాయాదవ్, సామేల్‌రాజ్, తదితరులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సరూర్‌నగర్ స్టేడియంలో అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హరీష్, జడ్పీ ఛైర్ పర్సన్ అనిత హరినాథ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు ప్రతీక్‌జైన్, తిరుపతిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వెంకటరమణరెడ్డి, అమరవీరుడు శ్రీకాంత్‌చారి తల్లి శంకరమ్మతో పాటు మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నేను ఏ పదవిలో ఉన్నా తెలంగాణ బిడ్డనే..

## అందరినీ కలపడానికే అలయ్ బలయ్ ఫౌండేషన్

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమం చాలా పవిత్రమైందని తాను ఏపదవిలో ఉన్నా తెలంగాణ బిడ్డనేనని ..కులమతాలకు అతీతంగా అందరినీ కలపాలనే ఉద్దేశ్యంతోనే అలయ్‌బలయ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. ఈమేరకు శుక్రవారం "అలయ్ బలయ్" ఫౌండేషన్ ఛైర్మన్ బండారు విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించిన ప్రముఖులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దీనికి దత్తాత్రేయతోపాటు మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యా సాగర్‌రావు, ప్రొఫెసర్ కోదండ రాం, ప్రజాగాయకుడు గద్దర్, మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవిలతోపాటు సమారు వందమంది ఉద్యమ ప్రముఖులు హాజరయ్యారు. ఈసందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ తానూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనానని ఉద్యమానికి ఎప్పుడూ వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. పార్టీలు వేరైనా అందరం కలిసి తెలంగాణ కోసం కొట్లాడామని.. తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు అండగా ఉంటూ చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సిహెచ్ విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మేము పాటలు పాడకపోయినా ,గజ్జకట్టి ఎగురకున్నా ఢిల్లీలో తెలంగాణ గొంతును వినిపించామన్నారు. రాజకీయ నాయకులవల్ల తెలంగాణ సాధ్యం కాలేదని ప్రజల గొంతుకలతోనే అది సాధ్యమైందన్నారు.



శుక్రవారం "అలయ్ బలయ్" కార్యక్రమంలో మాట్లాడుతున్న హర్యానా గవర్నర్ దత్తాత్రేయ. చిత్రంలో మాజీ గవర్నర్ సిహెచ్ విద్యా సాగర్‌రావు, ప్రొఫెసర్ కోదండ రాం, ప్రజాగాయకుడు గద్దర్ తదితరులు

తెలంగాణ వచ్చినా ఇప్పుడు ఎంతమంది సంతోషంగా ఉన్నారనే ఆలోచన వచ్చినప్పుడు చాలా బాధగా అనిపిస్తుందన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ మాట్లాడుతూ తెలం గాణ ఉద్యమం కోసం ప్రాణాలు చేసిన అమరవీరులకు జోహార్లు అర్పిస్తున్నాని ..తెలంగాణ రాష్ట్ర సాధనలో బిజెపి పార్టీ రోల్ ఏంటీ ? అనేది చరిత్రలో రికార్డు కావాలన్నారు. తాను అంబేద్కర్ సిద్దాంతాన్ని నమ్మే వాడినని ..కానీ ఈపహిల్వాన్ ( దత్తాత్రేయ ) నన్ను శాఖకు పట్టుకెళ్లేటోడు అన్నారు. తాను దత్తన్న అనుకోకుండా వాచ్‌పేయ్‌ని కలిస్తే మాపార్టీ నన్ను సస్పెండ్ చేసిందన్నారు. తెలంగాణ కోసం త్యాగం చేసినోళ్లందరూ మరోసారి కలవాలని గద్దర్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, గాదె ఇన్నయ్య, శ్యాంసుందర్‌గౌడ్, విఠల్, అలైబలై సృష్టికర్త పాశం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను ప్రభుత్వం విస్మరించింది

## తొలి, మలిదశ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి : ప్రొ. కోదండరాం

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమ కారులను తెలంగాణ ప్రభుత్వం విస్మరించిందని తొలి,మలి దశ ద్యుమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 1969 తెలంగాణ ఉద్యమకారుల సమితి అధ్యక్షులు మాచినేని కిషన్‌రావు ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి కోదండరామ్‌తోపాటు, కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు కోదండరెడ్డి, మాజీ ఎంఎల్‌సి కపిలవాయి దిలీప్‌కుమార్, దుశ్చర్ల సుదర్శన్‌రావు తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడిన వారందరూ నేడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. తెలంగాణ వ్యతిరేకులు, నాడు ఉద్యమాన్ని అణచివేయాల నుకున్న వారు ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగుతున్నారన్నారు. మళ్ళీ రెండోదశ ఉద్యమం చేయాల్సిన పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని నాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం చేస్తే ఇప్పుడు పాలకుల నుంచి విముక్తి కోసం పోరాటం చేయాల్సి ఉందన్నారు. కాంగ్రెస్‌నేత కోదండరెడ్డి మాట్లాడుతూ నాన్ ముల్కీ గోబ్యాక్‌అని విద్యార్థులే ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్యమాన్ని ప్రారంభించారని ఆతర్వాత వివిధ దవల్లో ఉద్యమం జరిగినా దాన్ని కెసిఆర్ హైజాక్ చేశారన్నారు. మాజీమంత్రి, సమితి అధ్యక్షులు మెచినేని కిషన్‌రావు మాట్లాడుతూ 1969 ఉద్యమకారుల సమితి బంగారు తెలంగాణ కోసం ఏర్పాటు చేసిందని అయితే తాము కోరుకున్న తెలంగాణ రాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 1969 ఉద్యమకారులు ఎన్ని వినతులు ఇచ్చినా స్పందన లేదని ఇప్పటివరకు ఎలాంటి చర్చ చేయలేదని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో ఇబిసి అధ్యక్షులు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమ ద్రోహులతో, ఆంధ్ర కాంట్రాక్టర్లతో సిఎం కెసిఆర్ ములాఖత్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యమ విలువలు, ఆకాంక్షలు మరిచి ఉద్యమ ద్రోహులతో, ఆంధ్రా కాంట్రాక్టర్లతో ములాఖత్ అయి పరిపాలన కొనసాగిస్తున్నారని తెలంగాణ జన సమితి అధ్యక్షుల ప్రొ.కోదండరాం అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలను పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గన్‌పార్కు వద్ద అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. అంనతరం కోదండరాం మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమ విలువలను, ఆకాంక్షలను మరిచిపోయిందన్నారు. ఉద్య ద్రోహులతో, ఆంధ్రా కాంట్రాక్టర్లతో ములాఖత్ అయి అధికార దుర్వినియోగం చేస్తున్నారన్నారు.

# ఆరిజన్ డెయిరీ నిర్వాహకురాలు ఆత్మహత్యాయత్నం

## బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్యపై ఆరోపణలతో సూసైడ్ నోట్

## ఢిల్లీలోని తెలంగాణ భవన్ పార్కింగ్ ప్లేస్‌లో సెజల్ అఘాయిత్యం

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** కొంతకాలంగా ఆరిజన్ డెయిరీ నిర్వా హకురాలు దుర్గం చిన్నయ్యపై పలుఆరోపణలు చేస్తున్నారు. లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, ఆరిజన్ డెయిరీకి సంబంధించిన డబ్బులు వాడుకొని మోసం చేశా డని, అక్రమ కేసులు బనాయించి మమ్మల్ని జైలుకి పంపించాడని తమ అను చరులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని, సెజల్ సూసైడ్ లేఖలో పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే.. దళితబంధు కార్యక్రమంలో భాగంగా రైతులకు గేదెలను ఇప్పించే క్రమంలో ఆరిజన్ డెయిరీతో ఒప్పందం కుదుర్చుకుని గేదెలు సరఫరా చేయించుకుని, యూనిట్ డబ్బులు అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని రైతుల దగ్గర డబ్బులు వసూలు చేసుకుని మమ్మల్ని మోసం చేశాడని ఎన్నిసార్లు అడిగినా బెదిరింపులకు పాల్పడ్డాడని, లైంగికంగా వేధించాడని సెజల్ ఆరోపించారు. మాకు ఎలాగైనా న్యాయం చేయాలని మంత్రి కెటిఆర్‌కి తెలియజేస్తామంటే టైం ఇవ్వలేదని, పోలీసులకు నా బాధలు చెప్పుకున్నా పట్టించుకోలేదని మాపైనే తప్పుడు కేసులు బనాయించారని లేఖలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే చిన్నయ్య వేధింపులు భరించలేక సూసైడ్ చేసుకుంటున్నానని, నా చావు తర్వాతనైన నాకు న్యాయం జరిగేలా చూడాలని ఆమె లేఖలో పేర్కొంది.

# ఓ మంచిరోజు చూసుకుని రిటైర్ అవుతా

## కమర్షియల్ రాజకీయాలకు సెట్ కాను: ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** రాజకీయాల నుంచి రిటైర్డ్ అవుదామని అనుకున్నట్లు కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. కమర్షియల్ రాజకీయాలకు తాను సెట్ కానని, ఏదో ఒక మంచి రోజు చూసుకుని రాజకీయాల నుంచి రిటైర్డ్ అవుదామని అనుకున్నట్లు తెలిపారు. లోకసభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి వస్తాయని అనుకుంటున్నానని అన్నారు. మోడి చరిష్మతో ఎన్నికలకు వెళ్దామని బిజెపి అనుకుంటుందని, రెండు ఎన్నికలు ఒకేసారి వస్తే కాంగ్రెస్‌కు లాభం అన్నారు. శరత్‌రెడ్డి అప్రువర్‌గా మారితే లిక్కర్ కేసు సీరియస్‌గా టర్న్ అవుతుందని, అది ఆప్‌కు చావు దెబ్బ అన్నారు. వైస్సాఆర్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లోకి వస్తుందో లేదో తనకు తెలియదని, కాంగ్రెస్ నుంచి ఎవరో పెద్ద వాళ్లు షర్మిలతో మాట్లాడినట్లు అనిపిస్తుందన్నారు. బిజెపి ఊపు తగ్గుతుందన్నారు. 2018 నుంచి రాజకీయాలు చాలా కమర్షియల్‌గా మారాయ న్నారు. ఈ కమర్షియల్ రాజకీయాల నుంచి తప్పుకుంటే గౌరవంగా ఉంటుందని, 30 సంవత్సరాలు అయ్యాయని, అక్టోబరులోనూ, నవంబరులోనూ రాజకీయాల నుంచి తప్పుకుంటే బాగుంటుందని అనుకున్నట్లు తెలిపారు.

# బంగారు తెలంగాణ చేయడమే కెసిఆర్ లక్ష్యం

## ● రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్



జాతీయ జెండాను అవిష్కరిస్తున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

**వికారాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అనంతరం జాతీయ జెండా ు ఆవిష్కరించి తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లడుతూ, సీఎం కేసీఆర్ నేతృత్వంలో సంక్షేమ పథకాలు అమలుపరిస్తూ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ఆచరిస్తుంది..దేశం అ ుసరిస్తుంది అని చెప్పుకొనే స్థాయికి పోవడం గర్వకారణమన్నారు. 70 ఏండ్ల లో జరగని అభివృద్ధి 9 ఏండ్ల లో జరిగిందని, దేశానికి మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామన్నారు. వ్యవసాయానికి ప్రతీకగా తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, కరువు కాటకాలతో అలమటించిన తెలంగాణ నేడు సస్యశ్యామలం అయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం 3 సంవత్సరాల వ్యవధిలో నిర్మించి దేశం గర్వించేలా ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ ఆలోచన తో రైతు బంధు పథకం ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు పొందిందని, రా ్న రోజుల్లో తెలంగాణ ు దేశంలోనే అగ్రగామిగా నిలిచేలా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. 20రోజుల పాటు నిర్వహించే దశాబ్ది వేడుకలకలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సబ్బండ వర్ణాల ప్రజలు ఓ పండుగలా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ సునీతా రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు సుభప్రదపటేల్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, వికారాబాద్ ఎంపీపీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అన్యాయం జరిగిందంటూ

# సెల్‌టవర్ ఎక్కిన యువకుడు



**గుమ్మడిదల, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు అంగ రంగ వైభవంగా జరుపుకుంటున్న తరుణంలో ఉద్యమంలో తెలంగాణ కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ పది సంవత్సరాలు అయినా సరైన న్యాయం జరగాలేదంటూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మమ్మల్ని గుర్తించలేదని అలాగే నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వలేని ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటని గుమ్మడిదల నివాసి అన్వర్ బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఎక్కి ఆందోళన చేశారు. స్థానిక నాయ కులు సంప్రదింపులు చేసిన న్యాయం జరిగే వరకు దిగనని మొండికేసి 5 గంటలుపాటు సెల్ టవర్‌పైనే ఉన్నాడు. అయితే స్థానిక జడ్పీటిసి కుమార్‌గౌడ్, జిల్లా నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సంప్రదింపులు జరిపి కల్పించుకొని క్రిందికి రావాల్సిన పథకాలను త్వరలో ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకెళ్లి మాట్లాడిస్తామని నచ్చజెప్పడంతో ఎట్టకేలకు కథ సుఖాంతమైంది. అనంతరం సెల్ టవర్ ఎక్కిన యువకుడిని వివరణ కోరగా తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు, రాస్తారోకోలు, సకల జనుల సమ్మె, పోలీసుల లాఠీల దెబ్బలు తిన్న బంగారు తెలంగాణ సాధించి యువకులకు న్యాయం జరుగుతుందని భావించినప్పటికీ అర్హులైన తమకు డబుల్‌బెడ్ ఇళ్లు ఇవ్వ లేదని, నిరుద్యోగులుగా ఉన్న మాకు ఎలాంటి ప్రభుత్వం నుండి ఫలితం దక్కలేదన్నారు. మాకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎక్కడ సరైన న్యాయం జరగలేదని అలాగే ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు అందలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలు..

# రేపు పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవం

## హైదరాబాద్ సహా అన్ని పోలీసు విభాగాల్లో ప్రత్యేక కార్యక్రమాలు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అట్టహాసంగా జరుగుతున్న దశాబ్ది దినోత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈ నెల నాలుగవ తేదీన రాష్ట్రంలోని అన్ని పోలీసు విభాగాల్లో సురక్ష దినోత్సవం పేరిట ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా హైదరాబాద్ నగర పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు పలు కార్యక్రమాలను నిర్వహించేందుకు ఉన్నతాధికారులు నిర్ణయించారు. పోలీసు గస్తీ వాహనాలు, బ్లూ కోల్ట్ వాహనాల ర్యాలీ, సచివాలయం వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం వద్ద టెక్నాలజి ఎగ్జిబిషన్, ట్యాంక్‌బండ్‌పై మహిళా భద్రత కార్నివాల్, ఫుట్ మార్చ్ టూ చార్మినార్ పేరిట ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మొదట ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంట ల వరకు సంజీవయ్య పార్క్ నుంచి చార్మినార్ వరకు పోలీసు గస్తీ వాహనాలు, బ్లూ కోల్ట్ వాహనాల ర్యాలీ నిర్వహిస్తారు. ఈ ర్యాలీ సంజీవయ్య పార్క్, బుద్ధ భవన్, అంబేద్కర్ విగ్రహం, లిబర్టి, బషీర్‌బాగ్, అబిడ్స్, మోజంజాహీ మార్కెట్, అఫ్జల్‌గంజ్, మదీనా, గుల్జార్‌హౌజ్ మీదుగా చార్మినార్ వరకు వుంటుంది.

ర్యాలీ సాగే మా ర్గాలలో కొద్దిసేపు ట్రాఫిక్‌ను ఆపుతారు. తిరుగు ప్రయాణంలో అదే మార్గంలో వెనక్కు వస్తుంది. ఈ సమయంలో కూడా ట్రాఫిక్‌ను కొద్దిసేపు ఆపుతారు. ఈ సందర్భం గా ట్యాంక్‌బండ్, బుద్ధభవన్ మార్గాలలో ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ట్రాఫిక్‌ను నిలిపివేస్తారు. ఇదే సమయంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పోలీసు విభాగం తరపున టెక్నాలజీ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తారు. పోలీసు శాఖ ఉపయోగిస్తున్న టెక్నాలజిని ఇందులో ప్రదర్శిస్తారు. కాగా దీని తరువాత ట్యాం క్‌బండ్‌పై మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటలకు కార్నివాల్ నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా ట్యాం క్‌బండ్‌పై ట్రాఫిక్‌ను నిలిపివేయడంతో పాటు ఆ మార్గంలో వెళ్లే వాహనాలను ఇతర మార్గాల గుండా మళ్లిస్తారు. కాగా దీని తరువాత రాత్రి పది గంటల నుంచి 11 గంటల వరకు మోజంజాహీ మార్కెట్ నుంచి చార్మినార్ వరకు అఫ్జల్‌గంజ్, మదీనా మీదుగా చార్మినార్ వరకు పోలీసుల ఆధర్యంలో ఫుట్ మార్చ్ పేరిట పాద యాత్ర కొనసాగుతోంది. సైబరాబాద్‌లో కేబుల్ బ్రిడ్జిపై రాత్రి ఏడున్నర గంటలకు డ్రోన్ షో నిర్వహిస్తుండగా రాచకొండ పరిధిలో మరో కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై

# విచారణ వాయిదా

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న వై.ఎస్ భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై సిబిఐ కోర్టులో విచారణ వాయిదా పడింది. దీనిపై శుక్రవారం నాడు విచారణ జరిగింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో గత ఏప్రిల్ నెల 16వ తేదీన భాస్కర్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి అతను చంచల్‌గూడ జైల్లో వుండడం తెలిసిందే. కాగా తనను సిబిఐ అన్యాయంగా అరెస్టు చేసిందని, వివేకా హత్య కేసు లో తన ప్రమేయం ఎంమాత్రం లేదని, తన ఆరోగ్యం కూడా బాగా లేనందున ఈ కేసులో తనకు వెంటనే బెయిల్ మంజూరు భాస్కర్ రెడ్డి సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

భాస్కర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సిబిఐ కోర్టులో శుక్రవారం ఉదయం విచారణ జరిగింది. ఇదే సమయంలో సిబిఐ దాఖలు చేసిన మరో పిటిషన్ లో వివేకా హత్య కేసులో ఆయనకు ప్రమేయం వుందని ఆరోపించింది. వివేకా హత్య కేసులో కుట్ర పన్నడం, సంఘటనా స్థలంలో సాక్ష్యాలను చెరిపి వేయడంలో భాస్కర్‌రెడ్డి కీలక పాత్ర వహించాడని సిబిఐ ఆరోపిస్తోంది.

ఇరువర్గాల వాదనలు విన్న తరువాత భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై తదుపరి విచారణను ఈ నెల ఐద వ తేదీకి వాయిదా వేస్తూ సిబిఐ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు వివేకా హత్య కేసులో నిందితులుగా వున్న ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్‌రెడ్డి, శివశంకర్ రెడ్డి శుక్రవారం సిబిఐ కోర్టు ఎదుట విచారణకు హాజరయ్యారు. ఇదే కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి మాత్రం హాజరు కాలేదు. దీనిపై విచారించిన సిబిఐ కోర్టు తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది.

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం..

# డిఇ రమేష్ కస్టడీ కోరుతూ సిట్ పిటిషన్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్‌లీక్ స్కాంలో కీలకపాత్ర వహించి నాలుగు రోజుల క్రితం అరెస్టయిన పెద్దపల్లి జిల్లా విద్యుత్ విభాగం ఇడి రమేష్‌ను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు శుక్రవారం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇడి రమేష్ 30 మంది వరకు అభ్యర్థులచేత ఎఇఇ, డిఎఒ పరీక్షలు రాయించాడని, వీరికి హైటెక్ పద్ధతిలో బ్లూటూత్ సహాయంతో కాపీయింగ్ చేయించాడని సిట్ తేల్చడం తెలిసిందే. లంగర్‌హౌజ్‌కు చెందిన ఓ ప్రైవేటు కాలేజి ప్రిన్సిపల్ సహాయంతో రమేష్ ఈ గోల్‌మాల్‌కు పాల్ప డినట్లు సిట్ అధికారులు తేల్చారు. ఈ కేసులో మొదట అరెస్టయిన సురేష్ అనే నిందితుడి వద్ద నుంచి డిఎఒ, ఏఈఈ ప్రశ్నా పత్రాలను ఖరీదు చేసిన రమేష్ ఆ తరువాత వీటిని తనకు నమ్మకంగా వున్న కొందరు అభ్యర్థులకు అమ్మి వారి వద్ద నుంచి కోటి రూపాయలకుపైగా వసూలు చేసినట్లు సిట్ విచారణలో తేలింది. ఈ కేసులో రమేష్ నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు అతన్ని పది రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు కోర్టును కోరారు. సిట్ అధికారుల పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు దీనిపై విచారణను వాయిదా వేసింది.

# తెలంగాణకు కేంద్రం నాలుగు లక్షల కోట్లు ఇచ్చింది

### అభివృద్ధిపై చర్చకు రమ్మంటే పారిపోతున్న కెసిఆర్

### బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించే పోరాటంలో భాగస్వాములు కండి

### తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధి కోసం గత తొమ్మిది సంవత్సరాలలో కేంద్రం నాలుగు లక్షల కోట్ల రూపాయలకుపైగా కేటాయించిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. నాలుగు కోట్ల మంది ప్రజల కోసం ఆ డబ్బులను కేటాయిస్తే నలుగురు దోచుకుంటున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణాకు కేంద్రం ఇచ్చిన నిధులతో పాటు చేసిన అభివృద్ధిపై చర్చకు రమ్మంటే రాకుండా కెసిఆర్ పారిపోతున్నాడని అన్నారు. బిజెపి దాటికి తట్టుకోలేక టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చుకుని దేశమ్మీద పడ్డారన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ సాధన కోసం బిజెపి చేసిన పోరాటాలను, అమరుల బలిదానాలను స్మరించుకున్నారు. పార్టీ కార్యవర్గ సభ్యులు నల్లు ఇంద్రసేనారెడ్డి, వివేక్, తమిళనాడు సహా ఇంచార్జ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, మాజీ మంత్రి మర్రిశశిధర్‌రెడ్డి, మాజీ ఎంపిలు బూరనర్సయ్యగౌడ్, రవీంద్రనాయక్, ఎస్సీ మార్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్, అధికార ప్రతినిధులు సిహెచ్ విఠల్, ఎన్‌వి సుభాష్, రాణిరుద్రమదేవి, సంగప్పలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మంది యవకులు ఆత్మబలిదానాలు చేసుకుంటుంటే మీరు ఆత్మహత్య చేసుకోవద్దు, తెలంగాణ కల సాకారం చేస్తామంటూ సుష్మస్వరాజ్ పార్లమెంటు వేదికగా చెప్పడమే కాకుండా తెలంగాణ బిల్లుకు మద్దతు ప్రకటించింది. పాతికేల్ల క్రితమే ఒక ఓటు రెండు రాష్ట్రాల పేరుతో కాకినాడ తీర్మానం చేసిన విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలి.

నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్షలతో ఏర్పడ్డ తెలంగాణను అభివృద్ధి చేసేందుకు నరేంద్రమోడి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. నరేంద్రమోడి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోంది. తెలంగాణలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతుంటుంటే కేంద్రం ఇచ్చిన నిధులతోనే అన్ని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ నలుగురి చేతిలో బందీ అయిందన్నారు. తెలంగాణ బంగారమైతే రైతుల ఆత్మహత్యల్లో ఎందుకు అగ్రస్థానంలో ఉంటుంది. ఉద్యోగాలు రాక నిరుద్యోగుల ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారని ప్రశ్నించారు. అన్ని శాఖల ఉద్యోగులు రోడ్డున పడ్డారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి అగ్రవర్ణాల పేదల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. అందుకే బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి పోరాటం చేస్తుందన్నారు. ఒక్కసారి ఉద్యమకారులంతా తెలంగాణ ఉద్యమాలను గుర్తుచేసుకోవాలని, మిలియన్‌మార్చ్, వంటావార్పు, సకల జనుల సమ్మె స్ఫూర్తితో పోరాడతాం అన్నారు. బిజెపితో కలిసి రావాలని కోరుతున్నా, బిఆర్ఎస్ పార్టీని అంతమొందించడమే లక్ష్యంగా బిజెపి చేసే పోరాటాలకు కలిసి రావాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నానన్నారు.

# జిహెచ్‌ఎంసి పరిధిలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత

### మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన మెరుగైన ప్రజా రవాణా కోసం, ఆదునిక రోడ్డు వ్యవస్థ, సంక్షేమం, సామాజిక, ఆర్థిక పరమైన అభివృద్ధికి నగర వాసులకు జిహెచ్‌ఎంసి తోడ్పాడును అందిస్తుందని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడులకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగరంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ లోకేష్‌కుమార్, ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి, అదనపు కమిషనర్ ప్రియాంక ఆలా, ఈఎన్‌సి జియాఉద్దిన్, సిఈ దేవానంద్, అదనపు కమిషనర్లు సరోజ, విజయలక్ష్మి, జయరాజ్ కెనడీ, యాదగిరిరావు, సిసిపి దేవేందర్‌రెడ్డి, అదనపు సిసిపి శ్రీనివాసరావు, ఎస్ఈ విద్యాసాగర్, వెంకటరమరణ, రవీందర్‌రావు, సీనియర్ అధికారులు కోటేశ్వరరావు, ఎంటమాలజిస్టు రాంబా బు, అబ్దుల్ వకీల్, డా.పద్మజ, శశికళ, సంధ్య, ఉమా ప్రకాష్, భాషా, సౌజన్య,లక్ష్మిలు పాల్గొన్నారు.

**జలమండలిలో..**

స్వరాష్ట్ర ఆకాంక్షను ముఖ్యమంత్రి కెసిఆర్ సాకారం చేశారని జలమండలి ఎండి దానకిషోర్ అన్నారు. జలమండలి కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ నగర ప్రజలకు వందేళ్లకు సరిపడ నీటి నిల్వకు భరోసా కల్పించారని, దీని కోసం భారీ రిజర్వాయర్లను నిర్మించారన్నారు. మరోవైపు రోజూ ఉత్పన్నమయ్యే మురుగునీటిని 100శాతం శుద్ధి చేయడానికి ఎస్‌టిపిలను నిర్మిస్తున్నారన్నారు. ఇదంతా సిఎం కెసిఆర్ విజయన్ వల్లే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఇడి సత్యనారాయణ, డైరక్టర్ అజ్మీరాకృష్ణ, శ్రీధర్‌బాబు, ప్రవీణ్‌కుమార్, వాసుదేవనాయుడు, స్వామి, రవికుమార్, యూనియన్ నేతలు రాంబాబు యాదవ్, అసోసియేట్ ప్రసిడెంట్ రాజిరెడ్డిలు పాల్గొన్నారు.

**హెచ్‌ఎండిఎలో..**

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలంమెంట్ అథారిటీ, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్‌లలో అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. హెచ్‌ఎండిఎ కార్యాలయంలో సెక్రటరీ చంద్రయ్య ఆవిష్కరించారు. నానక్‌రాం గూడాలో ఇంచార్జ్ ఎండి బిఎల్‌ఎన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డా.బి.ప్రభాకర్, శివశరణప్ప, కిషన్‌రావు, విజయలక్ష్మ, యశస్విసింగ్, పరంజ్యోతి, రాంకిషన్, మాజీద్ షరీఫ్‌లు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆకాంక్షలు నెరవేర్చకుండా దశాబ్ది ఉత్సవాలా?

### బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్




అమరవీరులకు నివాళులర్పించి ఉత్సవాలను వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శిస్తున్న ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తదితర బిఎస్పీ నాయకులు

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 2, ప్రభాతవార్త :** ఒకపక్క రైతుల ఆత్మహత్యలను నివారించకుండా, టీఎస్పీఎస్సీ పేపర్లు లీక్‌చేసి కోట్ల రూపాయలకు ఉద్యోగాలను అమ్ముకుంటూ 30లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టి, తెలంగాణ అమరవీరుల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ 105కోట్ల ప్రజాధనంతో మూడువారాలపాటు దశాబ్ది ఉత్సవాలా అంటూ బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, రాష్ట్ర శాసనసభ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి మీడియా సమావేశంలో ప్రసంగించారు. టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీలో సూత్రధారులు ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉన్నారని ఆరోపిస్తూ, పేపర్ల లీకేజీలో పాత్రధారులను అరెస్టు చేసిన ప్రభుత్వం సూత్రధారులను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో గద్దెనెక్కిన కెసిఆర్ లిఫ్ట్ ఇరిగేషన్, లిక్కర్ స్కామ్‌ల తెలంగాణగా మార్చారని, విద్య, వైద్యం పూర్తిగా నాశనంచేసి తెలంగాణను దోపిడీచేశారని దుయ్యబట్టారు. తెలంగాణలో వందలాదిమంది విద్యార్థుల ఆత్మబలిదానాలను చూడలేకనే బీఎస్పీ అధినేత్రి మాయావతి నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో 36మంది బిఎస్పీ ఎంపీలు పార్లమెంటులో తెలంగాణ బిల్లుకు మద్దతిచ్చారని ప్రవీణ్‌కుమార్ గుర్తుచేశారు. ఒకప్పుడు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ నేడు అప్పుల రాష్ట్రంగా మారిందని, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టులు కేవలం కల్వకుంట్ల కమిషన్లుగా అభివర్ణిస్తూ, కల్వకుంట్ల కుటుంబం చేతిలోనే తెలంగాణ బందీగా ఉందని, కొందరి తెలంగాణను అందరి తెలంగాణగా మార్చేంతవరకు బీఎస్పీ నితరం పోరాటం చేస్తుందని, కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రజలు నేటికీ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తపరుస్తూ అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ నేడు కేవలం భౌగోళిక తెలంగాణనేనని, సామాజిక తెలంగాణ సాధించేందుకు మరో పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు.

# విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి రూ 14 వేల కోట్లు

### ఎస్పీడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏర్పడిన తొమ్మిదేళ్లలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) పరిధిలో కరెంటు సరఫరా వ్యవస్థను మెరుగుపర్చేందుకు 14,063 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు ఆ సంస్థ సిఎండి జి రఘుమారెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రఘుమారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడే నాటికి కేవలం 5,661 మెగావాట్లుగా ఉన్న గరిష్ట విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం 15,497 మెగావాట్లకు పెరిగిందన్నారు. దక్షిణ పంపిణీ సంస్థ పరిధిలో 4,710 మెగావాట్లుగా ఉన్న గరిష్ట విద్యుత్ డిమాండ్ 9,360 మెగావాట్లకు చేరిందని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్‌లో సైతం 2014లో 2,261 మెగావాట్లుగా ఉన్న పీక్ డిమాండ్ 3,756 మెగావాట్లుకు, 49.56 మిలియన్ యూనిట్లుగా ఉన్న వినియోగం 79.33 మిలియన్ యూనిట్లకు చేరిందని వివరించారు. నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు, వినియోగదారులకు అవసరమైన విద్యుత్ కనెక్షన్ల మంజూరు, ఖచ్చిత బిల్లుల జారీ, నూతన లైన్ల ఏర్పాటు, పేరు మార్పిడి, ఇతర సేవలను నిర్ణీత కాలంలో పూర్తి చేసేందుకు గాను సంస్థ ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను ఉపయోగిస్తోందన్నారు. సంస్థ సేవలకు గుర్తింపుగా కేంద్ర ఇంధన మంత్రిత్వశాఖ 2021, 2022 లల్లో ఎ రేటింగ్ ఇచ్చిందని, భవిష్యత్‌లో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ సంస్థకు మంచి పేరు తీసుకురావాని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.



అటవీ శాఖ ప్రధాన కార్యాలయం అరణ్యభవన్‌లో నిర్వహించిన తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో మాట్లాడుతున్న అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్.ఎం.డోబ్రియాల్

# ముఖ్యమంత్రి దార్శనికతే హరితహారం విజయవంతానికి కారణం

### దశాబ్ది వేడుకల్లో అటవీ సంరక్షణ ప్రధాన అధికారి డోబ్రియాల్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తరువాత అభివృద్ధి, సంక్షేమంతో పాటు పచ్చదనం పెంపుకు, అడవుల రక్షణకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన ప్రాధాన్యత చరిత్రాత్మకం అని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్.ఎం.డోబ్రియాల్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా అటవీ శాఖ ప్రధాన కార్యాలయం అరణ్యభవన్‌లో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమక్షంలో ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పది సంవత్సరాలలో హరితహారం పాత్ర చిరస్మరణీయం అన్నారు. ఈఫలితాలను కొనసాగిస్తూ అత్యంత నివాస యోగ్యమైన రాష్ట్రంగా తెలంగాణాను నిలిపేందుకు ప్రతి అటవీ అధికారి, సిబ్బంది కృషి చేయాలన్నారు.

# మూడు కోట్ల మంది ఏకమై కొట్లాడితే తెలంగాణ వచ్చింది

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** నీళ్ల నిధులు, నియామకాల కోసం మూడు కోట్ల మంది ఏకమైన కొట్లాడితే తెలంగాణ వచ్చిందని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శుక్రవారం తెలంగాణ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను వైఎస్ షర్మిల ఆవిష్కరించారు. కార్యకర్తలకు డబల్ కా మీటాను పంచి పెట్టారు. స్వయంగా సకినాలు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలితం, సబ్బండ వర్గాల పోరాట ఫలితం తెలంగాణ అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలోనూ ఉద్యమ ఆకాంక్షలు, ఆశయాలు కనుమరుగు అవుతున్న వేళ అన్నారు. దొరల పాలన మళ్లీ వచ్చిన వేళ అన్నారు. ప్రతిపక్షాల అమ్ముడుపోయిన సమయంలో పుట్టిందే, వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధికార అన్నారు. మొక్కవోని దీక్షతో పోరాటం చేసిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అటకెక్కాయన్నారు. సర్కారు మారితే బతులకు మారుతాయన్నారు.

# సివిల్స్ కోచింగ్‌కై త్వరలో నోటిఫికేషన్

### ఎస్సీ స్టడీ సర్కిల్ డైరక్టర్ శ్రీధర్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** సివిల్స్ ప్రలిమినరీ, మెయిన్స కోచింగ్‌కై త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఎస్సీ స్టడీ సర్కిల్ డైరక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో ఈ కోచింగ్‌కై 100 మందిని రాత పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామన్నారు. ప్రలిమినరీ, మెయిన్స్ సబ్జెక్టులందు పేరెన్నికగన్న ఫ్యాకల్టీలచే కోచింగ్ ఇవ్వబడుతుందని చెప్పారు. ఆఫ్‌లైన్ కోచింగ్‌కు సాధ్యపడని సబ్జెక్టులకు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తామన్నారు. ఎంపికైన వారికి 10 నెలల పాటు శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. పుస్తకాల కొనుగోలుకు 10 వేల రూపాయలు, నెల నెలా పాకెటన మనీ, వైద్యం, మందులకు డబ్బులు చెల్లించబడతాయని పేర్కొన్నారు.



శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత, మంత్రి కెటిఆర్ తనయుడు హిమాన్షు

# ఎమ్మెల్సీ కవిత అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2:** తెలంగాణ ప్రజలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారంనాడు ఆమె తన ట్విట్టర్‌లో ఓ పోస్ట్ చేశారు. తన ట్విట్టర్ అకౌంట్‌లో ఆమె తెలంగాణ తల్లి విగ్రహాన్ని పోస్ట్ చేశారు. తెలంగాణ టర్న్స్ 10 అన్న హ్యాష్ ట్యాగ్ కూడా తన పోస్టులో పెట్టారు.

# సంక్షేమ విద్యార్థులకు రూ.1,000 కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణలోని సంక్షేమ విద్యార్థులకు సంబంధించి దాదాపు 1,000 కోట్ల రూపాయల మేర స్కాలర్‌షిప్‌ల బకాయిలు ఉన్నాయి. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ తదితర కళాశాలలో విద్యనభ్యసించే సాంఘిక, గిరిజన, వెనుకబడిన, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు దాదాపు మూడేళ్లుగా స్కాలర్‌షిప్ నిధులు మంజూరు కాకుండా పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో వాటి కోసం ఆయా కళాశాలలయాజమాన్యాలు విదార్థులపై వత్తిడి తెస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కోర్సులకు సంబంధించి సుమారు 19.25 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఇబిసి విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. దీంతో పాటు, నాన్ ప్రొఫెషనల్ కాలేజీలోలన చదువుకునే విద్యార్థులు దాదాపు మరో 12 లక్షల మంది ఉండగా, వీరిఇక సంబంధించి స్కాలర్‌షిప్‌ల కింద సుమారు 650 నుండి 750 కోట్ల రూపాయల వరకూ నిధులు పెండింగ్ ఉన్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి.

ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి..

# ఉదయం నిధులు విడుదల, సాయంత్రం వెనక్కి!

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాల అభివృద్ధికి నిధులు ఇచ్చినట్టే ఇచ్చి మళ్లీ వెనుక్కి తీసుకోవడం చర్చనీయాశంమైంది. తెలంగాణలో ఉర్దూ మీడియం పాఠశాలల్లో కనీస వసతులు లేక, ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పరిస్థితులను మెరుగుపరిచే ప్రయత్నంలో భాగంగా తెలంగాణ ఉర్దూ అకాడమీ 2023-24 విద్యా సంవత్సరానికి గాను ప్రతీ ఉర్దూ మీడియాం పాఠశాలకు 1.66 కోట్ల రూపాయల మొత్తాన్ని విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 333 ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో నీరు, మరుగుదొడ్ల సౌకర్యాలతో సహా మౌలిక వసతులు కల్పించేందుకు ఈ నిధులు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు ఉర్దూ అకాడమీ ప్రత్యేక ఉత్తర్వులు ఇటీవల జారీ చేసింది. అయితే ఉదయం 11.30 గంటలకు ఆర్టీజిఎస్ విధానంలో జిల్లా ట్రెజరీ ద్వారా ప్రధానోపాధ్యాయుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ఈ నిధులను సాయంత్రం 5 గంటల లోపు ఊహించని విధంగా రీకాల్ చేయడం వివాదాస్పదమైంది. నిధును ఇచ్చినట్టే ఇచ్చి తిరిగి వెనక్కి తీసుకోవడం ఏమిటనేది ప్రశ్నార్థకంగా తయారైంది.

# ఆవ గింజలను కల్తీ చేస్తున్న వ్యాపారికి కటకటాలు




టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన కల్తీ ఆవగింజల తయారీ వ్యాపారి

### గుజరాత్ నుంచి నాసిరకం తెప్పించి నలుపు రంగు డై వాడి కల్తీ సరుకు తయారీ!

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** ఇప్పటి వరకు కల్తీ విత్తనాల గురించి విన్నాం. వ్యవసాయంలో రైతులను నిండా ముంచుతున్న ఈ రకం విత్తనాలు ఇప్పటికీ మారె ్కట్‌లో అనేకచోట్ల నిత్యం పట్టుబడుతూనే వున్నాయి. అయితే దీనికి భిన్నంగా వంటింట్లో సాంబరు, రసం సహా ఇతర వంటకాల్లో తప్పనిసరిగా వాడే పోపులో కచ్చితం గా ఉపయోగించే ఆవగింజలను కల్తీ చేస్తున్న నేరగాడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కల్తీ ఆవగింజలను, వీటికోసం వాడుతున్న నలుపు రంగు హెయిర్ డై ప్యాకెట్లను, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియా కు వెల్లడించారు. బేగంబజార్‌కు చెందిన భగ్‌వాన్ లాల్ పాండే అనే వ్యక్తి అదే ప్రాంతంలో ఆవగింజలతో పాటు పలురకాల పప్పు దినుసులను అమ్ముతుండాడు.

అయి తే ఎనిమిది నెలలుగా ఇతను కల్తీ ఆవగింజలను మార్కెట్లో చలామణి చేయసాగాడు. ఇందుకోసం ఇతను గుజరాత్ సహా ఇంకొన్నిచోట్ల లభించే తక్కువ నాణ్యత కలిగిన ఆవగింజలు (గోధుమ రంగు కలిగినవి) కొనసాగాడు. అనంతరం వీటిని నగరంలోని జియాగూడలో గల తన గోదాంకు తరలించి అక్కడ వీటికి జుట్టు నల్లబడేందుకు వా డే నలుపు రంగు హెయిర్ డైతో పాటు ఇంకొన్ని రకాల రసాయనాలను కలిపి నల్లగా మారుస్తున్నాడు. దక్షిణాది రాష్ట్రాల్లో పోపు వేసేందుకు వాడే ఆవగింజలు నల్లగా వుండడం తెలిసిందే. గుజరాత్ సహా ఇంకొన్ని ప్రాంతాలలో తక్కువ ధరకు లభించే తక్కువ నాణ్యత కలిగిన గోధుమ రంగు కలిగిన ఆవగింజలను పాండే రసాయనాల మిశ్రమంతో నల్లగా మార్చి అసలైనవిగా తయారు చేయసాగాడు. అనంతరం వీటిని అసలైన ఆవగింజలుగా చెబుతూ మార్కెట్లో అమ్మసాగాడు. ఈ రకం ఆవ గింజలను వాడడం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. ఈ నకిలీ ఆవ గింజలను పాండే తనకు నమ్మకంగా వుండే జగదీష్ భాటిచ కన్హయ్యలా ల్ బాటి, రూప్‌చంద్ బాటి, రూపేష్ థాక్ అనే వ్యాపారులకు అమ్మేవాడు. కాగా పాండే గోల్‌మాల్ కార్యకలాపాలపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టా స్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృందం గురువారం రాత్రి బేగంబజార్‌లోని ఇతని దుకాణంపై దాడిచేసింది. ఈ సందర్భంగా 30 సంచుల్లో వు న్న నకిలీ ఆవగింజల (ఒక్కో సంచిలో 50 కిలోల ఆవగింజలు వున్నాయి)తో పాటు మరో 300 సంచుల్లో వున్న కల్తీకాని తక్కువ రకం ఆవగింజలు (ఒక్కో సంచిలో 30 కిలోల ఆవగింజలున్నాయి), నలుపు రంగు హెయిర్ డై ప్యాకెట్లు (ఒక్కోటి అరకిలో వుంది) కొన్ని యంత్రాలు లభ్యమయ్యాయి. పట్టుబడ్డ నిందితుడిని కల్తీ సరుకు ను, ఇతర వస్తువులను తదుపరి విచారణ నిమిత్తం షా..ఇనాయత్ గంజ్ పోలీసులకు అప్పగించారు.



## మరో రెండు వారాల్లో ప్రేక్షకుల ముందుకు..

ప్రభాస్, కృతిసనన్ ప్రధానతారాగణంగా 'ఆదిపురుష్' సినిమా కోసం దేశవ్యాప్తంగా సినిమా లవర్స్ వెయిట్ చేస్తున్నారు.,. ప్రభాస్ ఫ్యాన్స్ అందరూకూడ విడుదల తేదీకి రోజులు లెక్కపెడుతున్నారు.. జూన్ 16న విడుదల కానుంది.. ఈసినిమాకు ఇంకా రెండు వారాలు మాత్రమే ఉంది.. విడుదల తేదీ దగ్గర పడటంతో సినిమా దర్శక, నిర్మాతలు కొత్త పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు.. ఎంతో కోపంగా చేతిలోగద పట్టుకుని కన్పిస్తున్న హనుమంతుడి పోస్టర్‌ను విడుదల చేశారు.. చూడగానే ఒళ్లు గగుర్పొడిచే ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఓం రౌత్ దర్శకత్వం వహిస్తున్నారు.. టిసిరీస్, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తుండగా, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది. ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఈనెల 6న తిరుపతిలో భారీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి..

## హల్దీ వేడుకలో శర్వాన్ సందడి



యంగ్ హీరో శర్వానంద్ పెళ్లి పీటల మీదకు ఎక్కబోతున్నారు. ఆయన పెళ్లిసందడి స్టార్ట్ అయ్యింది కూడ. జూన్ 3వ తేదీ రాత్రి 11 గంటలకు ఆయన వివాహం జరగనుంది.. ఇప్పటికే వధూవరులతో సహా వారి బంధువులుఅంతా జైపూర్ చేరుకున్నారు. జైపూర్‌లోని రాయల్ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగుతుంది.. కాగా ఇవాళ ఉదయం హల్దీ వేడుక నిర్వహించారు. హల్దీ వేడుకకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.. శర్వానంద్ తెలుపు రంగు కుర్తా ధరించి ఉన్నారు. ఆయన ముఖం మొత్తం పసుపు పూసి ఉంది.. ఆయన బంధువులు, కజిన్స్ అందరూ కలిసి సందడి చేశారు.. ఆ తర్వాత ఒక్కొక్కరిగా అందరినీ స్విమ్మింగ్ ఫూల్‌లో తోసి కేరింతలు కొట్టారు. స్విమ్మింగ్ ఫూల్‌లో ఆయన్ని కజిన్స్ తోయటం విశేషం..అభిమానులు కామెంట్ల రూపంలో శర్వాకు శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు.

## బిఎన్‌కె ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం.1 ప్రారంభం

బిఎన్‌కె ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్స్ నెం1 చిత్రం తాజాగా ప్రముఖుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. మనోజ్ ఎల్లు మహంతి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈచిత్రంతో ప్రదీప్‌విరాజ్ హీరోగా పరిచయం అవుతున్నారు.. ఆయన సరసన దివ్య ఖుష్వా హీరోయిన్‌గా నటించనుంది.. లవ్ అండ్ క్రైమ్‌థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈచిత్రానిన బిఎన్‌కె




(బంగారు నవీన్‌కుమార్) భారీ బడ్జెట్‌తోనిర్మించనున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ చిత్రం పూజా కార్యక్రమాలల్లో తొలి సన్నివేశానికి ప్రముఖ నిర్మాత రాహుల్‌యాదవ్ నక్కా క్లాప్ ఇచ్చారు. సీనియర్ దర్శకుడు వి.సముద్ర కెమెరా స్విచ్చాన్ చేశారు.. బిజినెస్ మ్యాన్ రామ్ ఎర్రమ్ స్క్రిప్టును యూనిట్‌కు అందజేశారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్న ఈచిత్రం గురించి నిర్మాత బిఎన్‌కె మాట్లాడారు..దర్శకుడు మనోజ్ చెప్పిన మంచి కథతో ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.. ఆయన కథ చెప్పిన విధానం ఎంతగానో నచ్చిందన్నారు. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయన్నారు. మా బ్యానర్ నుంచి వస్తున్న తొలిచిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు మనోజ్ మాట్లాడుతూ, క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో ప్రతి సీన్ ఉత్కంఠను కల్గించేలా ఉంటుందన్నారు.. అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు ధన్యవాదాలు అన్నారు.

## విరాట్ కర్ణ హీరోగా 'పెదకాపు-1'



సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల, ద్వారకా క్రియేషన్స్‌పై బ్లాక్‌బస్టర్ అఖండ చిత్రాన్ని అందించిన నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డితో కలిసి విరాట్ కర్ణను హీరోగా పరిచయం చేస్తున్నారు.. ఈచిత్రానికి సంబంధించిన టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌ను కూడ నిర్మాతలు అనౌన్స్ చేశారు.. దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఈ సినిమా కోసం పవర్‌ఫుల్, మాస్ అప్పీలింగ్ టైటిల్ పెదకాపు-1ని లాక్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో విరాట్ కర్ణని ఇంటెన్స్, రగ్డ్‌గా ప్రెజెంట్ చేశారు. భారీ జనసమూహంలో విజయానికి గుర్తుగా అభివాదం చేస్తూ కన్పించారు కర్ణ... మంచి లుక్స్ ఉనన విరాట్ కర్ణ పర్ఫెక్ట్ మెటీరియల్ ఓ సామాన్యుడి సంతకం అనేది సినిమా ట్యాగ్‌లైన్‌గా పెట్టారు. ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది.. మిర్యాల సత్య నారాయణరెడ్డి సమర్పిస్తున్నారు.. ఈచిత్రానికి టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.. చోటాకెనాయుడు కెమెరామెన్‌గా పనిచేస్తున్నారు.. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ జరుపుకుంటోంది.



## సింప్లీ సూపర్బ్ అంటూ నెటిజన్ల కామెంట్లు



దక్షిణాదిన అందాల తారల్లో రకుల్‌ప్రీత్ సింగ్ ఒకరు.. ఈ మధ్యకాలంలో అమ్మడు ఫొటో షూట్స్‌తో ఎపుడూ బిజీగా కన్పింస్తోంది..తాజాగా ఈ భామషేర్ చేసిన అందాల ఫొటోలు, వీడియో తెగ వైరల్ అవుతున్నాయి.. అందాల ఆరబోత, స్కిన్‌షోక నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తు న్నారు.. కాగా రకుల్ స్టార్‌డమ్, క్రేజ్ కారణంగా ఈఫొటోలకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. రకుల్ సింప్లీ సూపర్బ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా త్వరలో అమ్మడు ఇతర భాషల్లో కూడ బిజీ కానుందనే టాక్ విన్పిస్తోంది.

## 4 దశాబ్దాల 'సాగర సంగమం'

### వెండితెరపై చెరగని కళాత్మక చిత్రం

కె. విశ్వనాథ్, ఏడద నాగేశ్వరరావు, కమల్‌హాసన్,ఇళయరాజాల కాంబినేషన్‌లో పూర్ణోదయా పతాకంపై నిర్మించిన ప్రతిష్టాత్మక, కళాత్మక చిత్రం 'సాగర సంగమం'.. ఈచిత్రం 1983 జూన్ 3న తెలుగులో సాగర సంగమం, తమిళంలో సలంగై ఒలి, మలయాళంలో సాగర సంగమనం పేర్లతో ఒకే రోజున విడుదల య్యాయి.. అంటే నేటికి సరిగ్గా 40 సంవత్సరాలు పూర్తయాయి.. అన్ని భాషల్లో అఖండ విజయం సాధించిందీ చిత్రం.. నేటిమేటి దర్శకులెం దరికో ఈచిత్రం ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ విషయాన్ని ఆయా డైరెక్టర్లు పలుమార్లు వ్యక్తం చేశారుకూడ... శంకరా భరణం అంతటి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన చిత్రం తర్వాత అదే కాంబినేషన్ అయిన కె.విశ్వనాథ్, ఏడిద





నాగేశ్వరరావు కలయి కలో వచిచన మరో సంచలన కళా ఖండమింది.. భారత చలనచిత్ర 100 సంవత్సరాలు సందర్భంగా సిఎన్ఎన్ ఐబిఎన్స్ లిస్ట్ ఆఫ్ ది 100 గ్రేటెస్ట్ ఇండియన్ ఫిల్మ్స్ ఆఫ్ ఆల్ టైమ్‌లో సాగర సంగమం 13వ స్థానం దకి క్కించు కుంది... అలాగే రష్యన్ భాషలోకి అనువదించి అక్కడి 400 థియేటర్లలో ఒకేసారి విడుదలై అక్కడి వారి అభిమానాన్ని అందు కున్న తొలి తెలుగు చిత్రంగా నిలిచింది.. ఈచిత్రం శతదినోత్సవం తోపాటు ఎన్నోకేంద్రాలో సిల్వర్ జూబ్లీ, గోల్డెన్ జూబ్లీ కూడ జరుపుకుం ది.. బెంగళూరులో 511 రోజులు ఒకే థియేటర్‌లో ప్రదర్శింపబడ్డ చిత్రంగా రికార్డుల కెక్కింది. ఈచిత్రం విడుదల య్యాక చాలా మంది శాస్త్రీయ సంగీతం పట్ల ఆసక్తి చూపారు. అంతేకాదు డ్యాన్స్ క్లాసులకు కూడ వెళ్లటం విశేషం.. కమల్‌హాసన్ తనకు నచ్చిన చిత్రాల్లో సాగరసంగమం పేరు ముందు వరుసలో ఉం టుందికూడ.. విశ్వనాథ్ దర్శక ప్రతిభ ప్రతిసన్ని వేశంలో కన్పి స్తుంది.. ఇక ఇళయరాజా సంగీతం ఈచిత్రానికి హైలెట్‌గా నిలిచింది. ఈ చిత్రంలోని పాటలు ఇప్పటికీ సంగీత ప్రియులను అలరిస్తూనే ఉంటాయి.. బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కూడ చాలా వైవి ధ్యంగా



కుదిరింది.. అప్పటికే ఎన్నో తమిళ చిత్రాలకు సూపర్‌హిట్ మ్యూజిక్‌ను అందించిన ఇళయరాజాకు తొలిసారి ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ బహుమతి ఇచ్చిన చిత్రమిది.. అలాగే ఎస్పీ బాలసు బ్రహ్మణ్యంకు ఉత్తమ గాయకుడిగా జాతీయ అవార్డు, జంధ్యాల మాటలు, వేటూరి పాలటు, నివాస్ ఫొటోగ్రఫీ, తోట తరణి కళా దర్శకత్వం ఇంకా ఎందరో ప్రతిభావంతుల కలయికే ఈచిత్రాన్ని ఆల్‌టైమ్ క్లాసిక్‌గా రూపుదిద్దింది.. ఈచిత్రం శతదినోత్సవానికి హిందీ అగ్రనటులు రాజ్‌కపూర్, సునీల్‌దత్, రాజేంద్రకుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. ఈచిత్రంలో గురించి ఎంతో గొప్పగా విశ్లేషించారు.. కమల్‌హాసన్ నూతిమీద డ్యాన్స్ చేసి 'తకిట తదిమి' పాట జయప్రదతో కలిసి చేసిన 'నాద వినోదము' క్లైమాక్స్ లో వచ్చే వేదం అణువణువున..పాటల్లో కమలహాసన్ చేసిన క్లాసికల్ డ్యాన్సులు ఇప్పటికీ మనకి ఓ కొత్త అనుభతినిస్తాయి.. అలాగే మౌనమేనలోయి... పాటలో జయప్రద చూపిన హావభావాలు, శరత్‌బాబు, ఎస్పీ శైలజ నటన, ఈచిత్రానికి ప్రత్యేకతగా నిలిచాయి.. సిరిసిరి మువ్వ, శంకరా భరణం తర్వాత ఏడిద నాగేశ్వరరావు నిర్మించిన మరో కళాత్మక దృశ్యకావ్యమిది.. కళకు అంతం లేదు అనే భావన కల్గేందుకే ఈచిత్రం చివరల్లో 'నో ఎండ్ ఫర్ ఎనీ ఆర్ట్ ' అని చెప్పటం కూడ జరిగిందనే విషయం తెలిసిందే.



## జిమ్‌లో సామ్ కసరత్తు...

టాలీవుడ్ స్టార్ భామ సమంత రూత్‌ప్రభు.. తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టి దాదాపు దశాబ్ద కాలం పూర్తయింది.. ఇప్పటికీ వరుస ఆఫర్లతో దూసుకుపోతోంది. తాజాగా ఆమె యశోధ చిత్రంతో ప్రేక్షకులముందుకు వచ్చింది.. ఇదిలా ఉంటే, ఆందం విషయంలో ఈ భామ చాలా జాగ్రత్త లు తీసుకుంటున్నా, ఫిట్నెస్ విష యంలో మరింత శ్రద్ధ చూపుతోందని తెలుస్తోంది.. షూటింగ్‌లతో ఎంత బిజీగా ఉన్నా వ్యాయామాన్ని మాత్రం ఏ రోజుకూడ పక్కన పెట్టలేదట.. జిమ్‌లోకసరత్తులు చేయకుండా అస్సలు ఉండే ప్రసక్తే లేదని తెలుస్తోంది. నిత్యం ఆమె వ్యాయా మానికి సంబంధించి ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో అభిమానులకు షేర్ చేస్తుందనే సంగతి తెలిసిందే. కఠినమైన వ్యాయా మాలు చేస్తూ వస్తోంది. తాజాగా ఇందుకు సంబంధించిన ఫొటో ఒక వైరల్‌గా మారింది.. ఆ ఫొటోలో సమంత మరింతగా కండలు పెంచేసిందని తెలుస్తోంది. జిమ్ ట్రైనర్‌తో పాటు ఆమె ఈ ఫొటోకు ఫోజు ఇచ్చింది. ఆమె కండలు మెలితిప్పి ఫొటోకు ఫోజు ఇచ్చినా సామ్ నవ్వుతూ చాలా క్యూట్‌గా కన్పిస్తోంది.. ఈ ఫొటో అభిమానులను విశేషంగా ఆకట్టుకుం టోంది.. కెరీర్ పరంగా చూస్తే సమంత ప్రస్తుతం ఖుషీ మూవీలోపాల్గొంటూ ఉంది. దీనికి సంబంధించి షెడ్యూల్ టర్కీలో జరుగుతోంది.. అక్కడ షూటింగ్ గ్యాప్‌లో విజయ్‌తోకలిసి లంచ్‌కి వెళ్లిన ఫొటోని కూడ ఆమె షేర్ చేసింది. మరోవైపు సిటాడిల్ ఇండియన్ వర్షెన్ వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.

## సిద్ధార్థ్ 'టక్కర్' నుంచి మరో పాట

తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో 'టక్కర్' అనే మూవీతో సరికొత్తగా అలరించనున్నారు. ఈచిత్రానికి కార్తీక్ జి. క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తోకలిసి టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఈసినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది. 2023 జూన్ 9న ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో భారీస్థాయిలో విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన టక్కర్ మూవీ టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సరికొత్త మేకోవర్‌తో సిద్ధార్థ్ అలరించారు.. ఈ




చిత్రంతో సిద్ధార్థ్ మరో విజయం అందుకోవటం ఖాయమనే అంచనలున్నాయి.. తాజాగా రెయిన్‌బో.. అనే నాలుగో పాటను మేకర్స్ విడుదల చేశారు.. ఈచిత్రానికి నివాస్ కె.ప్రసన్న సంగీతం అందిస్తున్నారు.. కృష్ణకాంత్ అన్ని పాటలకు సాహిత్యం అందించారు.. కాగా రెయిన్‌బో సాంగ్ కూడ ఫుల్ వీడియోను విడుదల చేశారు. హీరోహీరోయిన్లు కారులో వెళ్తూ, దారిలో కలిసిన వారితో సరదాగా గడుపుతున్నట్టుగా పాట చిత్రీకరణ సాగింది. నివాస్‌కె. ప్రసన్న మరోసారి తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేశారు.. సంగీతానికి తగ్గట్టుగా సిద్ధార్థ్ తన ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో ఆకట్టుకున్నాయి.. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకుని ఘనవిజయం సాధిస్తుందని మేకర్స్ ఎంతో నమ్మకంగా ఉన్నారు. అభిమన్యు సింగ్, యోగిబాబు, మునీశ్‌కాంత్, ఆర్జే విఘ్నేశ్ కాంత్ తదితరులు నటిస్తున్నారు.

## ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ 'వెడ్డింగ్ డైరీస్'

కామెడీ ఓరియెంటెడ్ లవ్‌స్టోరీస్ ఎపుడూ కూడ ప్రేక్షకాదరణ పొందుతుంటాయి. ఇలాంటి కథా నేపథ్యం ఉన్న సినిమాలకు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంటుంది. వినోదంతో ప్రేమ కథను మిళితం చేస్తూ వచ్చిన ఎన్నో సినిమాలు సూపర్‌హిట్‌గా నిలిచాయి.. ఇపుడు అదేబాటలో వెడ్డింగ్ డైరీస్ మరోపూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది.. ఈచిత్రంలో సుందరి ఫేమ్ అర్జున్ అంబటి, బుజ్జి ఇలా రా ఫేమ్ చాందిని తమిళరసన్ జంటగా నటిస్తున్నారు.. రీసెట్ అండ రీస్టార్ట్ అనే డిఫరెంట్ ట్యాగ్‌లైన్‌తో ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.. పెళ్లి తర్వాత ప్రేమ తగ్గిపోతుందా? అనే కాన్సెప్ట్ ఆధారంగా ఈ బ్యూటిఫుల్ సినిమాను తెరకెక్కిస్తు న్నారు. ఓవైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు సినిమాప్రమోషన్స్ షురూ చేసిన యూనిట్ తాజాగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది.. ఈ పోస్టర్‌ను చూస్తుంటే ప్రేమించుకుని ఒక్కటైన జంట మధ్య భావోద్వేగాలను చూపించే సినిమా ఇది అని తెలుస్తోంది. భార్యభర్తలైన ప్రశాంత్, శృతి మధ్య లవ్, రిలేషన్‌షిప్‌లో అప్ అండ్ డౌన్స్.. చివరకు గొడవలతో వారు విడిపోవాలని నిర్ణయించుకోవటం లాంటి కథలో ట్విస్టులతో ఈసినిమాను రూపొందిస్తున్నారు. విడిపోవాలనుకున్న ఈ జంట తిరిగి తమప్రేమను బలపర్చుకుని వైవాహిక బంధాన్ని ఎలా కొనసాగించారు? ఆభార్యా భర్తల సంఘర్షణల నడుమ ఏం జరిగింది? అనేది ఈసినిమాలో మెయిన్ పాయింట్‌గా ఉంటుంది. ఎంవిఆర్ స్టూడియోస్ పతాకంపై వెంకటరమణ మిద్దె స్వయంగా నిర్మిస్తూ ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం కాబోతు న్నారు. డాక్టర్ మిద్దె విజయవాణి సమర్పిస్తున్నారు. ఈచిత్రంలో చమ్మక్ చంద్ర, జయ లలిత, మేక రామకృష్ణ, రవితేజ పైల తదితరులు నటిస్తున్నారు.. మదీన్ ఎస్కె సంగీతం అందిస్తు న్నారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



## యాక్షన్ థ్రిల్లర్ అడ్వెంచర్ 'ఇండియానా జోన్స్'



భారతదేశం అంతటా ఉన్న సినీ అభిమానులకు ఇది చాలా సంతోషకరమైన వార్త.. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ అడ్వంచర్ ఇండియానా జోన్స్ అండ్ ది డయల్ ఆఫ్ డెస్టినీ' యుఎస్ మార్కెట్ కంటే ఒక రోజు ముందు భారత సినిమా థియేటర్లలో విడుదల కానుంది.. హారిసన్ ఫోర్డ్ లెజండరీ హీరో ఆర్కియాలజిస్ట్‌గా పెద్ద గ్లోబ్, ట్రోటింగ్, రిప్, రోగింగ్ సినిమాటిక్ అడ్వెంచర్‌కు తిరిగి రావటంతో భారతీయ అభిమానులుపెద్ద స్క్రీన్‌పై జీవితకాలపు థ్రిల్‌ను అనుభవించే మొదటి వ్యక్తుల్లో మీరు ఒకరవుతారని మేకర్స్ పేర్కొన్నారు. హారిసన్ ఫోర్డ్‌తోపాటు ఫోబ్, వాలర్-బ్రిడ్జ్, అంటోనియో హాండెరాస్, జాన్ రైస్, డేవిస్, టోబిజోన్స్, బోయ్డ్ హోల్‌బ్రూక్ , మాడ్స్ మిక్కెల్ సీన్ నటించారు.. జేమ్స్ మ్యాంగోల్డ్ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని కాథ్లిన్ కెన్నెడీ, ఫ్రాంక్ మార్షల్, సైమన్ ఇమాన్యుయేల్ నిర్మించారు.. ఇండియానా జోన్స్ అండ్ ది డయల్ ఆఫ్ డెస్టినీ జూన్29న థియేటర్లలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో విడుదల కానుంది.

## తెలంగాణకు ప్రధాని మోడీ, రాష్ట్రపతి ముర్ము శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2:** దేశంలో 29వ రాష్ట్రం తెలంగాణ ఆవిర్భవించి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకుని శుక్రవారం 10వ సంవత్సరంలోకి అడుగు పెట్టింది. ఈ పదేళ్లలో రాష్ట్రం సాధించిన విజయాలను, సాంస్కృతిక వారసత్వాన్ని అభినందిస్తూ రాష్ట్రపతి,ప్రధాని వంటి ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ తెలుగులో ట్వీట్ చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అద్భుతమైన ఈ రాష్ట్ర ప్రజలకు నా శుభాకాంక్షలు, ఈ రాష్ట్ర ప్రజల నైపుణ్యాలు, సంస్కృతీ వైభవం ఎంతో గుర్తింపు పొందాయి. తెలంగాణ శ్రేయస్సు,సౌభాగ్యం కోసం నేను ప్రార్థిస్తున్నాను' అని తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా తెలంగాణ ప్రజలకు తెలుగులోనే అభినందనలు తెలియజేశారు.' రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం గొప్ప సాంస్కృతిక వారసత్వం,ప్రతిభావంతులైన వ్యక్తులకు కలిగి ఉంది. అడవులు,వన్యప్రాణులతో సమృద్ధిగా ఉంది. ఈ రాష్ట్రం ఆవిష్కరణల కేంద్రంగా ఎదుగుతోంది. తెలంగాణ అభివృద్ధి,శ్రేయస్సు ఇలాగే కొనసాగాలని ఆశిస్తున్నాను' అని పేర్కొన్నారు.

**పేదరికం లేని తెలంగాణ ఆవిష్కృతం కావాలి: పవన్ కళ్యాణ్**

ఎంతో మంది పోరాట యోధుల ప్రాణ త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్ర అవిర్భావమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అలాంటి త్యాగధనులందరికీ నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. పేదరికం లేని తెలంగాణ ఆవిష్కృతం కావాలని, రైతులు, కార్మికులతో పాటు ఈ నేలపై జీవిస్తున్న ప్రతి ఒక్కరూ ఆనందమయమైన జీవితం సాగించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## టిటిడిపి మహిళా రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గం నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2:** తెలంగాణ తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆ విభాగం అధ్యక్షురాలు భవనం షకీలారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రకటించారు. ఈ మేరకు 36 మందితో కూడిన రాష్ట్ర మహిళా కమిటీ కార్యవర్గం ఉత్తర్వులను జారీ చేశారు.

## ప్రభుత్వానికి కిక్ ఎక్కిస్తున్న మద్యం అమ్మకాలు

### మే నెలలో రూ.3,285 కోట్ల అమ్మకాలు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణలో మద్యం అమ్మకాలు రాష్ట్ర సర్కార్‌కు కిక్ ఇస్తున్నాయి. మే నెలలో రాష్ట్రంలో లిక్కర్ విక్రయాలు భారీగా జరిగాయి. మే నెలలో మొత్తం 3,285 కోట్ల రూపాయల మేర మద్యం అమ్మకాలు జరిగాయి. మే నెలాఖరున ఒక్క రోజులోనే రాష్ట్రం మొత్తం 300 కోట్ల రూపాయల మేర విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. మే నెలలో ఎండలు విపరీతంగా ఉండటం, పెళ్లిళ్లు సైతం పెదన సంఖ్యలో జరగడంతో మద్యం విక్రయాలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఒక్క బీర్లు అత్యధికంగా 64 లక్షల 48 వేల 469 కేసులు అమ్ముడయ్యాయి. గత నెల 31వ తేదీ బుధవారం ఒకే రోజున 2 లక్షల 55 వేల 526 బీర్లు అమ్మకాలు జరిగినట్లు తెలిపారు. మొత్తంగా బుధవారం నాడు 3 లక్షల 31 వేల 961 మద్యం బాటిళ్ల విక్రయాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## ఎన్నికల అధికారులకు సొంత జిల్లాల్లో విధుల నిర్వహణపై నిషేధం

### తెలంగాణ సహా ఎన్నికలు జరిగే 5 రాష్ట్రాల సిఇఓలకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2:** మరో ఐదు,ఆరు నెలల్లో ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ,మధ్యప్రదేశ్, రాజస్తాన్,చత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల సమయం సమీపించింది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో బదిలీలు,పోస్టింగ్‌లపై జూలై 31వ తేదీ లోపు నివేదిక ఇవ్వాలని సీఈవోలకు కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఎన్నికల అధికారులు సొంత జిల్లాల్లో విధులు నిర్వర్తించరాదని,ప్రస్తుతం ఉన్న పోస్టుల్లో మూడేళ్లకు మించి ఉండరాదని తాజా నిబంధనలు తీసుకువచ్చింది. క్రిమినల్ కేసులు లేవని అధికారుల నుంచి డిక్లరేషన్ తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అభ్యర్థుల్లో తమ బంధువులు లేరని కూడా అధికారుల నుంచి డిక్లరేషన్ తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది.

## ఆర్టీసీలో దశాబ్ది ఉత్సవాలు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ఆర్టీసీ)లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరిగాయి. శుక్రవారం ఈ ఉత్సవాల్లో పాల్గొన్నా సంస్థ ఎండి సజ్జనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర కీలకమన్నారు. తమ జీవితాలు, ఉద్యోగాలను సైతం లెక్క లేయకుండా రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన ఉద్యోగుల పాత్ర చరిత్రలో నిలిచిపోయిందని చెప్పారు. ఈ ఉద్యమ స్ఫూర్తితో గత 9 ఏళ్లలో సంస్థ పలు కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ప్రజల ప్రోత్సాహం, ఆదరాభిమానాలతో పాటు, ప్రభుత్వ సహకారంతో మెరుగైన, నాణ్యమైన సేవలను అందిస్తూ ముందుకు వెళుతున్నట్లు వెల్లడించారు. భవిష్యత్‌లోనూ మరెన్నో కార్యక్రమాలను ప్రయాణీకులకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

## మరో మూడేళ్లలో దేశం నుండి బొగ్గు ఎగుమతి

### 2023-24లో 1 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** ప్రస్తుతం ఉన్న, కొత్తగా రానున్న బొగ్గు క్షేత్రాల నేపథ్యంలో బొగ్గు కొరతను అధికమించి మరో మూడేళ్లలో ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకునే దిశగా కేంద్రం ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 1 బిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని లక్ష్యాంగా నిర్ణయించింది. తీర పాత్ర అనుసంధానంతో బంగ్లాదేశ్, శ్రీలంక వంటి పొరుగు దేశాలకు మిగులు బొగ్గునుసరఫరా చేయడానికి అన్వేషిస్తున్నట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమృత లాల్ మీనా తెలిపారు. ప్రపంచంలోని రెండవ అతి పెద్ద బొగ్గు ఉత్పత్తిదారు, ఇంధనం నికర దిగుమతిదారు అయిన భారత్ నుండి 2026 సంవత్సరం నాటికి ఎగుమతులను ప్రారంభిస్తుందని అంచనా వేయడం జరిగిందన్నారు.

## ఆశ్చర్య పరుస్తాయ్..

≫ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని నేను విశ్వసిస్తున్నా. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించి బిజెపిని గద్దె దించింది. త్వరలో జరగబోయే మూడు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను కూడా చూడండి. వచ్చే యేడాది జరిగే సార్వత్రిక ఎన్నికలు ఎలా ఉండబోతున్నాయనే దానిపై ఈ రాష్ట్రాల ఫలితాలు స్పష్టమైన సంకేతాలిస్తాయి. ఇప్పుడు భారత్‌లో ప్రతిపక్షాలు మరింత ఐక్యంగా ఉన్నాయి. విపక్ష పార్టీలతో కాంగ్రెస్ విస్తృతంగా సమావేశాలు జరుపుతోంది. విపక్షాల ఐక్యత సరైన మార్గంలో వెళ్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు కచ్చితంగా ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తాయి అని రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న పాపులారిటీ గురించి ప్రశ్నించగా, దేశంలోని అన్ని సంస్థలపై ప్రభుత్వం నియంత్రణ ఉంది. పత్రికారంగంపైనా వారు పట్టుబిగించారు. అయితే ఆ వార్తలను నేను ఎప్పటికీ నమ్మబోను అని రాహుల్ సమాధానమిచ్చారు. ఇక ఈ సందర్భంగా మీడియా స్వేచ్ఛ గురించి స్పందిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు మీడియా స్వేచ్ఛ అత్యంత కీలకమైనది. విమర్శలను హుందాగా స్వీకరించాలి. కానీ భారత్‌లో ఈ స్వేచ్ఛను బలహీనపరుస్తున్నారు. మీడియాపై నిర్బంధం ఉంది అని బిజెపి ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు చేశారు. అయితే రాహుల్ వ్యాఖ్యలను బిజెపి నేతలు ఖండిస్తున్నారు. కాంగ్రెస్ నేత విదేశీ గడ్డపై భారత ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

# రాజ్‌భవన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### తెలుగులోనే పూర్తి ప్రసంగం, కళాకారులతో గవర్నర్ తమిళిసై స్టెప్పులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2:** రాజ్‌భవన్‌లో శుక్రవారంనాడు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు, ప్రముఖుల మధ్య గవర్నర్ కేక్ కట్ చేశారు. వేడుకల సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ డ్యాన్స్ చేశారు. అక్కడ నృత్యకారులతో కలిసి ఉత్సాహంగా స్టెప్పులేశారు.

గవర్నర్ తమిళిసైకి సంబంధించిన వీఇడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. అనంతరం గవర్నర్ తొలిసారి తన ప్రసంగాన్ని మొత్తం తెలుగులో మాట్లాడారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనేక పోరాటాల వల్ల సాధించుకున్న తెలంగాణకు గవర్నర్‌గా రావడం దేవుని ఆశీర్వాదమన్నారు. 1969 తొలిదశ ఉద్యమంలో పాల్గొన్న సమరయోధులకు తమిళిసై పాదాభివందనం చేశారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో మూడు వందల మందికి పైగా ప్రాణత్యాగం చేయడం తెలంగాణ ఆకాంక్ష ఎంత బలంగా ఉందో ఆనాడే తెలియజేస్తుందన్నారు. దశాబ్ద కాలంలో ఎన్నో ప్రత్యేకతలు చవి చూసిందని తెలిపారు. స్వరాష్ట్ర ఏర్పాటులో భాగంగా తనువు చాలించిన వారిని స్మరించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో గొప్పగా ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ అంటే స్లోగన్ కాదని,ప్రజల ఆత్మగౌరవ నినాదమని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



శుక్రవారంనాడు రాజ్‌భవన్‌లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు, తన జన్మదిన వేడుకల్లో భాగంగా నృత్య కళాకారులతో కలిసి నర్తిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

## సన్న, చిన్న రైతులకే మౌలిక సదుపాయ నిధి

### రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా మార్పులు
### రాష్ట్రాల ఆర్థిక సాయంపై మారిన నిబంధనలు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** రైతులకు ప్రయోజనాన్ని కలిగించే మౌలిక సదుపాయాల నిధి పథకంలో కేంద్రం మార్పులు తీసుకువస్తోంది. ప్రధానంగా చిన్న, సన్నకారు రైతులకు ఈ పథకం ప్రయోజనాలు అందించడమే ప్రధాన లక్ష్యంగా చర్యలు చేపట్టింది. వ్యవసాయ మౌలిక సదుపాయల నిధి కింద రాష్ట్రాలకు అందించే ఆర్థిక సహాయం విషయంలో మార్పులు చేస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. వ్యవసాయ మౌలిక సదుపాయల నిధి పథకం కింద గల అర్హతను రాష్ట్ర ఏజెన్సీలు, ఏపిఎంసీలకు, జాతీయ, రాష్ట్ర సహకార సమాఖ్యలు, రైతు ఉత్పత్తి సంస్థల సమాఖ్యలు, స్వయం సహాయక బృందాల సమాఖ్యలకు విస్తరించడం జరిగింది. ఇప్పటి వరకూ 2 కోట్ల రూపాయల మేర రుణానికి సంబంధించిన నిబంధనల ప్రకారం ఈ పథకం కింద ఇచ్చే వడ్డీ సహాయాన్ని ఒక ప్రాంతంలో పని చేసే సంస్థకే ఇవ్వడం జరుగుతోంది. ప్రస్తుతం తీసుకురాబోతున్న మార్పుల ప్రకారం ఈ వడ్డీ సహాయాన్ని వివిధ ప్రాంతాల్లో పని చేసే అటువంటి అన్నిప్రాజెక్టులకు కూడా ఇవ్వడం జరుగుతుంది. అయితే ప్రైవేటు రంగ సంస్థ విషయంలో మాత్రం ఇటు వంటి ప్రాజెక్టులు 25కు మించి ఉండకూడదు. కానీ 25 ప్రాజెక్టు నిబంధన అనేది రాష్ట్ర సంస్థలు, జాతీయ సంస్థలు, రాష్ట్ర సహకార సమాఖ్యలు, ఎఫ్‌పివో సమాఖ్యలకు ఎస్‌హెచ్‌జి సమాఖ్యలకు వర్తించదని అధికారులు పేర్కొంటున్నారు. ఈ పథకానికి సంబంధించి ఏపీఎంసీల విషయంలో 2 కోట్ల రూపాయల వరకూ ఉండే రుణాలకు సంబంధించిన వడ్డీ సహాయాన్ని వివిధ మౌలిక సదుపాయల ప్రాజెక్టులకు ఇవ్వడం జరుగుతుంది. ఒకటే మార్కెట్ యార్డులోని కోల్డ్ స్టోరేజ్, సార్టింగ్, గ్రేడింగ్, అస్సెయింగ్ యూనిట్లు, సిలోస్ తదితర మౌలిక సదుపాయల ప్రాజెక్టుల కిందకు వస్తాయని తెలిపారు. కాగా లబ్ధిదారులను తొలగించడం, చేర్చడానికి సంబంధించి స్ఫూర్తికి దెబ్బ తగలకుండా ఆయా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తగిన మార్పులు చేసే వీలును కల్పిస్తోంది. అదే విధంగా ఆర్థిక సదుపాయం అందించే సమయాన్ని 4 నుండి 6 సంవత్సరాలకు అంటే 2025-26 వరకూ పెంచడం జరిగింది. మొత్తం మీద చూసినప్పుడు పథకానికి సంబంధించిన సమయాన్ని 10 నుండి 13 సంవత్సరాలకు అంటే 2032-33 వరకూ పెంచడం జరిగింది. ముఖ్యంగా పథకానికి సంబంధించిన ప్రయోజనాలు సన్న, చిన్నకారు రైతులకు చేరడానికి దోహదం చేస్తాయి. మార్కెట్ లింకేజీలను అందించడానికి, కోతల అనంతరం అవసరమయ్యే ప్రజా మౌలిక సదుపాయల వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవడానికిగాను ఎంపిఎంసీ మార్కెట్లను స్థాపించడం జరిగిందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ఒక చరిత్ర

### రాష్ట్ర అవతరణ వేడుకల్లో కాసాని జ్ఞానేశ్వర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ఒక చరిత్ర, ఆ చరిత్రలో తెలంగాణ ఏర్పాటుకు అనుకూలంగా తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకుందని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జా 4నేశ్వర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ సాధించుకున్నప్పటికీ విద్యార్థులు, యువత,అమరవీరులు కలలుగన్న సమసమాజం రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా కాసాని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ తిరునగిరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు కాట్రగడ్డ ప్రసూన,సామ భూపాల్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు జక్కలి ఐలయ్య యాదవ్, ఆజ్మీరా రాజునాయక్,మీడియా వ్యవహారాల కోఆర్డినేటర్ బియ్యని సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో కొత్తగా 5,600 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

### మూసివేత దిశగా రామగుండం-బి యూనిట్
### జాతీయ విద్యుత్ ప్రణాళికను ప్రకటించిన కేంద్ర విద్యుత్ సంస్థ (సిఇఎ)

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణలో 5600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన కొత్త ప్లాంట్లు 2032 సంవత్సరం నాటికి అందుబాటులోకి వస్తాయని కేంద్ర విద్యుత్ సంస్థ (సీఈఏ) ప్రకటించింది. ఇదే సమయంలో రామగుండం-బిలోని 62.5 మెగావాట్ల సామర్థ్యం ఉన్న యూనిట్-2 కేంద్రాన్ని మూసివేసే అవకాశాలు ఉన్నాయని వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ సంస్థ జాతీయ విద్యుత్ ప్రణాళికను ప్రకటించింది. 2022-32 సంవత్సరాల మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా 30 ఏళ్ల దాటిన థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను మూసివేయాలన్న నిబంధనలో భాగంగా రామగుండంలోని అతి పురాతనమైన యూనిట్‌ను మూసివేయాల్సి వస్తుందని తెలిపింది. నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) తొలి దశకు చెందిన మరో 800 మెగావాట్లు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిందని పేర్కొంది. అలాగే యాదాద్రి థర్మంల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ప్లాంటుకు చెందిన 4 వేల మెగావాట్ల సామర్థ్యం ఉన్న 5 యూనిట్లు, సింగరేణిలో 800 మెగావాట్ల మూడో యూనిట్ అందుబాటులోకి వస్తుంది. తెలంగాణలో 4959.19 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, 20410 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనుకూలత ఉంది. 2021-22 సంవత్సరంలో తెలంగాణలో అత్యధిక డిమాండ్ 14176 మెగావాట్లు ఉండగా, 2026-27 సంవత్సరానికి 19529 మెగావాట్లకు పెరగనుంది. ఇక 2026-27 సవత్సరం నాటికి తెలంగాణకు 92967 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. ఇది 2031-32 సంవత్సరానికి 120549 మిలియన్ యూనిట్లకు చేరుతుందని వెల్లడించింది.

## కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

≫ చారు. ఈ సందర్భంగా నిజాం కళాశాల నుంచి ఆబిడ్స్ మీదుగా మోజాం జాహి మార్కెట్, గాంధీభవన్ వ రకు కాంగ్రెస్ పార్టీ భారీ ప్రదర్శన చేపట్టింది. ఈ సందర్భంగా కార్యకర్తలు, ప్రజలు కాంగ్రెస్ జెండాలు పట్టుకుని ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం గాంధీభవన్‌లో ఆవిర్భావ సభను గాంధీభవన్‌లో నిర్వహించారు. సమావేశం ప్రారంభంలో తెలంగాణ పాటను గద్దర్ పాడారు. తెలంగాణ మహిళలు తెచ్చిన బోనాన్ని మీరాకుమారి ఎత్తుకున్నారు. సమావేశం అనంతరం తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం చేశారు. కాంగ్రెస్ నాయకులు మీరాకుమారికి పెద్ద ఎత్తున సన్మానం చేశారు. అంతకుముందు మీరా కుమారి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకుని రావాలన్నారు. మీరు ఎప్పుడు పిలిచినా, ఒక కాల్ చేసినా నేను తెలంగాణ వచ్చేస్తా అన్నారు. జై తెలంగాణ అని గట్టిగా నినదిద్దామన్నారు. నాకు తెలుగులో మాట్లాడాలని, ఉందని, తెలుగు భాష చాలా అందంగా ఉంటుంది. మా నాన్న ఇక్కడికి వచ్చేవారు, అప్పటి నుండే నాకు తెలుగులో అనుబంధం ఉందన్నారు. తెలంగాణ ప్రజల బాధ అర్థం చేసుకున్న సోనియాగాంధీకి దన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. తెలంగాణ ప్రజలను అందరూ మోసం చేశారని, తెలంగాణ సమస్య ఎవరూ వినలేదని, సోనియా మాత్ర తెలంగాణ ప్రజలను అర్థం చేసుకున్నారన్నారు. ఈ వేదికపై విప్లవకారులు కూర్చున్నందుకు ఈ వేదిక వెలిగిపోతుందన్నారు. తెలంగాణ ప్రజల బాధను చూసి రాష్ట్రం ఏర్పాటు చేశాం. రాజ్యాంగ పరిధిలోనే తెలంగాణ ఏర్పాటు చేశాం. రాజ్యాంగానికి వ్యతిరేకంగా తెలంగాణ ఏర్పాటు జరిగిందన్నారు. తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచినందుకు సంతోషంగా ఉందన్నారు. తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణలో పరిస్థితులు మారనందుకు దుఖంగా ఉందన్నారు. తెలంగాణ రైతుల సమస్యలు, కార్మికుల సమస్యలు అలాగే ఉన్నాయి. హైదరాబాద్ నుంచి కాస్తపక్కకి వెళ్లి చూస్తే తెలంగాణలో ఉన్న పరిస్థితులు తెలుస్తాయన్నారు. ఇక్కడి పరిస్థితులు చూసి సోనియా, రాహుల్‌గాంధీలు బాధపడుతున్నారన్నారు. తెలంగాణ బాధలు మార్చడానికి కాంగ్రెస్ కృషి చేస్తుందని, ప్రజల జీవితాల్లో మార్పురావాలన్నారు. అందరిని కలుపుకుని ముందుకు వెళ్లాలన్నది కాంగ్రెస్ ఆలోచన అన్నారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావుఠాక్రే మాట్లాడుతూ రైతుల ఇబ్బందులు పడుతున్నారు, యువతకు ఉద్యోగాలు లేవు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుందామన్నారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సారి కాంగ్రెస్ వేవ్ నడుస్తుంది, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి సోనియాగాంధీకి కృతజ్ఞత తెలపాలన్నారు. అంతకుముందు గాంధీభవన్‌లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నేతలు వి.హనుమంతరావు, దామోదర రాజనర్సింహా, అంజన్‌కుమార్‌యాదవ్, చిన్నారెడ్డి, రోహిత్‌చౌదరి, నిరంజన్, మల్‌రెడ్డిరంగారెడ్డి, సంగిశెట్టి జగదీష్‌లు పాల్గొన్నారు.

## కోరమాండల్ ఎక్స్‌ప్రెస్

≫ పట్టాలు తప్పిన బోగీలను ఢీకొనడంతో భారీ ప్రమాదం సంభవించింది. మొత్తం ఈప్రమాదంలో 50 మందికిపైగా మృతిచెందగా మరికొందరి పరిస్థితి విషమించింది. రెండు రైళ్లలోను ఇంజన్‌తోపాటు ఎక్కువ సంఖ్యలో బోగీలు దెబ్బతిన్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. షాలిమార్ చెన్నై కోరమాండల్‌ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన బోగీలను యశ్వతపూర్ హౌరా ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో ఈ ఘోరప్రమాదం సంభవించింది. ఒడిశాలోని బాలాసోర్‌లో శుక్రవారం రాత్రి ఏడుగంటలకు ఈ ప్రమాదం జరిగింది. పదినుంచి 12 కోచ్‌లవరకూ షాలిమర్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ బోగీలు పట్టాలుతప్పాయి. బాలేస్వర్ సమీపంలోనే ఇవి ట్రాక్‌పక్కకు ఒరిగిపోయాయి. మరికొద్ది సమయం తర్వాత యశ్వంతపూర్‌నుంచి హైరా వస్తున్న ఎక్స్‌ప్రెస్ ఈ పట్టాలు తప్పిన బోగీలను ఢీకొడంతో నాలుగు కోచ్‌లు పట్టాలు తప్పినట్లు రైల్వే ప్రతినిధి అమితాబ్‌శర్మ వెల్లడించారు.



ఒడిశాలో జరిగిన ఎక్స్‌ప్రెస్ దుర్ఘటన దృశ్యం

కోల్‌కత్తానుంచి చెన్నైకు ఈ కోరమాండల్ వెళుతోంది. ఒడిశా అగ్నిమాపకశాఖ చీఫ్ సుధాంశు సారంగి ప్రమాదస్థలానికి చేరుకుని రక్షణ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు. వైద్యకళావాలల ఆసుపత్రులు, బాలాసోర్ పరిసరాల్లోని ఆసుపత్రులకు గాయాలపాలయిన క్షతగాత్రులను తరలిస్తున్నారు. ఎన్‌డిఆర్ఎఫ్‌కు చెందిన వందమందికిపైగా ప్రతినిదులు, రాష్ట్ర ఎస్‌డిఆర్ఎఫ్ సభ్యులు మరికొందరు ట్రాక్‌లపై పడిపోయిన బాధితులను వెలికితీస్తున్నారు. కొన్ని బోగీలను భారీ యంత్రాలతోకోసి పట్టాలనుంచి కిందికి దించుతున్నారు. ప్రమాదానికి సంబంధించి హౌరా, కెజిపి, బిఎల్ఎస్, ఎస్‌హెచ్ఎం, మద్రాస్ ప్రాంతాల్లో హెల్ప్‌లైన్లు ప్రారంభించారు.కాగా ఈప్రమాదం రాత్రి 7.20 గంటలప్రాంతంలో బాహనగ బజార్‌స్టేషన్‌వద్ద జరిగింది. పడిపోయిన రైలు బోగీలకింద అనేకమంది చిక్కుకుపోయి ఊపిరాడక గాయాలతో మృతిచెందారు. రెండురైళ్లకు చెందిన బోగీలను వేరుచేసి ముందు బోగీలకింద చిక్కుకున్నవారిని వెలికితీస్తున్నారు. ఈప్రమాదం రాత్రి ఏడున్నర గంటలకే జరగడంతో మృతుల సంఖ్య కొంతమేర తగ్గింది. అదే అర్ధరాత్రిసమయంలో అయి ఉంటే వందలాదిమంది ప్రాణాలు కోల్పోయేవారని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు.

**మృతులకు పదిలక్షల ఎక్స్‌గ్రేషియో**

ఈ రైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎక్స్‌గ్రేషియోప్రకటించారు. మృతులకు పదిలక్షలు, తీవ్రంగా గాయపడినవారికి రెండు లక్షలు, స్వల్ప గాయాలు అయినవారికి 50 వేలు చొప్పున పరిహారంప్రకటించారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించేందుకు పెద్దసంఖ్యలో అంబులెన్స్‌లను పంపించారు. బాలేశ్వర్‌లో ఎమెర్జన్సీ కంట్రోల్‌రూమ్‌ను రైల్వే అధికారులు ఏర్పాటుచేసారు. బాధితుల సమాచారం కోసం అత్యవసర కేంద్రంకు ఫోన్‌చేయాలని అధికారులు తెలిపారు. 06782262286కు ఫోన్‌చేసి సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. సుమారు 60 అంబులెన్స్‌లు ప్రమాద స్థలానికి తరలించినట్లు సమాచారం. బాలేశ్వర్‌లోని వైద్యకళాశాలలు ఆసుపత్రులను అధికారులు అప్రమత్తంచేసారు. సమీపంలో ఉన్న ఆసుపత్రులన్నింటికీ మృతదేహాలు, తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను తరలించారు. బెంగాల్, ఒడిశా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలమీదుగా రాకపోకలు సాగించే ఈ రైలు షెడ్యూలుప్రకారం ప్రతిరోజూ షాలిమార్‌లో మధ్యాహ్నం 3.20 గంటలకు బయలుదేరుతుంది. సంత్రగాచి జంక్షన్, ఖరగ్‌పూర్‌జంక్షన్, బాలేశ్వర్, భద్రక్, జాస్పూర్ కెరోడ్, కటక్, భువనేశ్వర్, ఖుర్దారోడ్, బ్రహ్మపూర్, విశాఖపట్టణం, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు విజయవాడమీదుగా మరుసటిరోజు సాయంత్రం 4.50 గంటలకు చెన్నై సెంట్రల్‌కు చేరుతుంది.

**రాష్ట్రపతి ముర్ము, ప్రధానిమోడీల సంతాపం**

బాలేశ్వర్: ఒడిశాలోజరిగిన రైలు దుర్ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతోపాటు ప్రధాని నరేంద్రమోడీలుప్రగాఢ సంతాపం ప్రకటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే రాహుల్ గాంధీతో సహా పలువురుప్రముఖులు దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. ఈఘటన దురదృష్టకరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ప్రమాద ఘటన తనను కలిచివేసిందని ప్రధానిమోడీ అన్నారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ప్రార్థించారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసకున్నారు. ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు మంత్రి వివరించారు. రైలు ప్రమాదం దురదృష్టకరమైన సంఘటన అని ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ అన్నారు. రైలు ప్రమాదఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తు న్నామన్న ఆయన ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు వివరించారు. శనివారం ప్రమాదస్థలానికి వెళ్లి సహాయక చర్యలు సమీక్షిస్తానని చెప్పారు.

**బెంగాల్ సిఎం సంతాపం**

కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలుప్రమాదానికి గురకావడంపై బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. తమ రాష్ట్రంనుంచి ప్రయాణీకులతో వెళుతున్న రైలు బాలేశ్వర్‌వద్ద ఈసాయంత్రం ప్రమాదానికి లోనయిందన్నారు. తమ రాష్ట్రవాసుల క్షేమంకోసం ఒడిశాప్రభుత్వం, ఆగ్నేయరైల్వేతో సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇందుకోసం అత్యవసర నెంబర్లను ఏర్పాటుచేసామని తెలిపారు.

## ఇస్టాలో తెలంగాణ మోడల్ వ్యవసాయాభివృద్ధి

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** ఇటలీలో జరిగిన ఇంటర్నేషనల్ సీడ్ టెస్టింగ్ అసోసియేషన్ (ఇస్టా) వార్షిక సమావేశంలో తెలంగాణ మోడల్ వ్యవసాయ అభివృద్ధి ప్రశంసలు పొందింది. మే 29వ తేదీ నుండి ఈ నెల 1వ తేదీ వరకూ జరిగిన ఈ సమావేశంలో రికార్డు సమయంలో భారతదేశానికి తెలంగాణ ఆహార ధాన్యాలను అందించే రాష్ట్రంగా ఎదిగిందని పలువురు కొనియాడారు. రైతుల సంక్షేమం, వ్యవసాయా భివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు చర్యలు కారణ:గా 2014 నుండి 2022 వరకూ 160 శాతం వృద్ధి రేటు నమోదు చేసింది.

# శ్రీలంకను మట్టికరిపించిన అఫ్ఘాన్



## ఆరువికెట్ల తేడాతో శ్రీలంక ఓటమి

**కొలంబో:** మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌లోభాగంగా హంబన్‌తొట్టయిలో జరుగుతున్న తొలివన్డేలో ఆతిథ్య జట్టు శ్రీలంకపై ఆఫ్ఘనిస్తాన్ విజయం సాధించింది. రషీద్‌ఖాన్‌లాంటి స్టార్‌స్పిన్నర్ లేకపోయినా ఆఫ్ఘన్లు లంకేయులకు భారీ షాక్ ఇచ్చారు. యువ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ 98 బంతుల్లో 98 పరుగులుచేసారు. 11 ఫోర్లు, రెండు సిక్స్‌లతో చెలరేగాడు. వన్‌డౌన్ బ్యాటర్ రహ్మత్‌షా 55 పరుగులు చేసాడు. తమకంటే పటిష్టంగా ఉన్న లంకజట్టును ఆరువికెట్ల తేడాతో ఓడించారు. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆఫ్ఘనిస్తాన్ 1:0 ఆధిక్యంలోకి వెళ్లింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక చరిత్ అసలంక 95 బంతుల్లో 91పరుగులుచేసాడు. 12 ఫోర్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

ధనుంజయ డిసిల్వా 59 బంతుల్లో 51 పరుగులు చేసి ఐదుఫోర్లు సాధించాడు. అర్ధసెంచరీలతో రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 268 పరుగులుచేసి ఆలౌట్ అయింది. లంక ఇన్నింగ్స్‌లో పథుమ్ నిస్సంక 38, దుషన్ హేమంత 22 ఓమోస్తరుగా ఆడారు. మిగిలిన బ్యాటర్లంతా విఫలం అయ్యారు. ఆఫ్ఘన్ బౌలర్లలో ఫజల్ హక్ ఫారూకీ, ఫరీద్ అహ్మద్ మాలిక్ చెరో రెండు వికెట్లు, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, ముజీబ్ ఉర్‌రెహ్మాన్ నూర్ అహ్మద్ మహ్మద్ నబీ తలా వికెట్ తీసాడు. ఒకమోస్తరు లక్ష్యంతో ఆఫ్ఘనిస్తాన్ తొలినుండే అద్భుతంగా ఆడి మరో 19 బంతులుండగానే విజయతీరాలకు చేరింది. ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ 14 విఫలం అయినా ఇబ్రహీం జద్రాన్, రహ్మత్‌షా రెండో వికెట్‌కు 146 పరుగులుజోడించి ఆఫ్ఘనిస్తాన్ విజయాన్ని ఖరారుచేసారు. చివరిలో కెప్టెన్ హస్మతుల్లా షాహిది 38 మహ్మద్‌నబీ 27 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు.

అంతేకాకుండా ఆఫ్ఘన్‌ను గెలిపించారు. ఐపిఎల్‌లో సిఎస్కేకు ఆడిన మతీష పతిరణ ఈ మ్యాచ్‌లో తేలిపోయాడు. ఈమ్యాచ్‌ద్వారానే అంతర్జాతీయ వన్డేక్రికెట్‌లోకి అడుగిడిన పతిరణ 8.5 ఓవర్లలో 66 పరుగులిచ్చి ఒక వికెట్‌మాత్రమే తీసాడు. లంక బౌలర్లలో కసున్‌రజితరెండు లహీరుకుమార ఒక వికెట్ తీసాడు. పతిరణతోపాటు అరంగేట్రంచేసిన స్పిన్నర్ దుషన్ హేమంత కూడా భారీ పరుగులు ఇచ్చాడు. ఫలితంగా ఆఫ్ఘనిస్తాన్ 46.5 ఓవర్లలోనే 4 వికెట్లనష్టానికి 269 పరుగులుచేసి విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో ఇదే వేదికపైనాలుగున రెండో వన్డే, జూన్ ఏడున మూడోవన్డే జరుగుతుంది.



## స్పిన్నర్ అశ్విన్‌ను ఊరిస్తున్న రికార్డు

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మరో ఐదురోజుల్లో ప్రారంభం కానుండగా టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఒక కీలకమైలురాయికి చేరుకున్నాడు. ఫైనల్‌మ్యాచ్‌లో అశ్విన్‌మూడు వికెట్లు తీస్తే రికార్డుసాధిస్తాడు. టీమిండియా తరపున 700 వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలుస్తాడు. భారత్ తరపున అన్ని ఫార్మాట్లలోకలిపి అనిల్‌కుంబ్లే, హర్భజన్‌సింగ్‌లు మాత్రమే 700 పైచిలుకు వికెట్లుతసారు. టీమిండియా తరపున అనిల్‌కుంబ్లే 956 వికెట్లు తీయగా హర్భజన్‌సింగ్ 711 వికెట్లుతీసి రెండో స్థానంలో ఉన్నాడు. 697 వికెట్లతో రవిచంద్రన్ అశ్విన్‌మూడో స్థానంలోనిలిచాడు. కుంబ్లే కేవలం టెస్టులు, వన్డేలు మాత్రమే ఆడాడు. హర్భజన్, రవిచంద్రన్ అశ్విన్‌లు టెస్టు,వన్డే, టి20 ఫార్మాట్లలో ఈవికెట్లుతీసారు. అశ్విన్ ఇప్పటివరకూ భారత్ జట్టులో 270 మ్యాచ్‌లు ఆడాడు. 350 ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌చేసి 697 వికెట్లు తీసాడు. ఇప్పటివరకూ మొత్తం 92 మ్యాచ్‌లు ఆడిన అశ్విన్ 174 ఇన్నింగ్స్‌లో 23.93 సగటుతో 474 వికెట్లుతీసాడు. అయితే ఓవల్ మైదానంఎక్కువగా పేస్‌కు అనుకూలంగా ఉండటంతో అశ్విన్‌కు తుదిజట్టులోఛాన్స్ ఉంటుందా అన్నది చూడాలి.

## ఎంతకాలం ఈ అవమానం?

### క్రికెట్ ఆస్ట్రేలియాపై వార్నర్ ధ్వజం



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్‌కు ముందు ఆస్ట్రేలియా స్టార్‌ఓపెనర్ డేవిడ్ వార్నర్ సంచలన వ్యాఖ్యలుచేసాడు. క్రికెట్ ఆస్ట్రేలియాపై మరోసారి విరుచుకుపడ్డాడు. తనపట్ల క్రికెట్ ఆస్ట్రేలియా అనుసరిస్తున్న చీరు అవమానకరంగా ఉందని అంతగా క్షమించలేని నేరం ఏంచేసానని ప్రశ్నించాడు. బాల్ ట్యాంపరింగ్ ఉదంతంలో వార్నర్‌పై క్రికెట్ ఆస్ట్రేలియా రెండేళ్ల నిషేధం విదించి కెప్టెన్సీపై జీవితకాలం నిషేధం విధించింది. బాల్ ట్యాంపరింగ్‌లో వార్నర్‌తోపాటు ఉన్న స్టీవ్‌స్మిత్‌ను మాత్రం క్రికెట్‌ఆస్ట్రేలియా చూసీ చూడనట్లు వదిలేసింది. దాంతో ఆతడు మళ్లీ టీమ్‌వైస్‌కెప్టెన్ అయి ప్యాట్‌కమిన్స్ గైర్హాజరీలో జట్టునుకూడా సారదిగా నడిపించాడు. దీనితో తీవ్ర అసహానానికి గురైన వార్నర్ క్రికెట్ ఆస్ట్రేలియా విధించిన కెప్టెన్సీ బ్యాన్‌పై రివ్యూ పిటిషన్‌ను దాఖలుచేసాడు. ముగ్గురుసభ్యులతోకూడిన ప్యానెల్ కేసును బహిరంగంగా విచారణచేపట్టాలని నిర్ణయించడంతో వర్నార్ ఆపిటిషన్ విత్‌డ్రాచేసాడు. మరిచిపోయే అంశాలను పదేపదే గుర్తుచేసుకోడం తనకు ఇష్టం ఉండదన్నాడు. నావిషయంలో సీఏ తీరు నవ్వులాటగా ఉంది. బోర్డులో ఒక్కరు కూడా పారదర్శకంగా లేరని, ఎవరూ జవాబుదారీగా ఉండకూడదని, ఎవరూ నిర్ణయం తీసుకోకూడదనుకున్నారని సీఏ పాలనలో స్పష్టంగా నాయకత్వ లోపం కనిపించిందని, వదిలేద్దామని అనుకున్న ప్రతిసారీ సీఏ పెద్దలు బయటకు తవ్వుతున్నారని ఆరోపించాడు. ఈవైఖరి నన్ను చికాకుకు గురిచేసాయని, అంతా అగౌరవం, అవమానంగా అనిపించిందన్నాడు. నాబ్యాటింగ్‌సత్తాను దెబ్బతీసిందని, ఆటపై దృష్టిపెట్టలేకపోయానన్నాడు. ఫిబ్రవరిలో మొత్తం డ్రామా ప్రారంభంఅయిందని, ఇప్పటికీ కొనసాగిస్తున్నదని వార్నర్ అసహానం వ్యక్తంచేసాడు.




## టెస్ట్‌ఛాంపియన్ ఫైనల్‌కు కొత్తజెర్సీతో టీమిండియా

**న్యూఢిల్లీ:** టీమిండియా జెర్సీ స్పాన్సర్ మారింది. బైజూస్ కంపెనీ టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించింది. ఇపుడు గ్లోబల్‌స్పోర్ట్స్‌వేర్ బ్రాండ్ అడిడాస్ ఆస్థానం భర్తీచేసింది. ఐదేళ్లకాలానికి జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. ఈ మేకు బిసిసిఐకి రూ.350 కోట్లను అడిడాస్ చెల్లిస్తోంది. టెస్ట్‌మ్యాచ్ జెర్సీలు నీలిరంగు ఫాంట్‌లో కొద్దిగా షేడ్స్‌తో ఉంటాయి. అలాగే వన్డే ఫార్మాట్ జెర్సీ భుజాలపై మూడు తెల్లటిచారలు ఉంటాయి. క్లాసిక్‌బ్లూకలర్‌తో ఈజెర్సీలుంటాయి. ఇక టి20 జెర్సీకి కాలర్‌లేదు. కొద్దిగా డార్క్ బ్లూకలర్‌తో షోల్డర్‌పై అదే తెల్లని చారలతో ఈ జెర్సీ ఉంది. అండర్19నుంచి భారత సీనియర్‌జట్టువరకూ పురుషులు, మహిళాక్రికెటర్లకు అడిడాస్ జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరిస్తుంది. జెర్సీలను ముంబయిలో ఆవిష్కరించారు. వాంఖడే స్టేడియంలో డ్రోన్లసాయంతో టీమిండియా మూడు పార్మట్లలో ధరించేజెర్సీలను ఎగురవేసారు. ఈ విడియోలు, ఫోటోలు సోషల్‌మీడియాలో చక్కర్లుకొట్టాయి. ఐసిసి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌పోటీల్లో కొత్త జెర్సీతోనే టీమిండియా ఆడుతుంది.

## యాషెస్‌కంటే టెస్ట్‌ఛాంపియన్ మాకు ముఖ్యం

### స్లెడ్జింగ్ హీరో నాథన్ లైయాన్



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా క్రికెట్‌టీమ్ అంటేనే స్లెడ్జింగ్‌కు మారుపేరుగా చెపుతారు. ప్రతి సిరీస్‌కు ముందు సిరీస్‌లో మ్యాచ్ మధ్యలో మ్యాచ్‌పూర్తయ్యాక కూడా ఆసీస్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడతారని పేరుంది. ప్రత్యర్థి జట్ల ఆటగాళ్ల మానసిక స్థితిని దెబ్బతీసి ఏకాగ్రత కోల్పోయేలాచేయడంలో ఆ జట్టు ఆటగాళ్లు దిట్ట. ఆ జట్టు మాజీలు సైతం ఆసీస్ ఆడబోయే సిరీస్‌లకు ముందు తమదైన శైలిలో కామెంట్లు చేసి ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టే ప్రయత్నాలుచేస్తారు. మరో ఐదురోజుల్లో భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో భారత శిబిరంపై ఒత్తిడిపెంచేలా ఆ జట్టు ప్రస్తుత ఆటగాళ్లు, మాజీలు కోచింగ్ సిబ్బంది గతంలోనే వ్యాఖ్యలుచేసారు. స్టీవ్‌స్మిత్, ఆసీస్ సహాయకకోచ్ డానియల్ వెటోరీ తదితరులు టీమిండియా తుదిజట్టుపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ సైతం పుజారా విరాట్‌కోహ్లీలతో జాగ్రత్తగా ఉండాలని ఆసీస్ ఆటగాళ్లను హెచ్చరించాడు. ఇదే జాబితాలో ఇపుడు స్పిన్నర్ నాథన్ లైయాన్‌కూడా చేరాడు. ఆసీస్‌సన్నద్ధతపై మాట్లాడిన ఇతడు యాషెస్‌కంటే తమకు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌ఫైనల్ ముఖ్యమని అన్నాడు. ఫైనల్‌ముగిసాకే మేం యాషెస్‌సిరీస్ ఆడతామని, ప్రస్తుతం టెస్టుఛాంపియన్‌షిప్ ముఖ్యమని ఇదే అతిపెద్ద సవాల్ అన్నాడు. మా క్రికెట్‌సీజన్ ఈమ్యాచ్‌నుంచే ప్రారంభం అవుతుందని ఇందుకోసం సిద్ధంగా ఉన్నామని, అన్నాడు. భారత్‌తో జరిగిన గత టెస్టుసిరీస్‌లో ఓడిపోయామని ప్రస్తుతం ఇరుజట్లు నాణ్యమైన ప్లేయర్లతోనే మైదానంలోకి దిగుతున్నాయని ఇది మంచిపోరు అవుతుందన్నాడు. భారత టీమ్‌లో క్లాస్‌ప్లేయర్లున్నారని, మంచి పేస్ దళం కూడా ఉందని, మా జట్టులో కూడా కీలక ప్లేయర్లు ఉన్నారన్నాడు. విజయం సాధించేందుకే మేం యత్నాలుచేస్తామని లైయాన్ అన్నాడు.

## స్పైస్‌జెట్‌కు హైకోర్టు ఝులక్

**న్యూఢిల్లీ, జూన్ 2:** దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ మాజీ యజమాని, సన్ గ్రూప్‌కు చెందిన కళానిధి మారన్‌కు రూ.380 కోట్లు చెల్లించాలని ఢిల్లీ హైకోర్టు బడ్జెట్ ఎయిర్‌లైన్‌ను ఆదేశించింది. కోర్టు వెలువరించిన తీర్పు అజయ్ సింగ్ నేతృత్వంలోని స్పైస్‌జెట్‌కు పెద్ద ఎదురుదెబ్బని చెప్పాలి. దీంతో పాటు స్పైస్‌జెట్ ఆస్తుల వివరాలను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. అద్దెదారులతో స్పైస్‌జెట్ సమస్యలు కొనసాగుతున్నప్పటికీ, డిసెంబర్ త్రైమాసికంలో ఆదాయం నాలుగు రెట్లు పెరిగి రూ.106.8 కోట్లకు చేరుకుంది. స్పైస్‌జెట్ ప్రస్తుత ప్రమోటర్ అజయ్ సింగ్‌కు, కళానిధి మారన్ కుటుంబానికి మధ్య జరుగుతున్న సుదీర్ఘ కేసులో ఢిల్లీ హైకోర్టు తాజాగా తీర్పును వెలువరించింది. కళానిధి మారన్, అతని సంస్థ కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు కాంట్రాక్ట్‌గా బకాయిపడిన కన్వర్టిబుల్




వారెంట్‌లు, ప్రాధాన్యత షేర్‌లను జారీచేయడంలో స్పైస్‌జెట్ వైఫల్యం కారణంగా నష్టపోయినట్లు ఆరోపిస్తూ కళానిధి మారన్ 2017లో స్పైస్‌జెట్‌పై దావా వేశారు. అయితే దావా తర్వాత విమానయాన సంస్థ స్పైస్‌జెట్ కళానిధి మారన్, కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు చెల్లించాల్సిన 579.08 కోట్ల రూపాయలు అసలు మొత్తాన్ని చెల్లించింది. అయితే ఈ క్రమంలో చెల్లించాల్సిన వడ్డీ అలాగే మిగిలిపోయింది. అక్టోబరు 2020 నాటికి వడ్డీ బకాయి మొత్తం 242 కోట్ల రూపాయలకు చేరుకుంది. అది కాస్త 2023 ఫిబ్రవరిలో 362 కోట్ల రూపాయలకు పెరిగింది. అయితే ఈ మొత్తాన్ని వెంటనే చెల్లించాల్సిందిగా ఢిల్లీ హైకోర్టు తాజాగా ఆదేశించింది.

## టాప్‌గేర్‌లో ఈవీ-టూవీలర్ల సేల్స్

**ముంబై, జూన్ 2:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరిగింది. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్లను వాడకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. పలు రాయితీలను కూడా అందించడంతో నెల నెలకు వాటి అమ్మకాలు పెరుగుతున్నాయి. మరో పక్క జూన్ నుంచి వీటి ధరలు పెరగనున్నాయంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో మే నెలలో వీటి అమ్మకాలు బాగా పెరిగాయి. ధరలు పెరగకముందే వాహనాలు కొనేసుకోవాలన్న ఉద్దేశం కస్టమర్లలో ఉండడంతో ముఖ్యంగా టూవీలర్ల అమ్మకాలు జోరందుకున్నాయి. ఈ నేపథ్యంలో మే నెలలో వాటి అమ్మకాలు 57శాతం పెరిగాయి. ఆ ఒక్క నెలలోనే లక్ష ఈ-టూవీలర్లు రిజిస్టర్ అయ్యాయి. జూన్ నెలలో ఎలక్ట్రిక్ టూ వీలర్ల ధరలు 15 నుంచి 20శాతం పెంచాయి. ఏథర్, ఓలా ఎలక్ట్రిక్, ఆంపెర్, టివిఎస్ మోటార్ సహా అన్ని ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు ఈ నెల 1 నుంచే సగటున రూ.15 వేల నుంచి 30వేల వరకు ధరలను పెంచాయి.



ఇన్నాళ్లూ ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీదారులకు ఇచ్చిన సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం కోత పెట్టడమే ధరల పెంపునకు కారణమైంది. కేంద్రం ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ అండ్ హైబ్రిడ్ వెహికిల్స్ (ఫేమ్) 2 పథకంలో ఇపుడు సవరణలు చేసింది. ఈ మార్పులు జూన్ 1 నుంచే అమల్లోకి వచ్చాయి. దాంతో కంపెనీలకు ఇప్పటి వరకూ అందిన రాయితీలు భారీగా తగ్గిపోతుండగా ఆ భారాన్ని ఆయా సంస్థలు వినియోగదారులపైనే మోపనున్నాయి. వేరియంట్‌ను బట్టి టివిఎస్ ఎలక్ట్రిక్ 17-22 వేల రూపాయల మధ్యలో ధరలు పెంచింది.

## అదానీ భారీ డీల్ రద్దు

**ముంబై, జూన్ 2:** చాలా కాలం తర్వాత హిండెన్‌బర్గ్ నివేదిక ఆరోపణల నుంచి అదానీ గ్రూప్ కొంత ఉపశమనం పొందింది. అయితే ఆందోళనలు మాత్రం పూర్తిగా తొలగిపోలేదు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ విభాగమైన అదానీ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లో మాక్వేరీ ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌కు చెందిన రెండు టోల్ స్ట్రెచ్‌లను వరుసగా రూ.3,110 కోట్లకు కొనుగోలు చేసే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు వెల్లడైంది. దీనికి ముందు 2022 ఆగస్టులో గుజరాత్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ లిమిటెడ్‌ని కొనుగోలు చేయనున్నట్లు అదానీ సంస్థ అప్పట్లో వెల్లడించింది. షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ ప్రకారం




షరతులతో సంతృప్తి చెందని కారణంగా షేర్ కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేయాలని నిర్ణయించినట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ తెలిపింది. హిండెన్‌బర్గ్ నివేదిక వల్ల అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ధర చుట్టూ ఉన్న ప్రస్తుత అస్థిరత పరిష్కారమయ్యే వరకు కొత్త రోడ్ ప్రాజెక్ట్‌లలో తాజా పెట్టుబడులు పెట్టదని ఫిబ్రవరిలో నివేదిక వెల్లడించిన విషయం విదితమే. ప్రస్తుతం ఈ ప్రణాళికలో భాగంగానే అదానీ వెనకడుగు వేశారా అని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. చిక్కుల్లో ఉన్న సంస్థ కొత్త ప్రాజెక్టులను తీసుకోవడానికి ముందుగా గంగా ఎక్స్‌ప్రెస్‌తో సహా ఇప్పటికే ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంపై దృష్టిపెడుతుందని నివేదిక పేర్కొంది.

## గరిష్టస్థాయికి పాకిస్థాన్ ద్రవ్యోల్బణం

**ఇస్లామాబాద్, జూన్ 2:** ఆర్థిక పతనం అంచుకు చేరుకుని నానా కష్టాలు పడుతున్న పాక్‌లో ఇప్పుడు ద్రవ్యోల్బణం రాకెట్‌లా దూసుకెళుతోంది. మే నెలలో వార్షిక ద్రవ్యోల్బణం ఏకంగా 37.97 శాతానికి ఎగబాకినట్లు అధికారిక డేటా వెల్లడించింది. నిల్వ ఆహారాలు, రవాణా ధరలు మే 2022 కంటే 50శాతానికిపైగా పెరిగాయి. గత 12 నెలల్లో సగటు ద్రవ్యోల్బణం 29.16గా ఉన్నట్లు పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాలు చెబుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుదల ప్రభావం పేదలు, మధ్యతరగతి కుటుంబాలపై దారుణ ప్రభావం చూపిస్తోందని, వారి ఆదాయం ఆవిరైపోతోందని కరాచీ ఫైనాన్షియర్ మొహమ్మద్ సోహైల్ తెలిపారు. పాకిస్థాన్‌లో యేళ్ల తరబడి జరిగిన ఆర్థిక దుర్వినియోగం ఆ దేశాన్ని ప్రమాదపుటంచుల్లోకి తీసుకెళ్లింది. దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షోభం దీనికి మరింత ఆజ్యం పోసింది. ప్రతిపక్ష నేత, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను గత నెలలో అరెస్టు చేయడం దేశవ్యాప్తంగా తీవ్ర హింసకు దారితీసింది. కొన్ని రోజుల పాటు మొబైల్ ఇంటర్నెట్‌ను బ్లాక్ చేశారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)తో ఒప్పందం చేసుకున్న 6.5 బిలియన్ డాలర్ల రుణం నెలల తరబడి నిలిచిపోయింది. మరోవైపు పాకిస్థాన్ విదేశీ మారక నిల్వలు 4.2 బిలియన్ డాలర్లకు క్షీణించాయి.




ఈ సొమ్ము నెల రోజుల దిగుమతులకు కూడా సరిపోదు. ఈ నేపథ్యంలో ఈ సంక్షోభం నుంచి బయటపడే మార్గం తెలియక పాక్ ప్రభుత్వమే కాదు ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. ప్రధాన మంత్రి షెబాజ్ షరీఫ్ ప్రభుత్వం వచ్చే వారం వార్షిక బడ్జెట్ సమర్పించనున్న నేపథ్యంలో జూన్30తో ముగిసే యేడాదికి ఇప్పటికే దాని వృద్ధి అంచనాలను ఐదు శాతం నుంచి 0.3శాతానికి తగ్గించింది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలకు మధ్య మధ్యలో అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. చివరికి



సెన్సెక్స్ 118.57 పాయింట్లు పెరిగి 62,547.11 వద్ద నిలవగా, నిఫ్టీ 46.35 పాయింట్లు పెరిగి 18,534.10 పాయింట్ల వద్ద నిలిచింది. టాటాస్టీల్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ, టిసిఎస్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, టెక్‌మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. తాష్కెంట్, నైరోబీ సహా ఆఫ్రికా, సెంట్రల్ ఏషియాలోని ఆరు కొత్త ప్రాంతాలకు నేరుగా విమానాలను నడపనున్నట్లు ఇండిగో తెలిపింది. ఈ యేడాదిలోనే సేవలు ప్రారంభం కానున్నట్లు వెల్లడించింది. కంపెనీ షేరు 1.50శాతం పెరిగి రూ.2,379 వద్ద నిలిచింది. హోం రెంటల్ ప్లాట్‌ఫాం నెస్ట్‌అవేను రూ.90 కోట్లకు ఆరమ్ ప్రాప్‌టెక్ పూర్తిగా కొనుగోలు చేయనుంది. శుక్రవారం ఆరమ్ ప్రాప్‌టెక్ షేరు విలువ 7.91శాతం పెరిగి 126.80 రూపాయల వద్ద నిలిచింది.

## హెచ్‌సిఎల్ టెక్‌లో వేతనాల కుదింపు

**ముంబై, జూన్ 2:** ప్రముఖ ఐటి కంపెనీ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌లో ఉద్యోగులకు షాక్ తగిలింది. ఉద్యోగులకు యేటా వేతనాలు పెంచడం ఒక ఆనవాయితీ. కానీ ఇక్కడ దీనికి విరుద్ధంగా ఈ యేడాది కొందరు ఉద్యోగులకు సంస్థ వేతనాలు తగ్గించనుంది. 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో హెచ్‌సిఎల్ టెక్ లాభం 11శాతం పెరగడం విశేషం. కంపెనీ ఆశించిన మేర లాభాలు రాకపోవడమా లేక మరొక కారణామో కానీ వేరియబుల్ పే తగ్గించాలని నిర్ణయించింది. అయినప్పటికీ, సంస్థ నిర్ణయాన్ని సమర్థించే వారు కూడా లేకపోలేదు. ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో చాలా టెక్నాలజీ సంస్థలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కానీ హెచ్‌సిఎల్ టెక్నాల.ఈ ఉద్యోగులను తొలగించకుండా, వేతన సవరణతోనే సరిపెడుతోంది. ఇందుకు సంబంధించి సంస్థ నుంచి ఉద్యోగులకు మెయిల్ అందింది. ఎంగేజ్‌మెంట్ ఫర్ ఫార్మెన్స్ బోనస్ (ఇపిబి)ను బెంచ్‌పై ఉన్న ఉద్యోగులకు ఇవ్వడం లేదని తెలిపింది. కరోనా సంక్షోభ సమయంలో అర్హులైన ఉద్యోగులకు 100 శాతం ఇపిబిని చెల్లించామని, కరోనా వైరస్ సమసిపోవడంతో ఈ విధానంలో మార్పులు చేసినట్లు సంస్థ స్పష్టం చేసింది. దీంతో కొందరు ఉద్యోగులకు వేతనాలు తగ్గనున్నాయి.



## వాటాదారులకు ఇన్ఫోసిస్ డివిడెండ్

**ముంబై, జూన్ 2:** మార్చితో ముగిసిన త్రైమాసిక ఫలితాలను వెలువరించిన ఇన్ఫోసిస్ తన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.17.50 ఫైనల్ డివిడెండ్ అందిస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం అర్హత కలిగిన వాటాదారులకు కంపెనీ బోర్డు జూన్ 2, 2023న రికార్డు డేట్‌గా నిర్ణయించింది. షేర్ హోల్డర్ల ఖాతాల్లో జులై 3, 2023న డివిడెండ్ జమ అవుతుంది. కంపెనీ తీసుకున్న తాజా నిర్ణయం బ్రిటన్ ప్రధాని భార్యగా ఉన్న అక్షతా మూర్తికి భారీ మొత్తాన్ని అందించనుంది. రికార్డు తేదీలో కంపెనీ షేర్లను కలిగి ఉన్నవారు లిస్టెడ్ ఎంటిటి ప్రకటించిన డివిడెండ్ చెల్లింపుకు అర్హులు. అందువల్ల కంపెనీలో 1.07 శాతం వాటాలను కలిగి ఉన్న అక్షతా మూర్తి వద్ద 3,89,57,096 ఇన్ఫోసిస్ షేర్లు ఉన్నాయి. ఇవి ఆమెకు దాదాపు రూ.68,17,49,180 లేదా రూ.68కోట్లను డివిడెండ్ ఆదాయంగా పొందనున్నారు. 2023లో ఇన్ఫోసిస్ మొత్తంగా ఒక్కో షేరుకు రూ.34 డివిడెండ్ చెల్లించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.